NAGARANIJAM TELUGU MONTHLY DECEMBER-2024 RNI NO:APTEL/2013/48919 POSTAL REGD NO : HSE /1000/2024-2026





# నగర నిజం

సామాజిక,రాజకీయ,విద్య, వైద్య,పర్యావరణ,సినీ మాసపత్రిక www.nagaranijam.com

DECEMBER-2024 డిసెంబర్-2024





## భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు







లోకో భిన్న రుచిః ఓ గ్రామీణ యువకుడు గురువు దగ్గరికి వచ్చాడు. తనకు పెద్దపెద్ద వ్యాపారాలు చేయాలని ఉన్నానని చెప్పాడు. అయితే, 'నేను వ్యాపారం చేయలేనని కొందరు నిరుత్సాహ పరుస్తున్నార'ని బాధపడ్డాడు. గురువు చిన్నగా నవ్వి 'మీ ఇంట్లో కుక్క మొరిగితే ఏమి చేస్తావు?' అని అడిగాడు. ఓ గ్రామీణ యువకుడు గురువు దగ్గరికి వచ్చాడు. తనకు పెద్దపెద్ద వ్యాపారాలు చేయాలని ఉన్నానని చెప్పాడు. అయితే, 'నేను వ్యాపారం చేయలేనని కొందరు నిరుత్సాహ పరుస్తున్నార'ని బాధపడ్డాడు. గురువు చిన్నగా నవ్వి 'మీ ఇంట్లో కుక్క మొరిగితే ఏమి చేస్తావు?' అని అడిగాడు. 'దానికి ఆకలైతే ఆహారం పెడతాను . కొత్త వ్యక్తులు ఎవరైనా వచ్చి ఉంటే దాన్ని సముదాయించి గొలుసుతో కట్టేస్తాను' అని బదులిచ్చాడు. ఎవరి ఇంట్లోని కుక్కో మొరిగితే ఏమి చేస్తావు?' అని మళ్లీ ప్రశ్నించాడు గురువు.ఎవరి ఇంట్లోని కుక్కో మొరిగితే నేనెందుకు పట్టించుకుంటాను. ఏ మాత్రం పట్టించుకోను' అన్నాడు. 'అదే పని ఇక్కడ కూడా చేయ్. 'లోకో భిన్న రుచిః' అని తెలిసిందే కదా. వారివారి అనుభవాలనుబట్టి వారు నీకు సలహాలు ఇస్తూ ఉంటారు. నీకు నచ్చితే స్వీకరించు. లేకుంటే వాటిని పక్కన పెట్టు. నీ మీద నీకు నమ్మకం ఉంటే చాలు. అదే పదివేలు.ఎప్పుడు కానీ ప్రపంచాన్ని మార్చాలని ప్రయత్నించకు. నిన్ను నీవు మార్చుకోవడానికి ప్రయత్నించు' అన్నాడు గురువు. 'మరి వారు చెప్పినట్లు సమస్యలు వస్తేౌ%' రాగాలు తీస్తూ ప్రశ్నించాడు యువకుడు. వెంటనే గురువు 'నువ్వు దారిలో పోతూ ఉంటే, నీకు ఎదురైన కుక్క ఏమి చేస్తుంది?' అని అడిగాడు. 'కొద్దిసేపు మొరిగి తన దారిన తాను పోతుంది' అని నెమ్మదిగా చెప్పాడు ఆ యువకుడు.

'కుక్క మాత్రమే వెళ్తుందా, లేక దాని తోక కూడా వెళ్తుందా?' అని అడిగాడు గురువు. 'కుక్కతో పాటు దాని తోక కూడా వెళ్తుంది' అని వెంటనే బదులిచ్చాడు ఆ యువకుడు. 'సమస్య కుక్క అయితే తోక దాని పరిష్కారం లాంటిది. కుక్క వెనుకే తోక ఉన్నట్లు సమస్య వెనుకే పరిష్కారం ఉంటుంది' అని ధైర్యం చెప్పాడు గురువు. 'తల అంటూ ఉంటే తలనొప్పి, మెడ అంటూ ఉంటే మెడ నొప్పి ఉంటాయి' అని గ్రహించిన ఆ యువకుడు ఆత్మ విశ్వాసంతో అక్కడినుంచి కదిలాడు.

## దేశంలో ఊబకాయులు పెరుగుతున్నారు..



దేశంలో పోషకాహార లోపంతోపాటు ఊబకాయం పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా 45 ఏండ్లలోపు వారిలో దాదాపు 25 కోట్ల మంది పోషకాహార లోపంతోగానీ, ఊబకాయంతోగానీ బాధపడుతున్నారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక స్పష్టం చేస్తున్నది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఇటీవల బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) ను విడుదల చేసింది. ఈ బీఎంఐ దేశ జనాభాలో ఎంత మందికి సరైన పోషకాలు లభిస్తున్నాయో వెల్లడిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఊబకాయుల సంఖ్య ఎక్కువే ఉన్నదని నివేదిక హెచ్చరిస్తున్నది.

బీఎంఐ డాటా ప్రకారం, భారతదేశంలో నివసిస్తున్న 45 సంవత్సరాల లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి జనాభాలో సగం మంది పోషక లోపం లేదా అధిక బరువు కలిగి ఉన్నారు. 45 ఏండ్ల వయసు దాటిన వారిలో దాదాపు 21 శాతం మంది అధిక బరువు కలిగి ఉండగా.. 7 శాతం ఊబకాయంతో బాధపడుతున్నారు. ఈ నివేదిక ప్రకారం, పోషకాలు లేని ప్రజలు చాలా మంది గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అధిక బరువు విషయానికొస్తే.. ఎక్కువ మంది మహిళలు ఈ సమస్యతో బాధపడుతున్నట్లు తెలుస్తున్నది.

**బాడీ మాస్ ఇండెక్స్ అంటే ఏమిటి?**

ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం.. పురుషుల బరువు, వయస్సు ప్రకారం 5 కిలోల నుంచి 65 కిలోల మధ్య ఉండాలి. మహిళలు బరువు 5 నుంచి 60 కిలోలలోపు ఉండాలి. ఈ ప్రాతిపదికన, ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచికను తయారు చేస్తుంది. వివిధ వయసుల వారికి బరువును కేటాయించడం ద్వారా అధిక బరువు లేదా తక్కువ బరువు డేటాను ఇవ్వగలుగుతారు. దీనిని బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) అంటారు. భోపాల్‌లోని డైటీషియన్ డాక్టర్ నిధి పాండే తెలిపిన వివరాల ప్రకారం, అధిక బరువు, పోషకాహార లోపం ఉండటం ప్రమాదకరం. పోషకాహార లోపానికి చాలా కారణాలు ఉండగా.. పేదరికం వాటిలో ఒకటి కావచ్చు. అధిక బరువు ఉండటానికి ఒకే ఒక కారణం.. ఆహారం పట్ల అజాగ్రత్తగా ఉండటమే అని గుర్తించాలి.

**వ్యాధులకు కారణం పోషకాహార లోపం**

పోషకాహార లోపానికి ఖచ్చితంగా పేదరికమే పెద్ద కారణం. అయితే ఇదే చివరి కారణం కాదని ముంబైకి చెందిన పోషకాహార నిపుణులు దేవేష్ భార్గవ అంటున్నారు. నిరక్షరాస్యత కారణంగా ప్రజల్లో పోషకాహారం గురించి పెద్దగా అవగాహన లేదు. అటువంటి వ్యక్తుల కోసం ప్రభుత్వం ఎలాంటి చొరవ తీసుకుంటుందో.. వాటి ప్రయోజనాన్ని ఎలా పొందాలో వారికి తెలియదంట. ఆహార భద్రతలో ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ప్రాథమిక ఆహార పదార్థాలను అందిస్తున్నాయి. కమ్యూనిటీ సెంటర్లలో పోషకాలు, మందులు, ఇంజెక్షన్లు ఉచిత ఇచ్చేటువంటి ఏర్పాట్లు కూడా ఉన్నాయి. అలాగే, అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడానికి ఉచిత ఏర్పాట్లు కూడా చేశారు. ఎక్కడైనా, ఎవరైనా... బరువు, రక్త పరీక్షలు ఉచితంగా చేసుకోవచ్చు.

పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల్లో ముఖ్యంగా టీబీ, రక్తహీనతతోపాటు సుఖవ్యాధులు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్యనిపుణులు వెల్లడిస్తున్నారు. అదేవిధంగా వీరిలో మానసికంగా బలహీనత, తొందరగా అలసిపోవడం, చర్మం పాలిపోవడం వంటివి కూడా ఎదురవుతాయి. ఇలాంటి వారికి నిత్యం మాంసపోషకాలు అందించాల్సి ఉంటుంది. పోషకాహార లోపం సమస్యను అధిగమించేందుకు నిత్యం ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలి. మద్యపానం, ధూమపానం చేసే అలవాటును మానుకోవాలి. పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను మాత్రమే తీసుకోవాలి. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను తరుచూగా సందర్శిస్తూ వారి సలహాలు తీసుకుంటూ ఉండాలి. అధిక బరువు, ఊబకాయానికి చెక్ పెట్టేందుకు ఆహారం, పానీయాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఆహారం తీసుకుంటున్నా తగిన శారీరక శ్రమ లేనప్పటికీ ఊబకాయం పెరిగే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఏపీలో ఊబకాయులు ఎక్కువేనంట..!**

ఛత్తీస్‌గఢ్‌లో 32.2 శాతం మంది పోషకాహార లోపానికి గురవగా.. ఒడిశాలో 29.9 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 28.9 శాతం, ఝార్ఖండ్‌లో 27.4 శాతం, మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 26.7 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. ఇకపోతే, ఢిల్లీలో అత్యధికంగా 52.7 శాతం మంది ఊబకాయంతో బాధపడుతుండగా.. పంజాబ్‌లో 49.4 శాతం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 43.2 శాతం, హిమాచల్‌ప్రదేశ్‌లో 42.2 శాతం, కేరళలో 42.1 శాతం మంది ఊబకాయులు ఉన్నారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నివేదిక వెల్లడించింది.



www.nagaranijam.com

# నగర నిజం

సామాజిక,రాజకీయ,విద్య,వైద్య,పర్యావరణ,సినీ మాసపత్రిక

రంగారెడ్డి

VOLUME : 13 ISSUE : 12 DECMBER-2024 PAGES : 68 Price : Rs.50/- RANGAREDDY

సంపుటి : 13 సంచిక : 12 ఎడిటర్ : ఏలె.పురుషోత్తం డిసెంబర్-2024 పేజీలు : 68 వెల : 50

**ఎడిటర్**
**ఏలె.పురుషోత్తం**

**సబ్ ఎడిటర్**
ఏ రేఖ

**స్టాఫ్ రిపోర్టర్స్**
కర్నాటి.సంజీవ్

**ఫొటోగ్రాఫర్**
డి.రవి

**రిపోర్టర్స్**
ప్రశాంత్
లింగస్వామి

**REGD OFFICE ADDRESS**

Editor,Printer,Published,Owned by
YELA.PURUSHOTHAM
H-NO : 11-21-890,Ntr Nagar,LB Nagar,Saroor Nagr Mandal,Rangareddy Dist,Telanagana State,India, Pin code-500074,Mobile -8247467562

**HEAD OFFICE ADDRESS**

Editor,Printer,Published,Owned by
YELA.PURUSHOTHAM
Plot no-31,H-No :1-13,Ganesh Nagar,Kuntloor,Abdullapurmettu (Mandal),Peddamberpet kalan,Near Hayath Nagar,Ranga Reddy-Dist,Telanagana State,India,Pincode-501505,Mobile: 8247467562

Email Id :nagaranijam@gmail.com
RNI NO : APTEL/2013/48919
GSTIN NO :36ABBPY8312D1ZA
PAN NO :ABPPY8312D
POSTAL REGD NO : HSE/1000/2024-2026

## మంచిమాట

పానకం లో మునిగిన గరిటెకు తీపి తెలియనట్లే, జ్ఞానుల మధ్య ఉన్న మూర్ఖుడు ఏమి నేర్చుకోడు.

విడవకుండా ప్రయత్నం చేసే వారిని చూసి ఓటమి భయపడుతుంది.

సర్దుకుపోవడం తెలిసిన మనిషికి ఎలా జీవించాలో తెలిసినట్టే

కేవలం ఊహల తోనే కాలం గడిపితే ప్రయోజనం ఉండదు,

నారు పోసినట్లు ఊహించినంత మాత్రాన పంట పండుతుందా.

మనస్సులో అశాంతి ఉంటే ప్రతి విషయం గందరగోళంగానే అనిపిస్తుంది

. గడ్డాలు పెంచుకున్నంత మాత్రాన జ్ఞానం వస్తుందనుకుంటే, గొర్రెలన్నిమహా జ్ఞానులే

నిన్నటి కంటే నేడు నీ వివేకం పెరగకపోతే నీ జీవితంలో ఒక రోజు వ్యర్థ మైపోయింది అని తెలుసుకో

**YPS PUBLICATIONS**

PRINTED AT RATNA GRAPHICS, #2-3-703/7,Thirumala Nagar Colony, Opp Mro Office,Police Line,Amberpet,Hyderabad-500013 Ranga Reddy-Dist Telanaagna State,India

# భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు



మోహన్ దాస్ కరంచంద్ గాంధీ (అక్టోబరు 2, 1869 – జనవరి 30, 1948) భారతీయులందరిచే ఆదరింపబడే ఒక గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ప్రజలు అతనును జాతిపితగా గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతను ఆయుధాలు. 20వ శతాబ్దిలోని రాజకీయ నాయకులలో అత్యధికముగా మానవాళిని ప్రభావితము చేసిన రాజకీయ నాయకునిగా అతనును కేబుల్ న్యూస్ నెట్వర్క్ (అెబెఔ) జరిపిన సర్వేలో ప్రజలు గుర్తించారు. కొల్లాయి గట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటి, ఆ మహాత్ముడు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించాడు. సత్యాగ్రహమూ, అహింస పాటించడానికి ఎంతో ధైర్యము కావాలని బోధించాడు. మహాత్ముడనీ, జాతిపిత అనీ పేరెన్నిక గన్న అతను ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యము సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు.

బాల్యము, విద్య

1886లో గాంధీ తన పెద్దన్న లక్ష్మీదాస్ (కుడివైపు వ్యక్తి) తో లండనులో న్యాయశాస్త్ర విద్యార్థిగా గాంధీ

కస్తూరిబాయి.

"మోహన్ దాస్ కరంచంద్ గాంధీ" 1869 అక్టోబరు 2 వ తేదీన (శుక్ల నామ సంవత్సరం బాద్రపద బహుళ ద్వాదశి శనివారం) గుజరాత్ లోని పోర్ బందర్లో ఒక సామాన్య సాంప్రదాయక కుటుంబములో జన్మించాడు. అతను తండ్రి పేరు కరంచంద్ గాంధీ. తల్లి పుతలీ బాయి. వారిది ఆచారములు బాగా పాటించే సభ్య కుటుంబము. మోహన్ దాస్ కరంచంద్ గాంధీ కాస్త నిదానముగా ఉండే బాలుడు. చిన్నతనమునుండి అబద్ధాలు చెప్పే పరిస్థితులకు దూరముగా ఉండే ప్రయత్నము చేశాడు. 13 ఏండ్ల వయసులో అప్పటి ఆచారము ప్రకారము కస్తూర్బాయితో వివాహము జరిగింది. వీరికి నలుగురు పిల్లలు (హరిలాల్ గాంధీ, మణిలాల్ గాంధీ, రామదాస్ గాంధీ, దేవదాస్ గాంధీ). చదువులో గాంధీ మధ్యస్థమైన విద్యార్థి. పోర్ బందర్ లోను, రాజ్కోట్ లోను అతను చదువు కొనసాగింది. 19 సంవత్సరాల వయసులో (1888 లో) న్యాయశాస్త్ర విద్యాభ్యాసానికి గాంధీ ఇంగ్లాండు వెళ్ళాడు. తల్లికిచ్చిన మాట ప్రకారము అతను మాంసానికి, మద్యానికి, స్త్రీ సాంగత్యానికి దూరంగా ఉన్నాడు. అతనుకు బెర్నార్డ్ షా వంటి ఫేబియన్లతో పరిచయం ఏర్పడింది. అనేక మతాల పవిత్ర గ్రంథాలను చదివాడు. ఈ కాలములోనే అతను చదువూ, వ్యక్తిత్వమూ, ఆలోచనా సరళీ రూపు దిద్దుకొన్నాయి. 1891లో అతను పట్టభద్రుడై భారతదేశానికి తిరిగివచ్చాడు. బొంబాయి లోను, రాజ్కోట్ లోను అతను చేపట్టిన న్యాయవాద వృత్తి అంతగా రాణించలేదు. 1893లో దక్షిణాఫ్రికా లోని నాటల్లో ఒక న్యాయవాద (లా) కంపెనీలో సంవత్సరము కాంట్రాక్టు లభించింది.





వెళ్ళే దారిలో) గుంజపడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ రేగళ్ళ రాజన్నను కలుసుకుని, వాళ్ళింట్లో నులకమంచంపై కూర్చుని చాయ్ తాగేవారు. నేల మీద కూర్చుని భోజనం చేసేవారు.

ఎవరూ చదువని మ్యానిఫెస్టో రాసే బాధ్యత!

అది 1991 ఆరంభ కాలం. దేశంలో పదో లోక్సభ ఎన్నికల సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. రాజీవ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో యువరక్తం నింపుతారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్లో సీనియర్.. నెహ్రూ, గాంధీ కుటుంబానికి విశ్వాసపాత్రుడైన పీవీకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాకపోవచ్చనే ప్రచారం ఊపందుకున్నది. ఢిల్లీ అంతటా అదే చర్చనీయాంశంగా ఉంటున్నది. సరిగ్గా ఆ పరిస్థితుల్లో అక్బర్రోడ్డులోని రాజీవ్ ఇంటికి చేరుకున్నారు పీవీ. రాజీవ్తో మరికొంత మంది ఆయన యువ ఆంతరంగికులున్నారు. నాడున్న ప్రచారం నేపథ్యంలో పీవీ కొంత ఉద్విగ్నంగా ఉన్నారు. అంతా ప్రచారం సాగినట్లుగానే.. పీవీని చూసిన వెంటనే రాజీవ్.. 'మిస్టర్ నర్సింహారావు, మీరు బాగా పెద్దవాళ్లయ్యారు. మీరిక లోక్సభ ఎన్నికల్లో పోటీ చేయాలని నేను అనుకోవటం లేదు. తరువాత మిమ్మల్ని నేను రాజ్యసభలోకి తెచ్చుకుంటాను' అని పీవీతో అన్నారు. ఆ తర్వాత.. పీవీని అనునయిస్తున్నట్లుగా.. రాబోయే ఎన్నికల కోసం పార్టీ మ్యానిఫెస్టో ముసాయిదాను తయారు చేయవలసిందిగా రాజీవ్ అడిగారు. 'మ్యానిఫెస్టోను పార్టీ వర్కర్లు ఎవరూ చదువరు. సగటు ఓటర్లు అంతకన్నా చదవరు. కనుక అదొక పెద్ద బాధ్యత కానేకాదు' అని పీవీ తగిన విధంగా తనదైన శైలిలో జవాబిచ్చారు.

బలం లేకపోవటమే బలం

1971 సెప్టెంబర్లో కాసు బ్రహ్మానందరెడ్డి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పీవీ నియమితులయ్యారు. దీనికి కలిసి వచ్చిన అంశం.. ఇందిరా గాంధీ దృష్టిలో పీవీ రాజకీయంగా బలహీనుడు కావటమే. ఇదే ధోరణి ఆ తర్వాత కాలంలో కూడా కాంగ్రెస్ ఓ విధానంగా అనుసరించింది. 1991లో రాజీవ్ హత్య అనంతరం నెహ్రూ కుటుంబానికి విధేయుడైన ఒక అనుభవజ్ఞుణ్ని ప్రధాని చేయాలని సోనియాగాంధీ అనుకున్నప్పుడు కనపడిన (బలహీన) మేధావి పీవీ. అలాగే 2004లో మన్మోహన్సింగ్ను ప్రధానమంత్రిగా పార్టీ అధ్యక్షురాలు ఎంచుకోవటంలో ప్రధాన కారణం.. తనను ధిక్కరించ గల రాజకీయ బలం లేనివాడనే. ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పీవీ తాను బలహీనుడను కాదనీ, తనదైన ఆలోచనా శక్తితో దృఢనిశ్చయంతో పనిచేయగలవాడిననీ అధినేత్రి ఇందిర ముందు నిరూపించుకోవాలనుకున్నారు. దానికి నాడు ఇందిరాగాంధీ ఇచ్చిన గరీబీ హఠావో నినాదానికి కొనసాగింపుగా ఉంటుందనీ, తద్వారా ఇందిర మెప్పుపొందవచ్చని తలచి భూ సంస్కరణల చట్టానికి శ్రీకారం చుట్టారు. 1972 మే 2 అర్ధరాత్రి ఆర్డినెన్స్ ద్వారా తనదైన మార్క్ పాలనకు మొదటి అడుగు వేశారు!

విదేశాంగ శాఖ మంత్రిగా, వివిధ హోదాల్లో పనిచేస్తున్నప్పుడు కూడా పలు సందర్భాల్లో మంథనికి ప్రత్యేకంగా వచ్చేవారు. ఆయన పాత స్నేహితులను కలుసుకునేవారు. కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్మన్ పనకంటి కిషన్రావు ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకునేవారు. అక్కడే భోజనం చేసేవారు. దేశంలోని పేదలు ఏ మూల నుంచైనా సరే, మరొక మారుమూలలోని ప్రాంతవాసులతో సునాయాసంగా మాట్లాడగలగాలి. సాధారణ ఖర్చులతో దేశం మొత్తం చుట్టి రావాలి. అప్పుడే ఈ దేశం సగం అభివృద్ధి చెందినట్లు అని చెప్పారు. ఆయన పీఎం అయ్యాక దానిని నిజం చేసి చూపారు. టెలికమ్యూనికేషన్స్ రంగంలో నూతన శకానికి నాంది పలికారు



గల వ్యక్తిత్వం. బీదవారి గురించి పరితపించిపోయేవారు. ఒక ఉదాహరణ చెబుతాను. ఒకరోజు ఢిల్లీలో కరీంనగర్ శాసనసభ్యులు, ఎంపీలు, ఇతర మిత్రులు ఆయనను కలిసి కూర్చుని ముచ్చటిస్తున్న సందర్భంలో పీవీ చాలా విషయాలు మాట్లాడారు. రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు దేశమంతటా విస్తరించాలని అన్నారు. దేశంలోని ఏ మారుమూల ప్రాంతానికైనా మోటార్ కార్లలో వెళ్ళగలగాలని, దేశంలోని పేదలు ఏ మూల నుంచైనా సరే, మరొక మారుమూలలోని ప్రాంతవాసులతో సునాయాసంగా మాట్లాడగలగాలని అన్నారు. సాధారణ ఖర్చులతో దేశం మొత్తం చుట్టి రావాలి. అప్పుడే ఈ దేశం సగం అభివృద్ధి చెందినట్లు అని చెప్పారు. ఆయన పీఎం అయ్యాక దానిని నిజం చేసి చూపారు. టెలికమ్యూనికేషన్స్ రంగంలో నూతన శకానికి నాంది పలికారు. ఆయన చలువ వల్లే ఈనాడు సెల్ ఫోన్ నిరుపేదలకు కూడా హస్త భూషణమైంది. రవాణా రంగంలో కూడా ఎన్నో సంస్కరణలు చేపట్టారు. చెప్పిన మాటను ఆచరించి చూపిన ఆదర్శమూర్తి పీవీ. ఏ హోదాలో వున్నా ఆయన మంథనికి వచ్చారంటే టౌన్ మొత్తం కలియతిరిగి అందర్నీ పలకరించేవారు. మరీ ముఖ్యంగా తనకు తెలిసినవారు, చనిపోయిన వారు ఉంటే వారింటికి వెళ్ళి పరామర్శించేవారు. తిరిగి వెళ్ళే వరకు పీవీతోనే అందరం ఉండేవాళ్ళం. ఒకసారి రామగుండం, మంథని వచ్చినప్పుడు, తిరుగు ప్రయాణంలో కరీంనగర్ సమీపంలోని రేకుర్తిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన చారిటబుల్ కంటి దవాఖానాను 1985లో పీవీ ప్రారంభించారు. ఇది పూర్తిగా ఒక ప్రైవేటు కార్యక్రమం. ఆ దవాఖానా ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద అత్యుత్తమ రూరల్ కంటి దవాఖానాగా విజయవంతంగా పనిచేస్తున్నది.

పీవీతో మీకున్న మరిచిపోలేని జ్ఞాపకాలను వివరిస్తారా?

పీవీతో కలిసిన ప్రతిక్షణం నాకు మధుర జ్ఞాపకమే. స్ఫూర్తిదాయకమే. ఇప్పటికీ రామగుండం ప్రాంతాన్ని చూసినప్పుడల్లా ఆయనే మదిలోకి వస్తారు. అందుకు ప్రత్యేక కారణముంది. రామగుండం పరిధిలోని జనగామ గ్రామ పంచాయతీకి అప్పుడు గీట్ల జనార్దన్‌రెడ్డి సర్పంచుగా ఉండేవారు. పంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవానికి పీవీ ముఖ్య అతిథిగా వచ్చారు. అప్పటి ఆయన మాటలు ఇప్పటికీ గుర్తున్నాయి. ఇది ఊరు కాదు, పట్టణం కాదు, నగరం కాదు అంటూ మళ్ళీ ఇంగ్లీష్‌లో విలేజ్ కాదు, టౌన్ కాదు, సిటీ కాదు – మరి ఏంది? అని మమ్ములను అడిగినారు. మేము ఏమీ సమాధానం చెప్పలేదు. ఒక రెండు నిమిషాలు ఆగి మళ్ళీ తనే చెప్పారు. ఇదొక జాతర – తిరునాళ్ళు. సమ్మక్క, సారలమ్మ జాతరలా రామగుండం కూడా అభివృద్ధి చెందుతుంది. పెద్దగా ఎదుగుతుంది అని చెప్పారు. అది ఇప్పుడు కండ్లముందు కనిపిస్తున్న వాస్తవం. నాకు ఎప్పుడు రామగుండాన్ని చూసినా ఆనాటి పీవీ మాటలే గుర్తుకు వస్తాయి. 1995లో ప్రధాని హోదాలో పెద్దపల్లి- నిజామా బాద్ వయా కరీంనగర్ రైల్వేలైన్‌కు పీవీ శంకుస్థాపన చేశారు. మరోసారి కోరుట్ల- మెట్‌పల్లి గోదావరి వరద కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అది ఈరోజు జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి వాసులకు వరప్రదాయినిగా మారింది.

పీవీ నరసింహారావుతో మీకున్న సాన్నిహిత్యం ఏమిటి?

మాది రామగుండం. అక్కడి మాజీ సర్పంచ్ సత్యనారాయణరావు (సత్తయ్య పంతులు)ను కలిసేందుకు పీవీ 1980లో విదేశాంగ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఇంటికి వచ్చారు. అప్పుడు నేను యువకుడిని. అక్కడే నేను మొదటిసారి పీవీని కలిశాను. నేను కూడా కాంగ్రెస్ పార్టీలోనే వున్నందున, పార్టీ పనుల మీద, రోశయ్యగారితోనూ పీవీగారిని చాలాసార్లు కలిశాను. ఆ విధంగా ఆయనతో సాన్నిహిత్యం పెరిగింది. పీవీ రామగుండం ప్రాంతానికి వచ్చిన ప్రతిసారి ఆయనను రిసీవ్ చేసుకునేందుకు, వీడ్కోలు చెప్పేందుకు కొంతమందితో కలిసి వెళ్ళేవాడిని. పీవీ ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా వచ్చేవారు. ప్రధాని అయ్యాక కూడా అదే పరిస్థితి. అప్పుడప్పుడు ఢిల్లీ వెళ్ళి కలిసేవాడిని. ఆయన విదేశాంగ శాఖ మంత్రిగా, వివిధ హోదాల్లో పనిచేస్తున్నప్పుడు కూడా పలు సందర్భాల్లో మంథనికి ప్రత్యేకంగా వచ్చేవారు. ఆయన పాత స్నేహితులను కలుసుకునేవారు. కరీంనగర్ జెడ్పీ మాజీ చైర్మన్ పనకంటి కిషన్‌రావు ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకునేవారు. అక్కడే భోజనం చేసేవారు. గుమ్మడికాయ బరడా ఆయన అభిమాన వంటకం. తోవలో (రామగుండం నుంచి మంథని వెళ్ళే దారిలో) గుంజపడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ రేగళ్ళ రాజన్నను కలుసుకుని, వాళ్ళింట్లో నులకమంచంపై కూర్చుని చాయ్ తాగేవారు. నేల మీద కూర్చుని భోజనం చేసేవారు.

ఎవరూ చదువని మ్యానిఫెస్టో రాసే బాధ్యత!

అది 1991 ఆరంభ కాలం. దేశంలో పదో లోక్‌సభ ఎన్నికల సన్నాహాలు జోరుగా సాగుతున్నాయి. రాజీవ్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో యువరక్తం నింపుతారనే ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌లో సీనియర్.. నెహ్రూ, గాంధీ కుటుంబానికి విశ్వాసపాత్రుడైన పీవీకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం రాకపోవచ్చనే ప్రచారం ఊపందుకున్నది. ఢిల్లీ



మద్యానికి, స్త్రీ సాంగత్యానికి దూరంగా ఉన్నాడు. అతనుకు బెర్నార్డ్ షా వంటి ఫేబియన్లతో పరిచయం ఏర్పడింది. అనేక మతాల పవిత్ర గ్రంథాలను చదివాడు. ఈ కాలములోనే అతను చదువూ, వ్యక్తిత్వమూ, ఆలోచనా సరళీ రూపు దిద్దుకొన్నాయి. 1891లో అతను పట్టభద్రుడై భారతదేశానికి తిరిగివచ్చాడు. బొంబాయి లోను, రాజ్‌కోట్ లోను అతను చేపట్టిన న్యాయవాద వృత్తి అంతగా రాణించలేదు. 1893లో దక్షిణాఫ్రికా లోని నాటల్‌లో ఒక న్యాయవాద (లా) కంపెనీలో సంవత్సరము కాంట్రాక్టు లభించింది.

దక్షిణ ఆఫ్రికా ప్రవాసము

1906లో దక్షిణాఫ్రికాలో బారిస్టరుగా గాంధీ

దక్షిణాఫ్రికాలో ఉండగా గాంధీ కుటుంబము

ఒక సంవత్సరము పనిమీద వెళ్ళిన గాంధీ, దక్షిణాఫ్రికాలో 21 సంవత్సరాలు (1893 నుండి 1914 వరకు) గడిపాడు. కేవలం తెల్లవాడు కానందువల్ల రైలు బండి మొదటి తరగతి లోంచి నెట్టివేయడం, హోటళ్ళలోకి రానివ్వకపోవడం వంటి జాతి వివక్షతలు అతనుకు సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్లు చూపాయి. వాటిని ఎదుర్కోవలసిన బాధ్యతను గ్రహించి, ఎదుర్కొని పోరాడే పటిమను అతను నిదానంగా పెంచుకొన్నాడు. గాంధీ నాయకత్వ పటిమ వృద్ధి చెందడానికీ, అతను ఆలోచనా సరళి పరిపక్వము కావడానికీ, రాజకీయ విధివిధానాలు రూపు దిద్దుకోవడానికీ ఇది చాలా ముఖ్యమైన సమయము. ఒక విధముగా భారతదేశంలో నాయకత్వానికి ఇక్కడే బీజాలు మొలకెత్తాయి. భారతీయుల అభిప్రాయాలను కూడగట్టటమూ, అన్యాయాల పట్ల వారిని జాగరూకులను చేయడమూ అతను చేసిన మొదటి పని. 1894లో భారతీయుల ఓటు హక్కులను కాలరాచే ఒక బిల్లును అతను తీవ్రంగా వ్యతిరేకించాడు. బిల్లు ఆగలేదుగానీ, అతను బాగా జనాదరణ సంపాదించాడు.

ఇండియన్ ఒపీనియన్ అనే పత్రికను అతను ప్రచురించాడు. సత్యాగ్రహం అనే పోరాట విధానాన్ని ఈ కాలంలోనే అతను అమలు చేశాడు. ఇది అతనుకు కేవలం పని సాధించుకొనే ఆయుధం కాదు. నిజాయితీ, అహింస, సౌభ్రాతృత్వము అనే సుగుణాలతో కూడిన జీవితం గడపడంలో ఇది ఒక పరిపూర్ణ భాగము. గనులలోని భారతీయ కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించడానికి అతను మొదలుపెట్టిన సత్యాగ్రహము 7 సంవత్సరాలు సాగింది. 1913లో వేలాది కార్మికులు చెరసాలలకు వెళ్ళారు. కష్టనష్టాలకు తట్టుకొని నిలచారు. చివరకు దక్షిణాఫ్రికా ప్రభుత్వము కొన్ని ముఖ్యమైన సంస్కరణలు చేపట్టింది. కానీ గాంధీకి బ్రిటిష్ వారిపై ద్వేషం లేదు. వారి న్యాయమైన విధానాలను అతను సమర్ధించాడు. బోయర్ యుద్ధకాలం లో (1899–1902) అతను తన పోరాటాన్ని ఆపి, వైద్యసేవా కార్యక్రమాలలో నిమగ్నుడైనాడు. ప్రభుత్వము అతను సేవలను గుర్తించి, పతకంతో సత్కరించింది.

ఈ కాలంలో అనేక గ్రంథాలు చదవడం వలన, సమాజాన్ని అధ్యయనం చేయడం వలన అతను తత్వము ఎంతో పరిణతి చెందింది. లియో టాల్‌స్టాయ్ రాసిన ది కింగ్డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ వితిన్ యు (ఞ్ష్టవ ఐతినిణటనీఎ నీట ఉనీట తిబ చితిబిష్త్రతిని జనీబీ), జాన్ రస్కిన్ యొక్క అన్టూ దిలాస్ట్ (జనిబినీ బిష్త్రవ ఒజీబబి) అనే గ్రంథాలు అతనును బాగా ప్రభావితం చేశాయి. కాని, అన్నిటికంటే అతను ఆలోచనపై అత్యధిక ప్రభావం చూపిన గ్రంథము భగవద్గీత. గీతా పఠనం వల్ల అతనుకు ఆత్మజ్ఞానము యొక్క ప్రాముఖ్యతా, నిష్కామ కర్మ విధానమూ వంటబట్టాయి. అన్ని మతాలూ దాదాపు ఒకే విషయాన్ని బోధిస్తున్నాయని కూడా అతను గ్రహించాడు. దక్షిణాఫ్రికాలో "ఫీనిక్స్ ఫార్మ్", "టాల్ స్టాయ్ ఫార్మ్" లలో అతను సామాజిక జీవనాన్నీ, సౌభ్రాతృత్వాన్నీ ప్రయోగాత్మకంగా అమలు చేశాడు. ఇక్కడ వ్యక్తులు స్వచ్ఛందంగా సీదా సాదా జీవితం గడిపేవారు – కోరికలకు కళ్ళెం వేయడమూ, ఉన్నదేదో నలుగురూ పంచుకోవడమూ, ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ ఈ జీవితంలో ప్రధానాంశాలు. గాంధీ స్వయంగా పంతులుగా, వంటవాడిగా, పాకీవాడిగా ఈ సహజీవన విధానంలో పాలు పంచుకొన్నాడు.

ఈ సమయంలోనే అతను అస్పృశ్యతకూ, కులవివక్షతకూ, మతవిద్వేషాలకూ ఎదురు నిలవడం బోధించాడు. క్లుప్తంగా చెప్పాలంటే సంపూర్ణమైన జీవితం గడపడం అతను మార్గము. పోరాటాలూ, సంస్కరణలూ ఆ జీవితంలో ఒక భాగము. ఒక అన్యాయాన్ని వ్యతిరేకించి, మరొక అన్యాయాన్ని సహించడం అతను దృష్టిలో నేరము. 1914లో గాంధీ భారతదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం అప్పుడే చిగురు వేస్తున్నది.

భారతదేశములో పోరాటము ఆరంభ దశ

1915లో భారతదేశం తిరిగివచ్చిన గాంధీ దంపతులు

భారత జాతీయ కాంగ్రెసు సమావేశాల్లో గాంధీ పాల్గొనసాగాడు. అప్పటి ప్రధాన నేతలలో ఒకరైన గోపాలకృష్ణ గోఖలే గాంధీకి భారత రాజకీయాలు, సమస్యలను పరిచయం చేశాడు. చాలామంది నాయకులకు ఇష్టం లేకున్నా గాంధీ మొదటి ప్రపంచ యుద్ధములో బ్రిటిష్ వారిని సమర్ధించి, సైన్యంలో చేరడాన్ని ప్రోత్సహించాడు. బ్రిటిష్ సామ్రాజ్యంలో స్వేచ్ఛనూ, హక్కులనూ కోరుకొనేవారికి ఆ సామ్రాజ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఉన్నదని అతను వాదం. బీహారు లోని బాగా వెనుకబడిన చంపారణ్ జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు వదలి, నీలిమందు వంటి వాణిజ్యపంటలు పండించమని రైతులను నిర్బంధించేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని ముట్టచెప్పేవారు. పేదరికమూ, దురాచారాలూ, మురికివాడలూ అక్కడ ప్రబలి ఉన్నాయి. ఆపైన అక్కడ తీవ్రమైన కరువు సంభవించినప్పుడు సర్కారువారు పన్నులు పెంచారు. గుజరాత్ లోని ఖేడా లోనూ ఇదే పరిస్థితి.

ఆ సామ్రాజ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ఉన్నదని అతను వాదం. బీహారు లోని బాగా వెనుకబడిన చంపారణ్ జిల్లాలో తెల్లదొరలు, వారి కామందులూ ఆహార పంటలు వదలి, నీలిమందు వంటి వాణిజ్యపంటలు పండించమని రైతులను నిర్బంధించేవారు. పండిన పంటకు చాలీచాలని మూల్యాన్ని ముట్టచెప్పేవారు. పేదరికమూ, దురాచారాలూ, మురికివాడలూ అక్కడ ప్రబలి ఉన్నాయి. ఆపైన అక్కడ తీవ్రమైన కరువు సంభవించినప్పుడు సర్కారువారు పన్నులు పెంచారు. గుజరాత్ లోని ఖేడా లోనూ ఇదే పరిస్థితి. గాంధీ ఆ పరిస్థితులను వివరంగా అధ్యయనం చేయించి, 1918 లలో చంపారణ్, ఖేడా సత్యాగ్రహాలు నిర్వహించాడు. ప్రజలను చైతన్యవంతులుగా చేయడమూ, చదువునూ సంస్కారాన్నీ పెంచడమూ, జాతి వివక్షతను విడనాడడమూ, అన్యాయాన్ని ఖండించడమూ ఈ సత్యాగ్రహంలో భాగము. ఈ కార్యక్రమంలో ఉక్కుమనిషిగా పేరొందిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ గాంధీకి కుడిభుజంగా నిలచాడు. అతను నాయకత్వంలో వేలాదిగా ప్రజలు సర్కారు దౌర్జన్యాలకు ఎదురు నిలచి, జైలుకు తరలి వెళ్ళారు. సమాజంలో అశాంతిని రేకెత్తిస్తున్నారన్న నేరంపై అతనును అరెస్టు చేసినపుడు జనంలో పెద్ద యెత్తున నిరసన పెల్లుబికింది. చివరకు ఒత్తిడికి తలొగ్గి సరైన కొనుగోలు ధరలు చెల్లించడానికీ, పన్నులు తగ్గించడానికీ ఒప్పందాలు కుదిరాయి. ఖైదీలు విడుదలయ్యారు. ఈ కాలంలోనే గాంధీని ప్రజలు ప్రేమతో “బాపు” అనీ, “మహాత్ముడు” అనీ పిలుచుకొనసాగారు. గాంధీ నాయకత్వానికి బహుముఖంగా ప్రశంసలూ, ఆమోదమూ లభించాయి. 1919లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నేరమనే రౌలట్ చట్టానికి నిరసన పెల్లుబికినపుడు గాంధీ నడిపిన సత్యాగ్రహము ఆ చట్టాలకు అడ్డు కట్ట వేసింది. కాని ప్రజలలో ఆగ్రహం పెరిగి ఎదురుదాడులు మొదలైనప్పుడు అతను బాగా తీవ్రస్థాయిలో ఉన్న ఉద్యమాన్ని ఆపు చేసి, పరిహారంగా నిరాహారదీక్ష సలిపాడు. పట్టుబట్టి ఆ దాడులలో మరణించిన బ్రిటిష్ ప్రజలపట్ల సంతాప తీర్మానాన్ని ఆమోదింపజేశాడు. హింసకు ప్రతిహింస అనేది గాంధీ దృష్టిలో దుర్మార్గము. ఏ విధమైన హింసయినా తప్పే. ఏప్రిల్ 13, 1919 న అమృత్ సర్, పంజాబు లోని జలియన్ వాలా బాగ్ లో సామాన్య జనులపై జరిగిన దారుణ మారణకాండలో 400 మంది నిరాయుధులైన భారతీయులు మరణించారు. ఫలితంగా సత్యాగ్రహము, అహింస అనే పోరాట విధానాలపై మిగిలినవారికి కాస్త నమ్మకం సడలగా, అవే సరైన మార్గాలని గాంధీకి మరింత దృఢంగా విశ్వాసం కుదిరింది. అంతే కాదు, భారతదేశానికి సంపూర్ణ స్వరాజ్యాన్ని సాధించాలనే సంకల్పం గాంధీలోనూ, సర్వత్రానూ ప్రబలమైంది. 1921లో భారత జాతీయ కాంగ్రెస్ కు అతను తిరుగులేని నాయకునిగా గుర్తింపబడ్డాడు. కాంగ్రెసును పునర్వ్యవస్థీకరించి, తమ ధ్యేయము “స్వరాజ్యము” అని ప్రకటించాడు. వారి భావంలో స్వరాజ్యము అంటే పాలన మారటం కాదు. వ్యక్తికీ, మనసుకీ, ప్రభుత్వానికీ స్వరాజ్యము కావాలి. తరువాతి కాలంలో గాంధీ తమ పోరాటంలో మూడు ముఖ్యమైన అంశాలను జోడించాడు.

1921లో ఆంధ్ర పర్యటనలో గాంధీ

”స్వదేశీ” – విదేశీ వస్తువులను బహిష్కరించడం, నూలు వడకడం, ఖద్దరు ధరించడం, విదేశీ విద్యనూ, బ్రిటిష్ సత్కారాలనూ తిరస్కరించడం. వీటివల్ల ఉద్యమంలో క్రమశిక్షణ పెరిగింది. మహిళలు మరింతగా ఉద్యమానికి దగ్గరయ్యారు. దేశ ఆర్థిక వ్యవస్థపై దీర్ఘకాలిక ప్రభావాలకు అవకాశం పెరిగింది. ఆత్మాభిమానమూ, ఆత్మ విశ్వాసమూ వెల్లి విరిశాయి. శ్రమకు గౌరవాన్ని ఆపాదించడం అన్నింటికంటే ముఖ్యమైన ఫలితం.

”సహాయ నిరాకరణ” – ఏదయితే అన్యాయమో దానికి ఏ మాత్రమూ సహకరించకపోవడం. ప్రభుత్వానికి పాలించే హక్కు లేనందున దానికి పన్నులు కట్టరాదు. వారి చట్టాలను ఆమోదించరాదు. ఈ ఉద్యమానికి మంచి స్పందన లభించింది. కాని 1922లో ఉత్తరప్రదేశ్ చౌరీచౌరాలో ఉద్రేకాలు పెల్లుబికి హింస చెలరేగింది. ఉద్యమం అదుపు తప్పుతున్నదని గ్రహించి, గాంధీ దాన్ని వెంటనే నిలిపివేశాడు.

”సమాజ దురాచార నిర్మూలన” – గాంధీ దృష్టిలో స్వాతంత్ర్యము అంటే పరిపూర్ణమైన వ్యక్తి వికాసానికి అవకాశం. అంటరానితనమున్నచోట, మురికివాడలున్నచోట, హిందూ ముస్లిములు తగవులాడుకొంటున్నచోట స్వాతంత్ర్య మున్నదనుకోవడంలో అర్థం లేదు. గాంధీ ప్రవేశపెట్టిన ఈ ఆలోచనా సరళి వల్లనే భారతీయులు గర్వింపదగిన ఆధునిక భావాలూ, విలువలూ ఈరోజు సాధారణ జీవన సూత్రాలుగా పాదుకొన్నాయని మనం గ్రహించాలి.

1922లో రెండు సంవత్సరాలు జైలులో గడిపాడు. ఈ కాలంలో కాంగ్రెసులో అతివాద, మితవాద వర్గాల మధ్య భేదాలు బలపడ్డాయి. హిందూ ముస్లిం వైషమ్యాలు కూడా తీవ్రం కాసాగాయి. తరువాత ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి అతను ప్రయత్నం చేశాడు. 1924 లో మూడు వారాల నిరాహారదీక్ష సాగించాడు. కాని వాటి ఫలితాలు కొంతవరకే లభించాయి. మద్యపానము, అంటరానితనం, నిరక్షరాస్యతలను నిర్మూలించే ఉద్యమాలలో అతను లీనమయ్యారు. 1927 లో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా సాగిన పోరాటం తరువాత మరలా గాంధీ స్వరాజ్యోద్యమంలో చురుకైన పాత్రను చేబట్టాడు. అందరికీ సర్ది చెప్పి, 1928లో కలకత్తా కాంగ్రెసులో “స్వతంత్ర ప్రతిపత్తి” తీర్మానాన్ని ఆమోదింపజేశాడు. అందుకు బ్రిటిషు వారికి ఒక సంవత్సరం గడువు ఇచ్చాడు. ఆయినా ఫలితం శూన్యం. 1929 డిసెంబర్ 31 న లాహోరులో భారత స్వతంత్ర పతాకం ఎగురవేయబడింది. 1930 జనవరి 26ను స్వాతంత్ర్య దినంగా ప్రకటించాడు ఆ రోజున ఉద్యమం చివరి పోరాటం మొదలైందని చెప్పవచ్చును

విజయవాడ పర్యటన

సత్యాగ్రహంలో పాల్గొనమని దేశమంతా పర్యటిస్తూ ఏప్రిల్ 1919 లో మొదటిసారిగా విజయవాడలో ఉపన్యసించారు.ళి1రి, దీనివలన తెలుగువారిలో గొప్ప చైతన్యమొచ్చింది. కె.ఎన్. కేసరి



# తెలుగు తేజం మన పీవీ



‘పీవీ నరసింహారావు నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చేవారు. క్రమశిక్షణ గల వ్యక్తిత్వం. కులమతాలకు, పేద ధనిక భేదాలకు అతీతంగా వ్యవహరించేవారు. ఎన్ని ఉన్నత పదవులను అలంకరించినా ఒదిగి ఉండేవారు. గొప్ప మానవతా వాది. ఉదారస్వభావి. ఈర్ష్యాద్వేషాలకు అతీతం ఆయన’ అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. పీవీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయనతో సాన్నిహిత్యాన్ని, జ్ఞాపకాలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు.

పీవీ రాజకీయ వ్యవహారాలు ఎలా సాగేవి..?

పీవీ ఏ హోదాలో వున్నా ఎప్పుడూ వ్యక్తిగత ప్రయోజనాలను ప్రోత్సహించ లేదు. పైరవీలకు, బంధుప్రీతికి అవకాశమివ్వలేదు. వ్యవస్థ ప్రయోజనాలకు, సమాజ సంక్షేమానికే ప్రాధాన్యమిచ్చేవారు. ఉన్నతాధికారులు బదిలీల కోసం, రాజకీయ నేతలు వ్యక్తిగత పనుల కోసం వచ్చినా ఏనాడూ పట్టించుకోక పోయేది. అదే ఎవరైనా తమ గ్రామానికి సంబంధించిన సమస్యను దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేవారు. సమర్థులను గుర్తించి, ప్రోత్సహించే వారు. కవులు, కళాకారులు, మేధావులు వివిధ రంగాలలోని నిపుణులను సముచితంగా గౌరవించేవారు. ప్రఖ్యాత మిమిక్రీ ఆర్టిస్ట్ నేరెళ్ళ వేణుమాధవ్‌ను తనతోపాటు ఎన్నోసార్లు విదేశాలకు తీసుకువెళ్ళి ఆయన ప్రతిభకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చారు. పుట్టుకతో పెద్ద జమీందారు అయినప్పటికీ పేదల కష్టాలూ కన్నీళ్లూ తెలిసినవారు. తనకున్న 12వందల ఎకరాలలో చాలా భూమిని బీదసాదలకు పంచిపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండగా భూసంస్కరణలు చేపట్టి, భూస్వాముల ఆగ్రహానికి గురయ్యారు. ముఖ్యమంత్రి పదవిని సైతం పోగొట్టుకోవాల్సి వచ్చింది. తను నమ్మిన ఆదర్శాలను ఆయన ఏనాడూ విడనాడలేదు.

పీవీ శతజయంతి ఉత్సవాల నిర్వహణపై మీ అభిప్రాయం?

అరుదైన వ్యక్తిత్వం గల తెలుగు తేజం మన పీవీ. తత్వవేత్తలే సమాజానికి, దేశానికి ఉత్తమమైన పాలకులని, వారైతేనే పాలనలో న్యాయాన్ని, ధర్మాన్ని సమానంగా, సమతుల్యంగా స్వీకరిస్తారని ప్రాచీన గ్రీకు తత్వవేత్త ప్లేటో సూత్రీక రించారు. స్థితప్రజ్ఞుడు, అపర చాణక్యుడు, సాహితీవేత్త, మూర్తిభవించిన తెలుగుతనంగా భాసించిన పీవీకి ఈ సూత్రీకరణ అక్షరాలా వర్తిస్తుంది. ఆయన ఒక గొప్ప రాజకీయ నాయకుడే కాదు– కవిగానూ, రచయితగానూ ప్రసిద్ధి చెందారు. ఆయనలో అంతర్లీనంగా ఒక చిత్రకారుడు, ఒక తత్వవేత్త, ఒక శాస్త్ర పరిశోధకుడు కూడా ఉన్నారు. నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో పాల్గొన్న పోరాట వీరుడు పీవీ. ఆయన మొదట చేపట్టింది న్యాయవాద వృత్తి. ఆ విధంగా ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. ఇన్ని ప్రత్యేకతలు, ఇంత విలక్షణత వున్న ఒక మహా మనీషి తెలంగాణ బిడ్డ కావడం తెలంగాణ వారంతా గర్వించ దగ్గ విషయం. ఆయన జీవితమంతా నమ్ముకుని వున్న కాంగ్రెస్ పార్టీ ఆయనకు సరయిన గౌరవం, గుర్తింపు ఇవ్వలేదు. ఇలాంటి పరిస్థితిలో ముఖ్య మంత్రి కేసీఆర్ ఎవరూ ఊహించని విధంగా పీవీ శతజయంతి ఉత్సవాలను వైభవోపేతంగా నిర్వహించాలని నిర్ణయించడం సర్వదా హర్షణీయం. పీవీ మన ఠీవి అని ఘనంగా చాటిచెప్తున్నారు. కేవలం తెలంగాణ బిడ్డ అన్న ఒక్క అభిమానంతో ఇంతటి గౌరవాన్ని ఇస్తున్న కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలంతా అభిమాని స్తున్నారు. ఆయన ఏ పని చేసినా తెలంగాణవారంతా సంతోషంగా తల ఎత్తుకుని గర్వించే విధంగానే చేస్తారు. ఇది నిర్వివాదాంశం.

పీవీ ఔన్నత్యాన్ని వివరిస్తారా?

ఆయన నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చేవారు. క్రమశిక్షణ గల వ్యక్తిత్వం. బీదవారి గురించి పరితపించిపోయేవారు. ఒక ఉదాహరణ చెబుతాను. ఒకరోజు ఢిల్లీలో కరీంనగర్ శాసనసభ్యులు, ఎంపీలు, ఇతర మిత్రులు ఆయనను కలిసి కూర్చుని ముచ్చటిస్తున్న సందర్భంలో పీవీ చాలా విషయాలు మాట్లాడారు. రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు దేశమంతటా విస్తరించాలని అన్నారు. దేశంలోని ఏ మారుమూల ప్రాంతానికైనా మోటార్ కార్లలో వెళ్ళగలగాలని, దేశంలోని పేదలు ఏ మూల నుంచైనా సరే, మరొక మారుమూలలోని

సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తూ తమ పనులను ముందుకు తీసుకువెళ్తున్నాయి.అంతర్జాలంలో ఇప్పటికే ఎక్కువ శాతం ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. రోజువారి కార్యకలాపాలు నిర్వహణకు అంతరా యాలు లేని అంతర్జాలం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా సమాచార సేకరణ, దాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తేవడానికి, అంతర్జాలం అత్యవసరం. లాక్‌డౌన్ వల్ల పాఠశాలలు, కళాశాలలు మూతపడటంతో అతి తక్కువ ఖర్చులో, నాణ్యమైన విద్యను ఆరు నెలలుగా అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నారు.దీనివల్ల వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని చెప్పవచ్చు. ఇప్పటికీ దేశంలో 40 శాతం వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అంతర్జాలం అందుబాటులో లేదు.దేశంలోని ప్రతిపౌరుడికిస్వేచ్ఛగా మాట్లాడటం తమఅభిప్రాయాలు వెల్లడించడానికి హక్కులున్నాయి. ఎరవైనా సరే తమ అభిప్రాయాలను, ఆలోచనలను నోటి ద్వారా కాని, రాత ద్వారా కాని, మరే విధంగానైనా వెల్లడించే హక్కు ఉంది.

రాజ్యాంగంలోని 19(1) ఆర్టికల్ ప్రకారం దేశంలో ప్రతి వ్యక్తికి తన ఆలోచనలను వ్యక్తపరించే హక్కు ఉన్నది. ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తపరచవచ్చు. ఆర్టికల్ 21ఎ ప్రకారం దేశంలోని ప్రతిపౌరుడికి చదువ్షకునే హక్కు ఉంది. 14ఏళ్ల వయస్సు వరకూ చదువ్షకునే అవకాశం మన రాజ్యాంగం కల్పిస్తోంది.

ఉచిత నిర్బంధ విద్యతోపాటు, అంతర్జాల సదుపాయం, ఉపాధి తప్పనిసరిగా యువతకు అందిస్తేనే సాధికా రత సాధించగలుగుతారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత స్వేచ్ఛ ప్రసాదించింది.ఇందులోనే వ్యక్తిగత గోప్యత కూడా ఇమిడిఉంది.అంతర్జాలం ద్వారా విద్య, వ్యాపారం, వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమైతే, అంతర్జాలం ద్వారా వ్యక్తిగత స్వేచ్ఛ కూడా సాధ్యమే. అందుకే 2015 నవంబరులో ఐక్యరాజ్య సమితి సమావేశం అంతర్జాల సదుపాయం పొందే హక్కును కూడా ప్రపంచంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని నిర్ణయించింది. విద్యాహక్కు మాదిరిగానే అంతర్జాల హక్కును కూడా అంతర్జాతీయ రాజకీయ, పౌర ఒడం బడికలో ఆర్టికల్ 13 అత్యవసరం అని పేర్కొన్నది. సమాచారాన్ని స్వేచ్ఛగా వ్యాపింప చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. సంప్రదాయ మీడియాకు భిన్నంగా నేడు అంతర్జాలంద్వారా సమాచారాన్ని అత్యంత వేగంగా అందుకోగలుగుతున్నాం.

2016లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమాఖ్య అంతర్జాల సదుపా యాన్ని ప్రాథమిక మానవ హక్కుగా ప్రకటించింది. అభివృద్ధిచెందుతున్న దేశాలలోని ప్రజలకు అభివృద్ధి చెందే హక్కును మూడోతరం మానవ హక్కుగా ఐక్య రాజ్యసమితి ప్రకటించింది. అంతర్జాతీయ చట్టాలు కూడా మానవ హక్కులకు, అంతర్జాలసదుపాయం పొందే హక్కుకు, ఉన్న అవినా భావ సంబంధాన్ని గుర్తించాయి. 2020 అనిరుధ్‌భాసిన్ కేసులో అంతర్జాల సదుపాయం పొందే హక్కును, స్వేచ్ఛగా అందరూ సంభాషించే హక్కుగా అభిప్రాయపడింది. ఈ కేసులో అంతర్జాల సదుపాయాన్ని తృణీకరించడం, అధికారాన్ని దుర్వినియోగపరచ డమే అని పేర్కొన్నది.ఆర్టికల్ 21ఎ ప్రకారం విద్యాహక్కును కలిగి ఉండటం,అదేవిధంగా 19(1) ఆర్టికల్ ప్రకారం వృత్తి, వ్యాపా రాలు కొనసాగించే హక్కు కలిగి ఉన్నామంటే అంతర్జాలం ద్వారా వాటిని నిర్వహించే హక్కుకూడా కలిగి ఉండటమే.కేరళ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా వేసిన ఒక కేసులో అంతర్జాల సదుపాయం పొందేహక్కు, వ్యక్తి గత గోప్యతలో అంతర్భాగమే అని ఆ రాష్ట్ర కోర్టు స్పష్టంచేసింది.

అదే కేసులో కళాశాలలు మౌలిక వసతుల కొరతతో విద్యార్థులను వివక్షకు గురిచేయడం నేరమని పేర్కొన్నది. అంతర్జాల సదుపాయం పొందేహక్కు, జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛవంటి వాటిలో అంతర్లీనంగా దాగి ఉంటుందనేది తోసిపుచ్చ లేనివాస్తవం. అంతర్జాలం అందుబాటులో ఉండటం వల్ల పౌరులు తమ అభిప్రా యాలను అంతర్జాతీయ వేదికలపై పంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

మన రాజ్యాంగంలోని స్వర్ణత్రికోణంలో 21, 19,14 అధికరణ, వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటన, సమానత్వపు హక్కు లను ప్రసాదిస్తున్నాయి. కాని అంతర్జాలం అందుబాటులో లేక సమాజంలోని ఒకవర్గం మాత్రమే అంతర్జాలఫలాలను అను భవిస్తుంటే రాజ్యాంగంలోని అధికరణలను ధిక్కరించినట్లే. డిజిటల్ అసమానతలను ప్రోత్సహించినట్లే.

మొదటి నుండి రాష్ట్రప్రభుత్వం కుల, మత, వర్ణ, అసమానతలను రూపుమాపే దిశగా పాలన కొనసాగిస్తోంది. ఇప్పుడు డిజిటల్ అంతరాయం లేకుండా ఉండటా నికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాల సౌకర్యం కల్పించ డానికి నడుం బిగించింది.

ప్రతి గ్రామానికి భూగర్భ కేబుళ్ల ద్వారా అంతర్జాల కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. గ్రామ సచివా లయాల్లో డిజిటల్‌లైబ్రరీని ఒకదాన్ని స్థాపించి గ్రామీణ యువతకు అంతర్జాల సేవలు అందుబాటులోకి తేనున్నారు.

'పీవీ నరసింహారావు నైతిక విలువలకు ప్రాధాన్యమిచ్చేవారు. క్రమశిక్షణ గల వ్యక్తిత్వం. కులమతాలకు, పేద ధనిక భేదాలకు అతీతంగా వ్యవహరించేవారు. ఎన్ని ఉన్నత పదవులను అలంకరించినా ఒదిగి ఉండేవారు. గొప్ప మానవతా వాది. ఉదారస్వభావి. ఈర్ష్యాద్వేషాలకు అతీతం ఆయన' అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. పీవీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయనతో సాన్నిహిత్యాన్ని, జ్ఞాపకాలను నమస్తే తెలంగాణతో పంచుకున్నారు.

పీవీ రాజకీయ వ్యవహారాలు ఎలా సాగేవి..?



లీనమయ్యారు. 1927 లో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా సాగిన పోరాటం తరువాత మరలా గాంధీ స్వరాజ్యోద్యమంలో చురుకైన పాత్రను చేబట్టాడు. అందరికీ సర్ది చెప్పి, 1928లో కలకత్తా కాంగ్రెసులో "స్వతంత్ర ప్రతిపత్తి" తీర్మానాన్ని ఆమోదింపజేశాడు. అందుకు బ్రిటిషు వారికి ఒక సంవత్సరం గడువు ఇచ్చాడు. అయినా ఫలితం శూన్యం. 1929 డిసెంబర్ 31 న లాహోరులో భారత స్వతంత్ర పతాకం ఎగురవేయబడింది. 1930 జనవరి 26ను స్వాతంత్ర్య దినంగా ప్రకటించాడు ఆ రోజున ఉద్యమం చివరి పోరాటం మొదలైందని చెప్పవచ్చును

విజయవాడ పర్యటన

సత్యాగ్రహంలో పాల్గొనమని దేశమంతా పర్యటిస్తూ ఏప్రిల్ 1919 లో మొదటిసారిగా విజయవాడలో ఉపన్యసించారు.ళ1రి, దీనివలన తెలుగువారిలో గొప్ప చైతన్యమొచ్చింది. కె.ఎన్. కేసరి లాంటి వారి జీవిత శైలిలో పెద్దమార్పులు వచ్చాయి.ళ2రి

పతాకస్థాయి పోరాటము

దండి సత్యాగ్రహంలో గాంధీ

దండి సత్యాగ్రహం మార్గం

ఉప్పు సత్యాగ్రహం (దండియాత్ర), క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన చివరి ఘట్టాలు. ఉప్పుపై విధించిన పన్నును వ్యతిరేకిస్తూ 1930 మార్చిలో ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించాడు. ప్రభుత్వ చట్టాన్ని ఉల్లంఘించి, పన్ను కట్టకుండా, సముద్రంలోంచి ఉప్పును తీసుకోవడమనే చిన్న సూత్రంపై ఇది ఆధారపడింది. మార్చి 21 నుండి ఏప్రిల్ 6 వరకు అహమ్మదాబాదు నుండి దండి వరకు 400 కి.మీ. పాదయాత్ర ఈ పోరాటంలో కలికితురాయి. దారిపొడవునా అభినందించేవారు, సన్మానించేవారు, పూజించేవారు - ఇది తరతరాలు తెలుసుకోవలసిన పెద్ద పండుగ. దారిలో చేరినవారితో దండి చేరుకొనే సరికి జనం వెల్లువలా పోటెత్తారు. దండిలోనే కాదు, దేశంలో ఊరూరా ఉప్పు సత్యాగ్రహ సంఘాలు ఏర్పడ్డాయి. మొత్తం దేశంలో 60,000 మంది చెరసాల పాలయ్యారు. ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చింది. 1931లో గాంధీ-ఇర్విన్ ఒడంబడిక ప్రకారం ఉద్యమం ఆపారు. అందరినీ విడుదల చేశారు. 1932లో లండనులో రౌండ్ టేబుల్ సమావేశాలకు భారత జాతీయ కాంగ్రెసు ఏకైక ప్రతినిధిగా గాంధీ హాజరయ్యాడు. కాని ఆ సమావేశం గాంధీని, స్వాతంత్ర్యవాదులందరినీ నిరాశపరచింది. లార్డ్ ఇర్విన్ తరువాత వచ్చిన లార్డ్ విల్లింగ్డన్ మరలా స్వాతంత్ర్యోద్యమాన్ని పూర్తిగా అణచి వేయడానికి ప్రయత్నించాడు. 1932లో నిమ్న కులాలవారినీ, ముస్లిము లనూ వేరుచేయడానికి ప్రత్యేక నియోజకవర్గాలను ప్రవేశపెట్టారు. ఇందుకు వ్యతిరేకంగా 6 రోజులు నిరాహార దీక్ష చేసి గాంధీ సమదృష్టితో పరిష్కారాన్ని తెచ్చేలా ఒత్తిడి చేశాడు. తరువాత అంటరానివారిగా చూడబడిన వర్గాలపట్ల సమాజ దృక్పథాన్నీ, వారి స్థితిగతులనూ మెరుగుపరచడానికి గాంధీ తీవ్రంగా కృషి చేశాడు. వారిని హరిజనులని పిలిచాడు. ఆత్మశోధనకూ, ఉద్యమస్ఫూర్తికీ 1933 మే 8 నుండి 21 రోజుల నిరాహారదీక్ష సాగించాడు. 1934లో అతనుపై మూడు హత్యాప్రయత్నాలు జరిగాయి. ఫెడరేషన్ పద్ధతిలో ఎన్నికలలో పోటీ చేయడానికి కాంగ్రెసు సిద్ధమైనపుడు గాంధీ కాంగ్రెసుకు రాజీనామా చేశాడు. తన నాయకత్వంవల్ల కాంగ్రెసులోని వివిధ వర్గాల నాయకుల రాజకీయనాయకుల స్వేచ్ఛా ప్రచారానికి ఇబ్బంది రాకూడదనీ, స్వాతంత్ర్యమనే ప్రధాన లక్ష్యాన్నుంచి దృష్టి మరలకూడదనీ అతను ఉద్దేశము.

1936లో లక్నో కాంగ్రెసు సమావేశం నాటికి మరలా గాంధీ ప్రధానపాత్ర తీసుకొన్నాడు. 1938లో కాంగ్రెసు అధ్యక్షుడిగా ఎన్నికైన సుభాస్ చంద్రబోసుతో గాంధీకి తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బోసుకు ప్రజాస్వామ్యంపైనా, అహింసపైనా పూర్తి విశ్వాసం లేదన్నది గాంధీ యొక్క ముఖ్యమైన అభ్యంతరం. అయినా బోసు మళ్ళీ రెండోసారి కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికయ్యాడు. తరువాత సంభవించిన తీవ్రసంక్షోభం కారణంగా బోసు కాంగ్రెసుకు దూరమయ్యాడు.

1939లో రెండవ ప్రపంచ యుద్ధం మొదలయ్యింది. ప్రజా ప్రతినిధులను సంప్రదించకుండా భారతదేశాన్ని యుద్ధంలో ఇరికించారనీ, ఒకరి స్వాతంత్ర్యాన్ని కాలరాస్తూ, మరొకప్రక్క స్వేచ్ఛకోసం యుద్ధమని చెబుతున్నారనీ బ్రిటిషు విధానాన్ని కాంగ్రెసు వ్యతిరేకించింది. పార్లమెంటు నుండి కాంగ్రెసు వారంతా రాజీనామా చేశారు. బ్రిటిష్ వారు భారతదేశాన్ని వదలిపోవాలని డిమాండ్ చేస్తూ 1942లో "క్విట్ ఇండియా" ఉద్యమం ప్రారంభమైంది.

"క్విట్ ఇండియా" ఉద్యమం బాగా తీవ్రంగా సాగింది. ఊరేగింపులూ, అరెస్టులూ, హింసా పెద్ద ఎత్తున కొనసాగాయి. కాంగ్రెసులో అంతర్గతంగా కూడా బలమైన విభేదాలు పొడచూపసాగాయి. ఈ సమయంలో గాంధీ చిన్నచిన్న హింసాత్మక ఘటనలున్నా ఉద్యమం ఆగదని దృఢంగా స్పష్టం చేశాడు. "భారత్ ఛోడో"- భారతదేశాన్ని వదలండి - అన్నది నినాదము. "కరో యా మరో" - చేస్తాం, లేదా చస్తాం - అన్నది అప్పటి నిశ్చయము. ప్రభుత్వము కూడా తీవ్రమైన అణచివేత విధానాన్ని చేపట్టింది.

1942 ఆగష్టు 9 న గాంధీతో బాటు పూర్తి కాంగ్రెసు కార్యవర్గం అరెస్టయ్యింది. గాంధీ రెండేళ్ళు పూణే జైలులో గడిపాడు. ఈ సమయంలోనే అతను కార్యదర్శి మాధవ దేశాయ్ మరణించాడు. అతను సహధర్మచారిణి కస్తూరిబాయి 18నెలల కారాగారవాసం తరువాత మరణించింది. గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది. అనారోగ్య కారణాలవల్ల అతనును 1944లో విడుదల చేశారు. బ్రిటిష్ వారు యుద్ధము తరువాత ఇతర నాయకులనూ, లక్ష పైగా ఉద్యమకారులనూ విడుదల చేశారు. క్రమంగా స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందని అంగీకరించారు.

స్వాతంత్ర్య సాధన, దేశ విభజన

1946 లో నెహ్రూతో గాంధీ

కార్యవర్గం అరెస్టయ్యింది. గాంధీ రెండేళ్ళు పూణే జైలులో గడిపాడు. ఈ సమయంలోనే అతను కార్యదర్శి మాధవ దేశాయ్ మరణించాడు. అతను సహధర్మచారిణి కస్తూరిబాయి 18నెలల కారాగారవాసం తరువాత మరణించింది. గాంధీ ఆరోగ్యం బాగా క్షీణించింది. అనారోగ్య కారణాలవల్ల అతనును 1944లో విడుదల చేశారు. బ్రిటిష్ వారు యుద్ధము తరువాత ఇతర నాయకులనూ, లక్ష పైగా ఉద్యమకారులనూ విడుదల చేశారు. క్రమంగా స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందని అంగీకరించారు.

స్వాతంత్ర్య సాధన, దేశ విభజన

1946 లో నెహ్రూతో గాంధీ

1946 లో స్పష్టమైన బ్రిటీష్ కాబినెట్ మిషన్ ప్రతిపాదన చర్చకు వచ్చింది. కాని ఈ ప్రతిపాదనను ఎట్టి పరిస్థితిలోను అంగీకరించవద్దని గాంధీజీ పట్టుపట్టాడు. ముస్లిమ్ మెజారిటీ ప్రాంతాలకు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాలనే ఆలోచన దేశవిభజనకు నాంది అని గాంధీజీ భయము. గాంధీజీ మాటను కాంగ్రెసు త్రోసిపుచ్చిన కొద్ది ఘటనలలో ఇది ఒకటి. కాబినెట్ మిషన్ ప్రతిపాదనను నిరాకరిస్తే అధికారం క్రమంగా ముస్లిమ్ లీగ్ చేతుల్లోకి జారుతుందని నెహ్రూ, సర్దార్ పటేల్ అభిప్రాయపడ్డారు. 1946-47 సమయంలో 5000 మంది హింసకు ఆహుతి అయ్యారు. హిందువులు, ముస్లిములు, సిక్కులు, క్రైస్తవులు ఇరుగు పొరుగులుగా ఉన్న దేశాన్ని మతప్రాతిపదికన విభజింపడాన్ని గాంధీ తీవ్రంగా వ్యతిరేకించాడు. అలాంటి ఆలోచన సామాజికంగానూ, నైతికంగానూ, ఆధ్యాత్మికంగానూ కూడా గాంధీ తత్వానికి పెనుదెబ్బ. కాని ముస్లిమ్ లీగ్ నాయకులైన ముహమ్మద్ అలీ జిన్నాకి పశ్చిమ పంజాబు, సింధ్, బలూచిస్తాన్, తూర్పు బెంగాల్లో మంచి ప్రజాదరణ ఉంది. కావాలంటే జిన్నాను ప్రధానమంత్రిగా చేసైనా దేశాన్ని ఐక్యంగా నిలపాలని గాంధీ ప్రగాఢ వాంఛ. కాని జిన్నా - "దేశ విభజనో, అంతర్గత యుద్ధమో తేల్చుకోండి" - అని హెచ్చరించాడు. చివరకు హిందూ - ముస్లిం కలహాలు ఆపాలంటే దేశవిభజన కంటే గత్యంతరము లేదని తక్కిన కాంగ్రెసు నాయకత్వము అంగీకరించింది. అయితే గాంధీ పట్ల ప్రజలకూ పార్టీ సభ్యులకూ ఉన్న ఆదరణ దృష్ట్యా గాంధీ సమ్మతించకపోతే ఏ నిర్ణయమూ తీసుకొనే అవకాశం లేదు. అంతర్గత యుద్ధాన్ని ఆపడానికి వేరే మార్గం లేదని గాంధీని ఒప్పించడానికి పటేల్ శతవిధాల ప్రయత్నించాడు. చివరకు హతాశుడైన గాంధీ ఒప్పుకొనక తప్పలేదు. కాని అతను పూర్తిగా కృంగిపోయాడు. 1947 ఆగస్టు 15న దేశమంతా సంబరాలు జరుపుకొంటూ ఉండగా దేశవిభజన వల్ల విషణ్ణుడైన గాంధీమాత్రము కలకత్తాలో ఒక హరిజనవాడను శుభ్రముచేస్తూ గడిపాడు. అతను కలలన్నీ కూలిపోయిన సమయంలో హిందూ ముస్లిమ్ మత విద్వేషాలు పెచ్చరిల్లి అతనును మరింత శోకానికి గురిచేశాయి.

చివరి రోజులు

స్వాతంత్ర్యానంతరం గాంధీ ప్రయత్నాలు హిందూ-ముస్లిం విద్వేషాలను నివారించడానికీ, ఆత్మశోధనకూ పరిమితమయ్యాయి. ప్రభుత్వం పరిస్థితిని అదుపు చేయలేని అసహాయ స్థితిలో పడింది. మొత్తం పోలీసు బలగాలు దేశ పశ్చిమప్రాంతానికి పంపబడ్డాయి. తూర్పు ప్రాంతంలో కల్లోలాలను అదుపు చేసే భారం గాంధీ పై పడింది. దేశవిభజనతో ముఖ్యంగా పంజాబు, బెంగాలు లలో పెద్దఎత్తున సంభవించిన వలసలవల్ల మత కలహాలు, మారణకాండలు ప్రజ్వరిల్లాయి. 1947లో కాశ్మీరు విషయమై భారత్ - పాకిస్తాన్ యుద్ధం తరువాత ఇంటా, బయటా పరిస్థితి మరింత క్షీణించింది. ముస్లిములందరినీ పాకిస్తాను పంపాలనీ, కలసి బ్రతకడం అసాధ్యమనీ వాదనలు నాయకుల స్థాయిలోనే వినిపించసాగాయి. ఈ పరిస్థితి గాంధీకి పిడుగుదెబ్బ వంటిది. దీనికి తోడు విభజన ఒప్పందం ప్రకారము పాకిస్తానుకు ఇవ్వవలసిని 55 కోట్లు రూపాయలను ఇవ్వడానికి భారత్ నిరాకరించింది. ఆ డబ్బు భారతదేశంపై యుద్ధానికి వాడబడుతుందని పటేల్ వంటి నాయకుల అభిప్రాయం. కాని అలా కాకుంటే పాకిస్తాన్ మరింత ఆందోళన చెందుతుందనీ, దేశాలమధ్య విరోధాలు ప్రబలి మతవిద్వేషాలు సరిహద్దులు దాటుతాయనీ, అంతర్యుద్ధానికి దారితీస్తుందనీ గాంధీ అభిప్రాయం. ఈ విషయమై అతను ఢిల్లీలో తన చివరి ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాడు. అతను డిమాండ్లు రెండు - (1) మత హింస ఆగాలి (2) పాకిస్తానుకు 55 కోట్ల రూపాయలు ఇవ్వాలి. - ఎవరెంతగా ప్రాధేయపడినా అతను తన దీక్ష మానలేదు. చివరకు ప్రభుత్వం దిగివచ్చి పాకిస్తానుకు డబ్బు ఇవ్వడానికి అంగీకరించింది. హిందూ, ముస్లిమ్, సిక్కు వర్గాల నాయకులు సఖ్యంగా ఉండటానికి కట్టుబడి ఉన్నామని అతనువద్ద ప్రమాణం చేశారు. అప్పుడే అతను నిరాహార దీక్ష విరమించాడు. కాని ఈ మొత్తం వ్యవహారంలో గాంధీ పట్ల మతోన్మాదుల ద్వేషం బలపడింది. అతను పాకిస్తానుకూ, ముస్లిములకూ వత్తాసు పలుకుతున్నాడని హిందూమతంలోని తీవ్రవాదులూ, హిందువులకోసం ముస్లిము జాతీయతను బలిపెడుతున్నాడని ముస్లిములలోని తీవ్రవాదులూ ఉడికిపోయారు.

తనమీద హత్యాప్రయత్నం చేసినవారి గురించి గాంధీ

1948 జనవరి 30 న గాడ్సే వారి బృందం గాంధీని హత్యచేయటానికి విఫల ప్రయత్నం చేసారు. అందులో వారి అనుచరుడు మదన్ లాల్ అరెస్టయినాడు. ఈ విషయం గాంధీకి తెలిసిన మీదట, మదన్ లాల్ ను ధైర్యం గల కుర్రాడని మెచ్చుకున్నాడట. అతను మాటలలోనే అతను ప్రతిస్పందన- "పిల్లలు!! వీళ్ళకి ఇప్పుడు అర్థం కాదు. నేను పోయాక గుర్తుకు తెచ్చుకుంటారు, ఆ ముసలాడు సరిగానే చెప్పాడనీ."

మరణం

రాజ్ ఘాట్

గాంధీ హత్య



# అంతర్జాలం: భావస్వేచ్ఛలో అంతర్భాగం



ఏ దేశానికైనా, ఆ దేశ రాజ్యాంగం ఆత్మవంటిదని అభిప్రాయపడ్డారు మన రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్. ప్రతి రాజ్యాంగ స్వరూపం మొత్తం దాని ఉపోద్ఘాతంలో కనపడుతుంది. భారతదేశ రాజ్యాంగం కేవలం దేశపౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటమే కాక, ప్రభుత్వం ప్రజల అభ్యు న్నతి కోసం చేసే విధి విధానాలను కాపాడటంలో కూడా కీలక మైన పాత్ర పోషిస్తోంది.రాజ్యాంగ ముసాయిదా కమిటీ సమా వేశంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో భావస్వేచ్ఛకు, అభిప్రాయ వ్యక్తీకరణకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు.కరోనా వ్యాధి వల్ల సమాజంలో ఏర్పడిన పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఒక్కరికి అంతర్జాలం అందుబాటులోకి తీసుకురావడం అనేది ఒక ముఖ్యమైన మానవ హక్కుగా అవతరించింది.అంతర్జాల సదుపాయం అనేది భావస్వేచ్ఛలో అంతర్భాగం. అంతర్జాలం అందుబాటులోకి రావడంవల్ల మన అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల ద్వారా అందరికీ తెలియపరచడానికి అవకాశం ఉంటుంది. కరోనా వల్ల ఈ సంవత్సరంలో విద్యావిధానం మొత్తానికి ఆన్లైన్ వేదికలు వెన్నుదన్నుగా నిలిచాయి. ప్రస్తుత తరుణంలో మానవ మనుగడకు నీరు, నిప్పు, విద్యుత్ ఎంత అవసరమో అంతర్జాలం కూడా అంతే అవసరం.

అంతర్జాలం లేకుండా ఈ రోజున మన జీవన లక్ష్యాలను చేరుకోవడం అంత సులభం కాదు. 2016 ఐక్య రాజ్యసమితి సాధారణ సమావేశంలో మానవ హక్కుల సమితి, అంతర్జాల సదుపాయం అనేది నేడు అత్యంత ముఖ్యమైనమానవ హక్కుగా అభివర్ణించింది. 2012 ఆగస్టులో అంతర్జాల సమాఖ్య నిర్వహించిన ఒక సర్వేలో పదివేల మంది పాల్గొనగా, 20 దేశాల నుండి వాళ్లల్లో 83 శాతంమంది అంతర్జాల సదుపాయాన్ని ప్రాథమిక మానవ హక్కుగా చట్టబద్ధం చేయాలని అభిప్రాయపడ్డారు.

సమాజంలో ఓ గౌరవ ప్రదమైన జీవనం సాగించాలంటే ప్రాథమిక హక్కులు తప్పనిసరి. సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలు, అంతరాలు, పేదరికం వంటి అనేక సమస్యలు రూపుమాపడానికి ప్రాథమిక హక్కుల వల్లే సాధ్యం.

రాజ్యాంగంలోని మూడవ భాగంలో ప్రాథమిక హక్కు పొందుపరచడం జరిగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వహక్కు, భావస్వేచ్ఛ, జీవించే హక్కు, దోపిడీ నుండి విముక్తి, మత స్వేచ్ఛ ఉద్యోగం సంపాదించే హక్కు వంటి అనేక ప్రాథమిక హక్కులు పౌరులకు మన రాజ్యాంగంకల్పిస్తోంది. కరోనా వల్ల ఏర్పడ్డ విపత్కర పరిస్థితుల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యింది. లక్షలాది ఉద్యోగాలు ఆవిరైపోవడంతో యువత రోడ్లపైపడ్డారు. తమ భవిష్యత్తు ఎలా ఉండబోతోందని యువతలో ఆందోళన, భయం మరింత పెరిగిపోతోంది. ఈ విపత్కర పరిస్థితుల వల్ల మార్కెట్లోని వ్యాపారాలు 50 శాతం అంతర్జాల పరమైపోయాయి. వ్యాపార, వాణిజ్యవర్గాలు కార్పొరేట్ సంస్థలు తమ కార్యకలాపాలన్నింటినీ ఆన్లైన్లో నిర్వహించడానికి ఇప్పటికే అలవాటుపడ్డాయి. ఆన్లైన్లో సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తూ తమ పనులను ముందుకు తీసుకువెళు _న్నాయి.అంతర్జాలంలో ఇప్పటికే ఎక్కువ శాతం ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. రోజువారి కార్యకలాపాలు

విద్యావిధానం మారకపోవడం, ఉపాధికి మార్గం చూపకపోవడం,విదేశీయుల దండయాత్రవలన పరిపాలనా పగ్గాలు పరాయి పాలకుల చేతుల్లో ఉండటం వలన మన విద్యావిధానం, విదేశీ పాలకుల చేతుల్లోకి పోయింది.బ్రిటిషువారు భారత దేశాన్ని వదిలివెళ్లిన తర్వాత కూడా భారతదేశం సరైన విద్యావ్యవస్థను రూపొందించుకోలేకపోయింది.

ఆడపాదడపా విద్యావిధానంలో మార్పులు జరిగినా పెద్దగా ఫలితం చేకూరలేదు. మెకాలే విద్యావిధానమే నేటికీ కొనసాగుతున్నది. కాలక్రమంలో విద్యలన్నీ అందరికీ అందుబాటులోకి వచ్చాయి. ఆధునిక యుగంలో శాస్త్ర సాంకేతిక విప్లవం వెల్లివిరిసింది. ఆంగ్లభాష అంతర్జాతీయ భాషగా అవతరించింది. ఆంగ్లభాషను బ్రిటిషువారు ఇండియాలో ప్రవేశ పెట్టడానికి కారణం భారతదేశంలో తమ పరిపాలనలో ఇండియన్ల అవసరం ఉందికనుక.

బ్రిటిషువారి కాలంలో భారత్‌లో కేవలం10 శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది.తమ పరిపాలనలో సహకరించ డానికి భారతీయులకు ఆంగ్ల విద్యఅవసరం.ఆ క్రమంలోనే భారత్ లో ఆంగ్ల విద్యకు బీజంపడింది. ఏది ఏమైనప్పటికీ ఆంగ్ల విద్యా వ్యాప్తి వలన భారతదేశానికి మేలే జరిగింది. నేటి ఆధునిక కాలంలో భారతదేశం అభివృద్ధి పథంలో సాగాలన్నా, మానవ వనరులు సక్రమ పద్ధతిలోవినియోగపడాలి.

యువత దేశానికి ఆలంబన కావాలి.చదువ్లులు ప్రశాంతమైన వాతావరణంలోసాగాలి. ఒత్తిడిలేని చదువ్లలే మానసిక పరిపక్వతకు దారితీస్తాయి. ఒకప్పటి చదువ్లలు క్రమశిక్షణతో, నైపుణ్యంతో విలువలతో వికసించేవి. ఇప్పటిలా కాకుండా అప్పటి విద్యార్థుల్లో ప్రతీ అంశంలో అవగా హన ఉండేది.అన్ని విషయాల్లో నిష్ణాతులుగా ఉండేవారు. బాల్య దశ నుండే తల్లిదండ్రులపట్ల పెద్దలపట్ల ఎలా మెలగాలో నేర్పించే వారు.గురువులపట్ల భక్తి ప్రపత్తులు మెండుగా ఉండేవి.

విద్యావకా శాలు అరకొరగా ఉండే నాటి రోజుల్లో ఉద్యోగావకాశాలు కూడా అంతంతమాత్రంగానే ఉండేవి. అయితే ప్రతీ ఒక్కరూ విద్యను విజ్ఞాన సాధనంగా ఎంచుకుని ఎవరి కులవృత్తుల్లో వారు స్థిరపడి హాయిగా జీవించేవారు. నాటి సమాజంలో పెద్దరికం కూడా సజావుగానే ఉండేది. న్యాయన్యాయాలు, సత్యాసత్యాలు పెద్దల తీర్పుల ద్వారా బహిర్గతమయ్యేవి.

న్యాయస్థానాలతో పనిలేకుండా కేవలం రచ్చబండపై నిజాయితీ గల తీర్పులు వెలువడేవి. నాటి తరం పెద్దల సత్ప్రవర్తన, హుందాతనం,నాటి చదువులు ప్రసాదిం చిన విలువలు అలాంటివి.అయితే ఇప్పటి చదువ్లలు నేతిబీరకాయ చందంగా తయారైనాయి.

చదువుల్లో నాణ్యత క్షీణించింది. నైతిక విలువలు నేర్పే చదువ్లలు కనుమరుగైనాయి. తత్ఫలితంగానే నేటి సమాజం మేడి పండులా తయారైంది. కుట్రలు, కుయుక్తులతో కూడిన శకుని వ్యూహాలు పదునెక్కాయి. తేనె పూసిన కత్తుల్లా మాయమాటలతో సమాజాన్ని మభ్యపెడుతున్నారు.

**కడుపులో కత్తులు పెట్టుకుని బయట కౌగిలింతల నటనతో కృత్రిమంగా జీవిస్తున్నారు.కూటి కోసం కోటివిద్యలు అన్న నానుడి రూపాం తరం చెంది భుక్తికోసమే భజన అన్నట్టుగా తయారైనది. పెంప కాలు సరిగా లేవ్వు. చదువుల్లో విలువలులేవ్లు.దీని కంతటికి కారణం నేటి విద్యావిధానం. బతుకు తెరువుకే కాని సక్రమంగా బతక డానికి నేటి చదువులు దారిచూపడం లేదు.వంచనతో బతికేందుకే దారులు అధికంగా ఉన్నాయి.**

**అందుకే విద్యావ్యవస్థలో మార్పు లు రావాలి. క్రమశిక్షణకు, నైతిక విలువలకు నేటి పాఠ్యాంశాల్లో చోటివ్వాలి. జంతుప్రవృత్తిలోకి జారిపోతున్న మానవ సమాజాన్ని కాపాడాలంటే భావిపౌరులను సన్మార్గంలో పయనింపచేయాలి. విద్యావిధానంలో సామాజికపరమైన అంశాలకుప్రాధాన్యతనివ్వాలి. ఎలా బతకాలో దారిచూపించాలి. బాధ్యతాయుతమైన పౌరులుగా తయారు చేయాలి.**

**కస్తూరీ రంగన్ సిఫార్సుల మేరకు భారత జాతీయ విద్యావిధానంలో కేంద్రప్రభుత్వం మార్పులు తీసుకు రావడం ముదావహం.**

**మాతృభాషలకు ప్రోత్సాహం, నైపుణ్యాలను పెంపొందించడం,ప్రభుత్వ విద్యను,ప్రైవేట్‌విద్యకు ధీటుగా తీర్చిదిద్దడం, లింగ వివక్షత లేని విద్యావకాశాలను అందరికీ సమానంగా అందించడం,విలువైన విద్యాబోధన, ఉపాధ్యాయ కోర్సుల్లో భారీ మార్పులు చేయడం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 (ఎన్. ఇ.సి)ప్రధాన లక్ష్యం.1**

**0+2 విద్యావ్యవస్థను 5+3+3+4గా మార్చడం వంటి సంస్కరణలు మన విద్యా వ్యవస్థలో సవ్యమైన మార్పులు తీసుకురావాలని ఆశించడంలో అతిశయోక్తిలేదు.**

**భారత జాతీయ విద్యా విధానంలో జరిగిన మార్పులు ఆమోదయోగ్యమైనవి. ఆచరణలో ఎంతవరకు సఫలీకృతమవ్లతాయో కొంతకాలం వేచిచూడక తప్పదు.**



1948 జనవరి 30 న గాడ్సే వారి బృందం గాంధీని హత్యచేయటానికి విఫల ప్రయత్నం చేసారు. అందులో వారి అనుచరుడు మదన్ లాల్ అరెస్టయినాడు. ఈ విషయం గాంధీకి తెలిసిన మీదట, మదన్ లాల్ ను ధైర్యం గల కుర్రాడని మెచ్చుకున్నాడట. అతను మాటలలోనే అతను ప్రతిస్పందన– "పిల్లలు!! వీళ్ళకి ఇప్పుడు అర్థం కాదు. నేను పోయాక గుర్తుకు తెచ్చుకుంటారు, ఆ ముసలాడు సరిగానే చెప్పాడనీ."

మరణం

రాజ్ ఘాట్

గాంధీ హత్య

1948 జనవరి 30వ తారీఖున ఢిల్లీలో బిర్లా నివాసంవద్ద ప్రార్థన సమావేశానికి వెళ్తుండగా అతనును నాథూరామ్ గాడ్సే కాల్చి చంపాడు. నేలకొరుగుతూ గాంధీ "హే రామ్" అన్నాడని చెబుతారు. 1944 నుంచి 1948 వరకూ మహాత్మా గాంధీకి ఆంతరంగిక కార్యదర్శిగా పనిచేసిన వెంకిట కల్యాణం అతను హత్య జరిగినప్పుడు పక్కనే ఉన్నారు. అతను మాటల ప్రకారం"1948 జనవరి 30వ తేదీ సాయంత్రం 5:17 గంటలకు మహాత్మాగాంధీ ఢిల్లీలోని బిర్లాహౌస్‌లో ప్రార్థనా సమావేశాన్ని ముగించి బయటకు వస్తున్నప్పుడు నాథూరాంగాడ్సే అతనుకు ఎదురుగా వచ్చారు. అప్పుడు గాంధీ పక్కనే ఉన్న సహచరి అఛాఛటోపాధ్యాయ గాడ్సేను పక్కకు నెట్టివేస్తూ ఆలస్యమైంది పక్కకు జరగండి అంటూ తోస్తూనే ఉంది. కానీ గాడ్సే పాయింట్ 380 ఏసీపీ, 606824 సీరియల్ నెంబర్ కలిగిన బెరెట్టా ఎం 1934 అనే మోడల్ సెమి–ఆటోమెటిక్ పిస్టల్‌తో గాంధీ ఛాతిలోకి మూడుసార్లు కాల్చారు. దీంతో బాపూజీ అక్కడికక్కడే కుప్పకూలారు. కానీ ఆ సమయంలో బాపు 'హేరాం' అని ఉచ్ఛరించలేదు.ǁ3Rǁ4R గాంధీపై కాల్పులు జరిపిన గాడ్సే అనంతరం తనంతట తానే పోలీస్ అని కేక వేసి లొంగిపోయారు." గాంధీ అనుచరుల్లో ముఖ్యులైన శ్రీనందలాల్ మెహతా మాత్రం తాను ఇచ్చిన ఎఫ్ఐఆర్‌లో గాంధీ హేరాం అంటూ నేలకొరిగారనే సమాచారాన్ని ఇచ్చారు. గాడ్సే కాల్చిన ఒక బుల్లెట్ గాంధీ ఛాతిలోకి దూసుకొని పోగా మిగిలిన రెండు బుల్లెట్లు పొట్ట నుంచి దూసుకెళ్లాయి.

ఢిల్లీ రాజఘాట్ లో అతని సమాధి , స్మారక స్థలమైన రాజ్ ఘాట్ వద్ద ఈ మంత్రమే చెక్కి ఉన్నది. మహాత్ముని మరణాన్ని ప్రకటిస్తూ జవహర్ లాల్ నెహ్రూ రేడియోలో అన్న మాటలు: "మిత్రులారా, మన జీవితాల్లో వెలుగు అంతరించి, చీకటి అలుముకొన్నది. ఏమి చెప్పటానికీ నాకు మాటలు కరవయ్యాయి. మన జాతిపిత బాపూ ఎప్పటిలాగా మన కంటికి కన్పించడు. మనను ఓదార్చి, దారి చూపే పెద్దదిక్కు మనకు లేకుండా పోయాడు. నాకూ, కోట్లాది దేశప్రజలకూ ఇది తీరని శోకము".

గాంధీ గురించి గాడ్సే

గాంధీని హత్యచేసిన నాథూరామ్ గాడ్సే

గాంధీ హత్యోదంతం టైమ్స్ ఆఫ్ ఇండియాలో

గాడ్సేకు హత్యలో తోడ్పడిన నారాయణ ఆప్టే

గాంధీ భౌతికకాయం

"గాంధీని నిలదీయటానికి ఎటువంటి చట్టపరమయిన అవకాశం లేదు. అతనికి సహజ మరణం పొందే అవకాశం ఇవ్వకూడదు అని నాకు అనిపించింది."అని గాడ్సే చెప్పాడు.ǁఆధారం చూపాలిR

గాంధీని తనెలా చంపాడో–గాడ్సేమాటలలో

"పిస్టల్ నా కుడి అరచేతిలో ఇముడ్చుకొని, రెండు చేతులూ ముకుళించి 'నమస్తే' అన్నాను. నా ఎడమ చేతితో అడ్డంగా ఉన్న ఒక అమ్మాయిని పక్కకు తోసేసాను. ఆ తరువాత కాల్పులు జరిగాయి, తుపాకీ దానంతటే పేలిందనిపించింది. నేను రెండు సార్లు కాల్చానా, మూడు సార్లు కాల్చానా అన్నది నాకెప్పటికీ తెలియని విషయం. గాంధీ గుండు దెబ్బ తగలగానే హే రామ్ అని కిందపడిపోయ్యాడు.ǁ5R నేను తుపాకీని పైకెత్తి గట్టిగాపట్టుకొని నిలుచుని 'పోలీస్! పోలీస్!' అని అరవటం మొదలు పెట్టాను. నాకు కావలిసింది అందరూ, నేను ఈ పని ముందుగావేసుకొన్న పథకం ప్రకారం కావాలని చేసానని అనుకోవాలి, అంతేకాని, ఏదో క్షణికావేశంలో చేశాననుకోకూడదు. అక్కడనుంచి తప్పించుకుని పారిపోవటానికి పయత్నించాననిగానీ, తుపాకీ వదిలించుకొవలని అనుకుంటున్నానని గాని ఎవరూ అనుకోకూడదు. తుపాకీతోసహా పట్టుబడటమే నా అభిమతం. కానీ దాదాపు ఒక అర నిమిషందాకా, ఎవరూ కదలలేదు".

నాథూరామ్ గాడ్సే హత్యా స్థలంనుండి పారిపోయే ప్రయత్నం ఏమీ చెయ్యలేదు, అతన్ని నిర్బంధించి తుగ్లక్ రోడ్ పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళారు. అక్కడ ఉపపోలీస్ సూపరింటిండెంట్ సర్దార్ జస్వంత్ సింగ్ మొదటి సమాచార నివేదిక (ఈతితీబబి ఎనిటనీతీఎజీబితినీని ఖీవజూనీతీబి) తయారు చేసాడు. న్యాయ స్థానాలలో తగిన విచారణ అనంతరం నాథూరామ్ గాడ్సేను అతనికి హత్యలో సహకరించిన నారాయణ ఆప్టేలను 1949 నవంబరు 15న ఉరి తీసారు.

విలువలు,పద్ధతులు

స్ఫూర్తి

చరిత్రకారుడు ఆర్.బి.క్రీబ్ ప్రకారం మహాత్మా గాంధీ యొక్క ఆలోచనా విధానం కాలంతో పాటు పరిపక్వత చెందినది. లండనులో చదువుకునే సమయంలో నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం అలవర్చుకున్నాడు. భారతదేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందటంతో దక్షిణాఫ్రికా వెళ్లిన గాంధీ అక్కడ పాతికేళ్ళ పాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్థంచేసుకున్నాడు. మహాత్మా గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగాడు, జీవితాంతం అనేక మతపరమైన సంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందాడు. గాంధీ తల్లికి జైను లతో ఉన్న పరిచయాల వలన జైనమత ఆలోచనలైన కరుణ, శాకాహారం, ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ,

చరిత్రకారుడు ఆర్.బి.క్రీబ్ ప్రకారం మహాత్మా గాంధీ యొక్క ఆలోచనా విధానం కాలంతో పాటు పరిపక్వత చెందినది. లండనులో చదువుకునే సమయంలో నిజాయితీ, నిగ్రహం, పవిత్రత, శాకాహారం అలవర్చుకున్నాడు. భారతదేశం తిరిగి వచ్చాక న్యాయవాదిగా పనిలో వైఫల్యం పొందటంతో దక్షిణాఫ్రికా వెళ్లిన గాంధీ అక్కడ పాతికేళ్ళ పాటు వివిధ భారతీయేతర సంస్కృతుల ఆలోచనలను అర్ధంచేసుకున్నాడు. మహాత్మా గాంధీ పరిశీలనాత్మక మత వాతావరణంలో పెరిగాడు, జీవితాంతం అనేక మతపరమైన సంప్రదాయాల నుంచి స్ఫూర్తి పొందాడు. గాంధీ తల్లికి జైను లతో ఉన్న పరిచయాల వలన జైనమత ఆలోచనలైన కరుణ, శాకాహారం, ఉపవాసం, స్వీయ క్రమశిక్షణ, ప్రతిజ్ఞ యొక్క ప్రాముఖ్యత విలువల ప్రభావం గాంధీ పై పడినది. ప్రారంభ దశలో ఉన్న జైనమత ప్రభావం తరువాతికాలంలో గాంధీ యొక్క అన్ని ఆలోచనలకు మూలంగా నిలిచాయి.

టాల్ స్టాయ్

దక్షిణాఫ్రికా లోని టాల్ స్టాయ్ ఫార్మ్ లో గాంధీ, అనుచరులు, 1910

1908లో టాల్ స్టాయ్ రాసిన ఉత్తరంలో భారతదేశానికి స్వాతంత్ర్య ప్రేమ, గుణాత్మక నిరోధకము అనే ఆయుధాలలో సాదించవచ్చని పేర్కొన్నారు. 1909లో గాంధీ ఈ ఉత్తరం యొక్క గుజరాతి అనువాదం పత్రికలో ప్రచురించడానికి అనుమతి కోరుతూ టాల్ స్టాయ్ కి జాబు వ్రాశారు. ఈ విధంగా మొదలైన వీరి ఉత్తర ప్రత్యుతర సంభాషణ 1910లో టాల్ స్టాయ్ మరణించేవరకు కొనసాగింది. ఈ ఉత్తరాలలో ఆచరణాత్మక అహింసా విధానాల గురుంచి చర్చించారు. మహాత్మా గాంధీ స్వయంగా టాల్స్టాయ్ యొక్క శిష్యుడిగా పరిగణించుకొనేవారు. ఇద్దరు సామ్రాజ్యవాదం, హింసా విధానాలను వ్యతిరేకించారు. కానీ ఇరువురు రాజకీయ వ్యూహాలపై తీవ్రంగా విభేదించారు. మహాత్మా గాంధీ, హెర్మన్ కాలెన్ బాక్ టాల్స్టాయ్ ఫార్మ్ లో శిష్యులకు క్రమపద్ధతిలో అహింస తత్వశాస్త్రం పై శిక్షణ కొనసాగించారు.

సత్యాగ్రహం

'దేవుడు సత్యం. ఈ సత్యాన్ని చేరుకునేమార్గం అహింస."?సబర్మతి ఆశ్రమం 1927 మార్చి 13

మహాత్మా గాంధీ తన జీవితాన్ని సత్యశోధనకి అంకితం చేశారు. తను చేసిన తప్పులనుంచి నేర్చుకోవటం, అయన సత్యంతో చేసిన ప్రయోగాలు సత్యశోధనకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. గాంధీ గారి ఆత్మకథ పేరు "సత్యశోధన" (ఆంగ్లంలో ఎష్ట్రవ వాబినీతీఎ నీట ఓఎ ఇలీజూవతీతిఎవనిబిబ లితిబిష్ట్ర ఎతీబీబిష్ట్ర).ఖ6ఠ బ్రూస్ వాట్సన్ ప్రకారం గాంధీజీ గారి సత్యాగ్రహానికి మూలాలు వైదిక ఆదర్శాలైన ఆత్మ సాక్ష్యాత్కారం, బౌద్ధ, జైన విలువలైన అహింస, శాకాహారం, విశ్వవ్యాప్తమైన ప్రేమ. అలాగే క్రిస్టియన్-ముస్లిం విలువలైన సమానత్వం, విశ్వసోధరభావం, ఒక చెంపపై కొడితే మరొక చెంప చూపెట్టడం కూడా సత్యాగ్రహానికి మూలాలు.ఖ7ఠ వ్యక్తి యొక్క అతి ముఖ్యమైన పోరాటం తన సొంత భయాలు, అభద్రతాభావాలను అధిగమించడంగా మహాత్మా గాంధీ పేర్కొన్నారు. గాంధీజీ తన విలువల సారంశాన్ని మొదట "దేవుడు సత్యం"గా పేర్కొన్నప్పటికి, తరువాత "సత్యమే దేవుడు" తన తత్వంగా పేర్కొన్నారు.

సత్యాగ్రహం యొక్క ముఖ్యఉద్దేశం సమాజంలోని వైరుధ్యాలు తొలగించటానికి వైరుధ్యం కలిగించేవారికి హాని చేయకుండా వారిలో మార్పు తేవటం ద్వారా వారి నైతికస్తాయిని పెంచడం. సత్యాగ్రహాన్ని మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ తన ప్రసిద్ధ ప్రసంగం"నాకు ఒక కలవుంది(ఆంగ్లం :ఎ ఊజీలవ జీ ఆతీవజీఎ)"లో "ఆత్మ శక్తి"గా పేర్కొన్నారు. సామాన్యునికి సత్యాగ్రహం భుజబలం కన్నా గొప్ప నైతిక శక్తిని ఇస్తుంది. సత్యాగ్రహానికి "సార్వత్రిక శక్తి"గా కూడా వర్ణించవచ్చు. సత్యాగ్రహానికి అందరు సమానమే, బంధువులు , అపరిచితులు, యువకులు , వయసులో పెద్దవారు, స్త్రీ పురుషులు, స్నేహితులు , శత్రువులు మధ్య అందరు సత్యాగ్హానికి సమానమే."

గాంధీజీ ఇలా రాశారు "అసహనం, ఆటవికత, ఒత్తిడి ఉండకుడదు. నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తి తీసుకురావటానికి అసహనం పనికిరాదు. అసహనం కార్యాచరణ లో వ్యక్తి నమ్మకాన్ని ఒమ్ముచేస్తుంది."ఖ10ఠ "దురావస్త చట్టం (ఆంగ్లం: శ్రీజీలి నీట బబీటటవతీతినిణ)" అనే సిద్ధాంతం ప్రకారం ఓర్పుతొ కూడిన బాధ, బాధకు అంతం. అంతంలో వ్యక్తి లేదా సమాజం పురోగతిని సాధిస్తుంది. సత్యాగ్రహం ఆయుధంగా పోరాడిన శాసనోల్లంఘన, సహాయ నిరాకరణ ఉద్యమాలు ఈ సిద్ధాంతం పై నడుపబడినాయి. సత్యాగ్రహంలో సహాయ నిరాకరణ అనగా సత్యం, న్యాయంతో ప్రత్యర్థి సహకారం సాధించటం.ఖ11ఠ

అహింస

డార్వెన్, లంకషైర్ టెక్స్టైల్ కార్మికులతో గాంధీజీ, 1931 సెప్టెంబరు 26.

అహింసను కనిపెట్టినది గాంధీజీ కాదుగాని, అహింసను భారీస్థాయిలో రాజకీయాలలో మొదట ఉపయోగించిన వ్యక్తి గాంధీజీఖ12ఠ. అహింస సిద్ధాంతం భారతీయ అధ్యాత్మిక ఆలోచనా విధానంలోను, హిందు, బౌద్ధ, జైన, యూదు, క్రైస్తవ మతాలలో పలుమార్లు పేర్కొనబడింది. గాంధిజి తన విలువలను, జీవన విధానాన్ని తన ఆత్మకథలో వివరించారు. అహింసను ఆచరించాలంటే గొప్ప నమ్మకం, ధైర్యం కావాలని అయితే ఈవి అందరిలో లేవని గ్రహించారు. అందుకే అహింస అందరికి పాటించటం కష్టం అని, ముఖ్యంగా పిరికితనాన్ని కప్పివుంచటానికి వాడరాదు అని, ఒకవేళ పిరికితనం, హింస రెండింటిలో ఒకటి ఎన్నుకోవలసినప్పుడు తను హింసను ఎన్నుకోవలసిందిగా సలహా ఇస్తానన్నారు.

హింసా విధానాల ద్వారా స్వాతంత్ర్యం కోసం చేసిన వారి ప్రయత్నాలను నిరసించడంతో గాంధీజీ వారి కోపానికిగురయ్యారు. ముఖ్యంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్



# నైపుణ్యమనే హలంతో చదువుల సేద్యం సాగాలి



నాటి సమాజంలో పెద్దరికం కూడా సజావుగానే ఉండేది. న్యాయన్యాయాలు, సత్యాసత్యాలు పెద్దల తీర్పుల ద్వారా బహిర్గతమయ్యేవి. న్యాయస్థానాలతో పనిలేకుండా కేవలం రచ్చబండపై నిజాయితీ గల తీర్పులు వెలువడేవి. నాటితరం పెద్దల సత్ప్రవర్తన, హుందాతనం నాటి చదువులు ప్రసాదించిన విలువలు అలాంటివి. అయితే ఇప్పటి చదువులు నేతిబీరకాయ చందంగా తయారైంది. చదువుల్లో నాణ్యత క్షీణించింది. నైతిక విలువలు నేర్పే చదువులు కనుమరుగైనాయి. తత్ఫలితంగానే నేటి సమాజం మేడి పండులా తయారైనది.

భారతదేశంలో 'విద్యావ్యవస్థ ప్రాచీనకాలం నుండే వ్యాప్తి లో ఉన్నది. నాగరికతకు నెలవైన భారతదేశంలో పూర్వకాలంలోనే గురుకులాల పేరిట విద్యావ్యవస్థ మనుగడలో ఉంది. అయితే నాటి కాలంలో విద్య అందరికీ అందుబాటులో ఉండేదికాదు. కఠోరమైన నియమాలతో క్రమశిక్షణతో సాగిన ప్రాచీన విద్య నైతిక విలువల బోధనకు అగ్రతాంబులమిచ్చేది.

వినయం, వివేకం, పెద్దల పట్ల గురువ్ఞల పట్ల గౌరవభావం నాటి విద్యావ్యవస్థ అందించేది. న్యాయం, ధర్మం, నీతి ఆధా రంగా సాగిన నాటి విద్యలన్నీ సంస్కృతంలో బోధించబడేవి. సంస్కృత భాష ప్రపంచంలోనే అతి పురాతనమైనది. ప్రాచీన లిఖితభాషల్లో సంస్కృత భాషకు సముచిత స్థానం లభించింది.

ప్రపంచంలో కెల్లా అతి పురాతనమైన లిఖితభాష సుమేరియన్, ఈజిప్షియన్, లాటిన్ భాషలు,సైగలతో, శబ్దాలతో, భావవ్యక్తీకరణ చేయడం వలన కలిగే ఇబ్బందుల వలన ప్రతీ భాషకు లిపి ఉండా లని భావించడం వలనే లిఖిత భాషలు ఆవిర్భవించాయి. భాషకు అక్షరాలు తోడుకావడం వలన విజ్ఞానం వికసించింది.

ఒకరి భావా లను మరొకరు అతి సులభంగా గ్రహించగలగడం తమ అభి ప్రాయాలకు అక్షరరూపం రావడంతో ప్రపంచంలో జరిగే సంఘ టనలన్నీ తెలుసుకునే జ్ఞానం అలవడింది. మతాల ఆధారంగా సాగే విద్యావ్యవస్థ దాదాపుగా అంతరించిన విజ్ఞాన శాస్త్రరంగాలు పురోగతి సాధించాయి.

భారతదేశంలో లిఖితభాషలున్న రోజుల్లో ఆంగ్లభాష అస్థిత్వం లేదు. సుమారు 9వ శతాబ్దంవరకు ఆంగ్ల భాషకు




విడతలుగా వింత పోకడలు పోతూ పాడుతుంది.

ఈస్ట్రన్ టౌహి: పంట పొలాలలో, గుబురు పొదలలో హాయిగా దాగుని తీయగా పాటలుపాడే పక్షి టౌహి. నల్లతల, పసుపుకన్ను, ఎర్రఛాతితో కనిపించే ఈ పిట్ట పెద్ద గొంతుతో, కంపిత నాదంతో పాడే పాట, పాటలను అభిమానించే వారిని ఎంతగానో ఆకర్షిస్తుంది. విన్న కొద్దీ వినాలనిపించే పాట తీరు దానిది. ఫ్లొరిడా ప్రాంతంలో అమితంగా కనిపించే పక్షిరాజం ఇది. దీని పేరు టౌహి అయినా అక్కడి వాళ్ళు మాత్రం ముద్దుగా టౌవీ అని చూవీ అని పిలుచుకుంటారు. చాలా టౌహీలకు కళ్ళు ఎర్రగా ఉంటాయి. ఫ్లొరిడాలో కనిపించే టౌహి కళ్ళు తెల్లగా ఉంటాయి.

టఫ్టెడ్ టిట్‌మౌజ్: సామాజిక వనాలలో, పెరటి చెట్లలో కనిపిస్తూ పాటలు పాడే పొట్టి ముక్కుపిట్ట ఇది. తలపై తురాయి, బూడిద వర్ణంతో అందంగా ఉండే ఈ జాతి పిట్టలలో మగవే పాటలు పాడతాయి. ఒకటి పాడితే ఆ పరిసరాల్లో మరో పిట్ట ఉంటే అది కూడా అందుకుని పాటను కొనసాగిస్తుంది. ఇలా ఈ పిట్టలు బృందగీతాలు ఆలపిస్తుంటాయి. దారావాహిక సంగీతాన్ని అందిస్తుంటాయి. అందుకే వీటి పాటలు వినడానికి జనం చెవులు కోసుకుంటుంటారు. ఇది చేసే ధ్వనిని జాగ్రత్తగా వింటే అది పీటర్ పీటర్ అని పిలుస్తున్నట్టు ఉంటుందని అంటుంటారు.

ఇండిగో బంటింగ్: ఇది ముదురు నీలం రంగులో ఉండే అందమైన పిట్ట. దూరం నుంచి చూసే వారు మాత్రం ఈ పిట్ట నల్లగా ఉందంటారు. పారిస్ దేశంలో ఈ పిట్ట పాట మారువె?గుతుంటుంది. చాలా పెద్ద స్వరంతో, పెద్ద స్థాయిలో పాటలు పాడే పిట్ట ఇది. తూర్పు, మధ్య ప్రాచ్య దేశాలలో కనిపించేది, పాటలను వినిపించేది ఈ పిట్ట. ఈ పిట్ట పాటను అనుకరిస్తూ 'ఫైర్-ఫైర్, వేర్-వేర్, హియర్-హియర్, సీ ఇట్-సీ ఇట్' పాట పుట్టింది.

ఊడ్ త్రాష్: గోధుమ రంగు తల, చుక్కల ఛాతితో తూర్పు తీర అడవులలో గుబురు చెట్లు వేణుగానం చేస్తున్నట్టుగా పాటలు పాడే పిట్ట ఊడ్ త్రాష్. లయలు, హ్రాయలు తప్పకుండా అనేక స్థాయిలలో స్వరాన్ని విస్తరించి పెంచి పాడగల సత్తా దీని సొత్తు. గొంతును పలు రకాలుగా వణికిస్తూ ఇది పాడే పాట వినే వారిని శ్రవణానందంలో తేలియాడిస్తుంది. జాతి ఒకటే అయినా త్రాష్ పిట్టలు ఒకొక్కటి ఒక్కొక్క రకంగా పాటలు పాడి అలరిస్తాయి. ఈ విషయంలో దేని శైలి దానిదే! ఆడ పిట్టలు చిన్న చిన్న పాటలు





క్రైస్తవ మతాలలో పలుమార్లు పేర్కొనబడింది. గాంధిజి తన విలువలను, జీవన విధానాన్ని తన ఆత్మకథలో వివరించారు. అహింసను ఆచరించాలంటే గొప్ప నమ్మకం, ధైర్యం కావాలని అయితే ఈవి అందరిలో లేవని గ్రహించారు. అందుకే అహింస అందరికి పాటించటం కష్టం అని, ముఖ్యంగా పిరికితనాన్ని కప్పివుంచటానికి వాడరాదు అని, ఒకవేళ పిరికితనం, హింస రెండింటిలో ఒకటి ఎన్నుకోవలసినప్పుడు తను హింసను ఎన్నుకోవలసిందిగా సలహా ఇస్తానన్నారు.

హింసా విధానాల ద్వారా స్వాతంత్ర్యం కోసం చేసిన వారి ప్రయత్నాలను నిరసించడంతో గాంధీజీ వారి కోపానికిగురయ్యారు. ముఖ్యంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్, ఉదమ్ సింగ్ యొక్క ఉరి శిక్షలకు వ్యతిరేకంగా నిరసన చేయలేదని కొన్ని వర్గాలు నిందించాయి.[15][16]

ఈ విమర్శలకు జవాబుగా గాంధీజీ ఏమన్నారంటే "బ్రిటీషు వారితో ఆయుధాలు లేకుండా పోరాడాలి అని చెబితే ప్రజలు ఆచరించారు. కానీ ఇప్పుడు వారే హిందూ-ముస్లిం ఘర్షణలకు అహింస పనికిరాదు అని, అందుకు ప్రతి ఒక్కరు స్వీయ రక్షణ కోసం ఆయుధం చేతబట్టాలి అంటున్నారు."[17]

అంటరానితనం

అంటరానితనం పోవాలని గాంధీ పదే పదే అంటున్నా, దేవాలయలలో హరిజనులకు ప్రవేశం వుండాలన్నా తదనుగుణంగా చర్యలు చేపట్టడంలో విఫలమయ్యాడని అంబేద్కర్ విమర్శించాడు

ఉపవాసం చేస్తున్న గాంధీతో చిన్ననాటి ఇందిరాగాంధీ, 1920

యంగ్ ఇండియా వారపత్రిక, గాంధీ సంపాదకునిగా 1919 1932 మధ్య ప్రచురించారు

ప్రసిద్ధత

అవార్డులు, బిరుదులు

న్యూ బెల్గ్రేడ్, సెర్బియాలో గాంధీశిల్పం. దానిపై రాయబడిన వాక్యం "అన్ని మతములసారాంశమే అహింస".

టైమ్ పత్రిక 1930 సంవత్సరపు టైమ్ పత్రిక వ్యక్తిగా ప్రకటించింది. 1999 లో అల్బర్ట్ ఐన్ స్టీన్ తర్వాత రెండవ స్థానంలో శతాబ్ది వ్యక్తిగా గుర్తించబడ్డాడు.[19]. భారతప్రభుత్వం గాంధీ శాంతి బహమతిని ప్రముఖులైన సమాజసేవకులకు, ప్రపంచ నాయకులకు, పౌరులకు ఇస్తున్నది. విదేశీయులలో జాత్యహంకారినికి వ్యతిరేకంగా పోరాడిన నెల్సన్ మండేలాఒక ప్రముఖ గ్రహీత.లో 2011, టైమ్ పత్రిక అధిక ప్రాముఖ్యత గల 25 రాజకీయనాయకులలో ఒకరుగా పేర్కొంది.

1969 లో సోవియట్ యూనియన్ విడుదల చేసిన స్టాంప్

అహింసా పద్ధతిలో దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన మహాత్మాగాంధీకి నోబెల్ శాంతి బహుమతి ఇవ్వలేదు. ఐదుసార్లు గాంధీ ప్రతిపాదించబడ్డాడు.[21]. 1937, 1947 లో మాత్రమే గుర్తింపు చిట్టిజాబితాలో చోటు చేసుకున్నాడు. ప్రతిపాదనకు కారణాలుగా చెప్పబడిన విషయాలలో ముఖ్యమైనవి: అతను రాజకీయ నాయకుడు . అంతర్జాతీయ చట్టాల రూపకర్త . సహాయ పునరావాస కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అంతర్జాతీయ శాంతి సంస్థలతో అతనుకు ఎంతో సంబంధమూ ఉంది. అతను జాతీయవాదే కాక అంతర్జాతీయ మానవతావాది కూడా. దక్షిణాఫ్రికాలో కూడా అతను భారతీయుల కోసమే పోరాడాడు. రెండవ ప్రపంచయుద్ధం కాలంలో శాంతి బహుమతి యిస్తే, అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి అసంతృప్తి కలుగుతుందని యివ్వలేదట! 1948 లో ప్రతిపాదించబడినా గడువు తీరకముందే గాంధీ హత్యచేయబడినందున ఇవ్వలేదట. ఆయితే మరణానంతరం ఇవ్వకూడదనే నియమం లేనట్లు, స్వీడన్ దేశీయుడైన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హమర్షెల్డ్‌కు మరణానంతరం ఇచ్చినందువల్ల తెలుస్తుంది[22].



అంతర్జాతీయ చట్టాల రూపకర్త . సహాయ పునరావాస కార్యక్రమాల్లో పాల్గొన్నాడు. అంతర్జాతీయ శాంతి సంస్థలతో అతనుకు ఎంతో సంబంధమూ ఉంది. అతను జాతీయవాదే కాక అంతర్జాతీయ మానవతావాది కూడా. దక్షిణాఫ్రికాలో కూడా అతను భారతీయుల కోసమే పోరాడాడు. రెండవ ప్రపంచయుద్ధం కాలంలో శాంతి బహుమతి యిస్తే, అప్పటి బ్రిటీష్ ప్రభుత్వానికి అసంతృప్తి కలుగుతుందని యివ్వలేదట! 1948 లో ప్రతిపాదించబడినా గడువు తీరకముందే గాంధీ హత్యచేయబడినందున ఇవ్వలేదట. ఆయితే మరణానంతరం ఇవ్వకూడదనే నియమం లేనట్లు, స్వీడన్ దేశీయుడైన ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి దాగ్ హమర్షెల్డ్‌కు మరణానంతరం ఇచ్చినందువల్ల తెలుస్తుందిళి22రి.

కొన్ని సంవత్సరాల తరువాత నోబెల్ కమిటీ గాంధీకి నోబెల్ బహుమతి ఇవ్వకపోవటానికి విచారం ప్రకటించింది. బహుమతి ఇవ్వడానికి ఏకాభిప్రాయం కుదరలేదని చెప్పింది. 1989లో దలైలామా (14వ) కు శాంతి బహమతి ఇచ్చినపుడు. కమిటీ అధ్యక్షుడు, ఈ బహమతిలో కొంతభాగం గాంధీ స్మృతికి నివాళి అని పేర్కొన్నాడు.



శుభోదయం పలుకుతుంది. విజిల్ లాంటి ఈలవేస్తూ మగ రాబిన్ పాడే పాట ఎంతో హుషారునిస్తుంది. ఇది చేసే ధ్వనిని జాగ్రత్తగా వింటే మనకు చీరియో...చీరప్ చెబుతున్నట్టుగా ఉంటుంది.

స్కార్లెట్ టానేజర్: మండుటెండలో మలయ సమీరం, అందమైన వసంత గీతం టానేజర్ గీతం. ఎర్రతల, నల్ల రెక్కలు, నల్లముక్కుతో ఉండి మిట్ట మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తికెక్కి మలమల మాడ్చేస్తుంటే గొప్ప ఉపశాంతి టానేజర్ 'చికబ్రీ?' గీతి. బుర్రుపిట్ట తుర్రుమంటే ఇది పాడేటప్పుడు టుర్రు మంటుంది. విజిల్ వేసినపుడు వినిపించే కంపిత నాదం దీని పాటలో వినబడుతుంది. పాటకు పాటకు మధ్య చాలా వ్యవధి తీసుకుని ఇది పాడుతుంది. రాబిన్ పిట్ట బొంగురు గొంతుతో పాడితే ఎలా ఉంటుందో అలా ఉంటుంది దీని పాట అని విన్నవారు చెబుతుంటారు.

రోజ్ బ్రెస్టెడ్ గ్రాస్‌బీక: ఛాతి మీద ఎర్ర త్రికోణం ఆకారంలో ఉండే రోజ్‌బ్రెస్టెడ్ గ్రాస్‌బీక అందమైన పాటకు, అందమైన శరీర రంగులకు పెట్టింది పేరు. నల్లతల, తెల్లముక్కు, ఎర్రఛాతీ, తెల్లటి ఉదరంతో ఎంతో అందంగా ఉంటుంది. చాలా కొద్ది రకాల జాతులే ఇలా స్వరం, శరీరం అందంగా ఉండి కనబడతాయి. దీని పాట విన్నా రాబిన్ పాటే గుర్తుకు వస్తుంది. కాకుంటే దీని పాట మరింత అందంగా, పొందికగా ఉంటుంది. రాబిన్ పక్షే సంగీతం నేర్చుకు వచ్చి పాడుతోందా అనిపించేలా ఉంటుంది.

బాల్టీవె?ర్ ఓరియోల్: చెట్లు గుబురుగా ఉన్న చోట దాక్కున్నట్టుగా ఉండి కమ్మని పాటలతో వీనుల విందు చేసే మరో పాటల పిట్ట బాల్టీవె?ర్ ఓరియోల్. వనాలలో, సామాజిక వనాలలో, ఉద్యాన వనాలలో కూడా ఉండి ఈ నల్లతల, బంగారు వర్ణపు పిట్ట పాటలతో అలరిస్తుంది. ఎత్తయిన చెట్ల మీద ఉండి పాటపాడాలంటే ఈ పిట్టకు ఎంతో ఇష్టం. ఈ జాతి పిట్టలలో మగ, ఆడ రెండూ గొంతెత్తి పాటలు పాడతాయి. వీటి గొంతులో స్టీరియో ఎఫెక్ట ఉంటుందని విన్న వారు చెబుతారు. ఆడపిట్ట పాట సీదా సాదాగా చిన్న చిన్న పాటలు పాడితే మగ పిట్ట ఈలవేసినట్టుగా గిరికీలు చుడుతూ పెద్దపెద్ద పాటలు పాడుతుంది.

ఎల్లో వార్బలర్: గుబురు పొదలలో, పంట చేలల్లో, దట్టపు కుదిమట్టపు చెట్లలో, చేమల్లో, పొదరిళ్ళల్లో, పొలాలలో వార్బలర్ చాలా తరుచుగా కనబడుతుంది. నల్లతల, పసుపు పచ్చ రంగుతో ఉండే ఈ జాతి పిట్టలలోనూ మగ పిట్టలే పాటలు పాడతాయి. దీని గొంత స్పష్టంగానూ, ఉచ్ఛస్వరంలోనూ ఉంటుంది. వరసగా ఒకే సారి అనేక పాటలు పాడడం దీనికి హాబీ! ఇది చూడడానికి ఎంత అందంగా ఉంటుందో అంత ఆనందంగా పాటపాడుతుంది. దాని పాట వినే వారికే కాదు దానికి కూడా ఎంతో ఆనందంగా ఉంది కాబోలు అనిపించేలా హాయిగా రెపరెపలాడుతూ పాడుతుంది.

రెడ్ ఐడ్ వీరో: దట్టమైన అడవులలో కనిపించే పాటల పిట్ట ఈ రెడ్ అర్డు వీరో. తూర్పు తీర దేశాలలో విరివిగా కనిపించేది, పాటలు వినిపించేది ఈ పిట్ట. గోధుమ వర్ణంతో తలపై కిరీటంతో శోభించే ఈ పిట్టను చాలా మంది దీన్ని చూడలేదని, దాని పాట మాత్రం వింటూ ఉంటామని చెబుతుంటారు. అంటే అంత అరుదుగా కనిపించే పిట్ట అన్నమాట ఇది. తెల్లవారింది మొదలు పొద్దు గుంకె వరకు వెనక్కి తిరిగి చూడకుండా, ఇతర పక్షులు పాటలు పాడడం మానేసినా విడకుండా పాడే పిట్ట ఇది. అందుకే దీన్ని ప్రీచర్ బర్డ్ అని పిలుస్తుంటారు. తెరతెరలుగా, విడతలు విడతలుగా ఎక్కడి కక్కడ గ్యాప్‌లిస్తూ పాటలు పాడే ఈ పిట్టపై అదే పనిగా అధ్యయనం చేసిన ఒక సైంటిస్ట్ ఈ పిట్ట ఒక రోజులో 3 వేల పాటలు పాడుతుందని లెక్కవేసి చెప్పాడు.

వైట్ త్రాటిల్డ్ స్పారో: ఉత్తరాది దేశాలలోని గుట్టల మీద, చెరువు కట్టల మీద, దట్టమైన అడవులలో చాలా తరుచుగా కనిపించే పక్షి వైట్ త్రాటిల్డ్ స్పారో. గోధుమవర్ణం చుక్కల రెక్కలు, తలపై తెల్లచార, ముఖంపై పసుపు బొట్టు గల ఈ పిట్ట స్వరం ఎంతో స్పష్టంగా, సన్నగా, పై స్థాయిలోనూ అందంగా పాడగలిగిన స్వరం దీనిది. కెనడా దేశంలో ఈ పిట్ట చాలా ఎక్కువగా కనబడుతుంది. మనుషులు దీని పాటను చాలా తేలికగా అనుకరించగలరు. ఈల వేయడం వచ్చిన వారికైతే దీని పాట పాడడం మరింత సులువు. ఉదయం, సాయంత్రం వేళలలో దీని పాట వినడానికి ఎంతో బాగుంటుంది. దీని పాట సుప్రభాత గీతికగా భావించి లేచే వాళ్ళు, దీని పాట వినేందుకే తెల్లవారు ఝూమున నిద్రలేచే వాళ్ళ సంఖ్య కెనడాలో ఎక్కువ.

గ్రే క్యాట్‌బర్డ్: పిల్లి మ్యావ్‌మన్నట్టే వింత ధ్వని చేస్తూ పాటపాడుతుంది కనుకనే దీన్ని క్యాట్‌బర్డ్ అని పిలుస్తారు. బూడిదరంగు, నల్లముక్కు, తలపై నల్లచారగల ఈ పిట్ట పెరటి చెట్లలో, గుబురు పొదలలో ఉంటుంది. కానీ ఇది చాలా వరకు కనిపించకుండా ఉంటుంది. దీని పాటను విని ఆనందించని వారుండరంటే అతిశయోక్తికాదు. పెద్ద స్వరంతో పై స్థాయి పాటలు పాడడంలో దీన్ని మించిన పక్షి లేదంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది కాని ఇది నిజం. మగ పిట్ట పాటను ఏక బిగిన కాక ఆగిఆగి పాడుతుంది. ఒకసారి రాగయుక్తంగా, ఒకసారి బండగా, మరొకసారి విడతలు విడతలుగా వింత పోకడలు పోతూ పాడుతుంది.

ఈస్ట్రన్ టౌహి: పంట పొలాలలో, గుబురు పొదలలో హాయిగా దాగుని తీయగా పాటలుపాడే పక్షి టౌహి. నల్లతల, పసుపుకన్ను, ఎర్రఛాతితో కనిపించే ఈ పిట్ట పెద్ద గొంతుతో, కంపిత నాదంతో పాడే పాట, పాటలను అభిమానించే వారిని ఎంతగానో ఆకర్షిస్తుంది. విన్న కొద్దీ వినాలనిపించే పాట తీరు దానిది. ఫ్లొరిడా ప్రాంతంలో అమితంగా కనిపించే పక్షిరాజం ఇది. దీని పేరు టౌహి అయినా అక్కడి వాళ్ళు మాత్రం ముద్దుగా టౌవీ అని చూవీ అని పిలుచుకుంటారు. చాలా టౌహీలకు కళ్ళు ఎర్రగా ఉంటాయి. ఫ్లొరిడాలో కనిపించే టౌహి కళ్ళు తెల్లగా ఉంటాయి.

టఫ్టెడ్ టిట్‌మౌజ్: సామాజిక వనాలలో, పెరటి చెట్లలో కనిపిస్తూ

మన కంటికి కనిపించే ప్రకృతి అశాశ్వతమని, దాని ఆకృతి ఎప్పటికప్పుడు మారిపోతుంటుందని వేదాంతులు చెబుతుంటారు. కానీ కళ్ళ ముందు ఉన్న దాన్ని కాదనుకుని కంటి ముందులేనిదాన్ని ఊహించుకుని స్వర్గనరకాలు సృష్టించుకుని బాధలు పడడమేమిటంటారు లౌకిక వాదులు. ఈ సృష్టి శాశ్వతమా అశాశ్వతమా అంటే శాశ్వత అశాశ్వతం అన్నది వారి వాదనల సారాంశం. అశాశ్వత ప్రపంచంలో శాశ్వతంగా సాధించగలిగిందేదైనా ఉందంటే అది కీర్తి. గొప్ప పనులు చేసిన వాళ్ళు సాధారణ కాయాన్ని విడిచివేసి కీర్తికాయులవుతారని పెద్దలు చెబుతారు. ఇలాంటివేవీ తెలియకపోయినా సంగీత ప్రపంచంలో ఓలలాడుతూ ఆనందాన్ని, విషాదాన్ని అందులోనే నింపుకుని కమ్మని పాటను అందించే జీవజాతులు సంగీతాన్ని తమ జాతి లక్షణంగా మార్చుకుని ఎనలేని కీర్తిని సొంతం చేసుకున్నాయి. కోయిల కులంలో పుట్టిన పిట్టకు పాట వస్తుందా అని అడగక్కర్లేదు. అది పాడడం కోసమే పుడుతుంది. పాడుతూనే బతుకుతుంది. ఇలా పాటే ప్రాణంగా, జీవనంగా, జీవలక్షణంగా ఉన్న పక్షిజాతులు 980కి పైగా ఉన్నాయి మన పరిసరాలలో.. విచిత్రమేమిటంటే పాటలు పాడే పిట్టలు పది మందికీ పంచి ఆనందపరచగలవే కాని వాటి పాటను అవి వినలేవు. హెవిక్స న్యూరాన్స్ అవి పాడే టప్పుడు పనిచేయవు. అందువల్ల పాట పాడుతున్నంత సేపు ఆ పిట్టకు చెవులు వినబడవు. అందుకని అది తన పాట తానుగా వినలేదు. పక్క పక్షి ఏం పాడుతోందో వినగలదు. అంటే పాడే పిట్టలు మంచి శ్రోతలేకాని సొంత పాట వినలేని కళాకారులన్నమాట. మరి దాని పాట బాగుందో లేదో దానికి ఎలా తెలియాలి పిట్ట పాట పాడుతున్నప్పుడు మనలాగే ఇతర జంతుజాతులు, సాటి పక్షులు దాన్ని అనుకరించి పాడతాయి. అది విని తన పాట ఎలా ఉందో నిర్ణయించుకుని సాధన చేస్తుంది ఆ పిట్ట. ఈ విధంగా దాని పాటను అది మెరుగు పరుచుకుంటుంది. ఇదంతా మిర్రర్ న్యూరాన్ వ్యవస్థ ఫలితం అంటారు శాస్త్రవేత్తలు. సహకార గానాలు, అనుకరణలు వగైరాలన్నిటికీ ఈ మిర్రర్ న్యూరానే కారణమని పరిశోధనలలో వెల్లడైంది. మనుషులలో కూడా ఈ వ్యవస్థ బలంగా పనిచేస్తోంది. అందుకే ప్రతీ ఒక్కరూ పాడగలగడం, మరొకరిని ఇమిటేట్ చేయగలగడం వంటివి చేస్తుంటారు. గ్రహింపు (గ్రాస్పింగ్ పవర్) అనేది దీని ద్వారానే కలుగుతుందని అంటారు. పక్షులు వినడం ద్వారానే ఫీడ్‌బ్యాక తీసుకోగలుగుతాయి కనుక పాటను ఏకథాటీగా కాకుండా ఆగిఆగి పాడుతూ ఫీడ్‌బ్యాక చూసుకుంటూ ఉంటుంది. చిన్న పిట్టలు అసలు పాటను తండ్రి నుంచే నేర్చుకుంటాయి. చాలా జాతులలో మగ పిట్టలే తెగ పాడుతుంటాయి. ఆడపిట్టలు పాడడం తక్కువే! ఒక వేళ ఏదైనా జాతి పిట్టపాడినా దాని గొంతు సన్నగా ఉంటుంది. ఎక్కువ దమ్ముపట్టి పాడే శక్తి వాటికి ఉండదు. అందుకని చిన్నచిన్న పాటలు పాడతాయి. పిట్టల్లోనూ యాసలుంటాయి. ఈ యాసల ప్రభావం కొత్త పిట్టల్లో ఎక్కువగా ఉంటుంది. అందుకే తండ్రిలాగ అవి పాటను పాడవు. కొన్ని మౌలిక సంగతులను అవి నేర్చుకున్నా వాటి పాట తండ్రి పాటతో వేరుపడి కొత్త లక్షణాలతో ఉండడానికి యాసే కారణం.

నిజానికి సంగీతమనేది మానవునికి సహజగుణం కాదని, అది వారి నైజం కూడా కాదని సంగీత మర్మం తెలిసిన వారు చెబుతుంటారు. మనిషికి సంగీతం నైసర్గిక గుణంగా వస్తుందని అంటారు. చుట్టూ ఉన్న జీవ జంతు జాలాలు పాడే పాటలకు ప్రేరణ పొంది, వాటిని అనుకరిస్తూ పాటలు పాడడం మొదలు పెట్టాడని చెబుతారు. ఇ?పడు మనుషులు పాడే పలు రాగాలకు జంతువుల కలగానాలే ప్రేరణాలని అంతా అంగీకరించే అంశం. హంసధ్వని, చక్రవాక, కోకిలధ్వని, గరుడధ్వని, హంసనంది, రిషభప్రియ, గోప్రియ, భైరవ తదితర రాగాలే ఇందుకు సాక్ష్యం. సంగీతంలో పక్షుల ఉనికికి మూడు కారణాలు చెబుతారు. 1. పక్షుల పాటలు విని ప్రేరణ పొందడం ద్వారా పాటను పుట్టించడం. 2. సందర్భానుసారంగా పక్షిపాటను బుద్ధిపూర్వకంగా అనుకరించి పాట కట్టడం. 3. పాటలో యథావకాశంగా పక్షిపాటకు స్థానం కల్పించి పాటచేయడం. పశువులు, పక్షుల పాటలను అనుకరిస్తూ పాటలు సృష్టించి 16వ శతాబ్దంలోనే మనకు అందించిన మరో మహనీయుడు జానెక్విన్. ఆయన 'లీ చాంట్ డెస్ ఒయాసిస్' అనే పుస్తకాన్ని రచించారు. పక్షుల పాటలను యథాతథంగా వినియోగించుకుంటూ పాటలు సృష్టించి అందించిన ప్రముఖుడు వివాల్డి. ఆయన 'అన్ని కాలాల ఆమని' (స్ప్రింగ్ ఫ్రమ్ ది ఫోర్ సీజన్స్) అనే పుస్తకాన్ని అందించాడు. బీబర్ పాటలొచ్చిన పిట్టలు (సొనాటా రిప్రెజెంటేటివా) అనే పుస్తకాన్ని రచించాడు. బీతోవాన్ ఆరో సింఫని అనే పుస్తకాన్ని రచించాడు.

అమెరికా రాబిన్: పాటలు పాడే పక్షులు అనగానే మనకు చటుక్కున స్ఫురించే వాటిలో కోకిల, మైనా, నైటింగేల్ తరువాత వినిపించే పేరు రాబిన్. శ్రావ్యమైన సంగీతానికి పెట్టింది పేరు రాబిన్. నల్లతల ఎర్రటి ఛాతీ, గోధుమ రంగులో ఉండే ఈ రాబిన్ తెల్లవారితే చాలు ఇంటింటికీ వచ్చి కిటికీలపైనా, పెరటి చెట్లపైనా కూచుని మధురగీతాలాలపిస్తూ శుభోదయం పలుకుతుంది. విజిల్ లాంటి ఈలవేస్తూ మగ రాబిన్ పాడే పాట ఎంతో హుషారునిస్తుంది. ఇది చేసే ధ్వనిని జాగ్రత్తగా వింటే మనకు చీరియో...చీరప్ చెబుతున్నట్టుగా ఉంటుంది.

స్కార్లెట్ టానేజర్: మండుటెండలో మలయ సమీరం, అందమైన వసంత గీతం టానేజర్ గీతం. ఎర్రతల, నల్ల రెక్కలు, నల్లముక్కుతో ఉండి మిట్ట మధ్యాహ్నం సూర్యుడు నడినెత్తికెక్కి మలమల మాడ్చేస్తుంటే గొప్ప ఉపశాంతి టానేజర్ 'చికబ్రీ?' గీతి. బుర్రుపిట్ట తుర్రుమంటే ఇది పాడేటప్పుడు టుర్రు మంటుంది. విజిల్ వేసినపుడు వినిపించే కంపిత నాదం దీని పాటలో వినబడుతుంది. పాటకు పాటకు మధ్య చాలా వ్యవధి తీసుకుని



# తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగ



బతుకమ్మ పండుగ తెలంగాణా రాష్ట్రములోని ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.ꠋ1ꠋ2ꠋ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.ꠋ3ꠋ

బతుకమ్మ పండుగ విశిష్టత

సెప్టెంబరు, అక్టోబరు నెలలు తెలంగాణ ప్రజలకు పండుగల నెలలు. ఈ నెలలలో రెండు పెద్ద పండుగలు జరపబడతాయి. ఈ పండుగలకు కనీసం పదిహేను రోజులు అటువైపు, ఇటువైపు అంతా పండుగ సంబరాలు, కుటుంబ కోలాహలాలు, కలయకలుతో నిండిపోయుంటుంది. ఈ పండుగలలో ఒకటి బతుకమ్మ పండుగ, మరియొకటి దసరా (విజయ దశమి). అయితే బతుకమ్మ పండుగ మాత్రం, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమయిన పండుగ. తెలంగాణ సాంస్కృతిక ప్రతీక పండుగ. రంగు రంగుల పూలతో త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ పాడే బతుకమ్మ పాటలు పాడతారు. బొడ్డెమ్మతో మొదలు ఎంగిలిపువ్వు బతుకమ్మ, సద్దుల బతుకమ్మ.. ఇలా దేని ప్రత్యేకత దానిదే.. తొమ్మిది రోజుల పాటు కొనసాగే బతుకమ్మలను బావిలో లేదా నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు.. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ.. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో

ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అని సాగే ఈ పాటల్లో మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేళవిస్తారు.. ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ.. తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది. తెలంగాణ నేలపై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు. ఈ సాంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో కథలు ప్రచారంలో ఉన్నాయి.నవాబులు, భూస్వాముల పెత్తందారీ తనంలో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి.వారి అకృత్యాలకు నలిగిపోయిన వారిని, తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్నవారిని తలచుకొని తోటి మహిళలు విచారించేవారు.. వారికి ప్రతీకగా పూలను పేర్చి బతుకవమ్మా లేదా బతుకు అమ్మా అంటూ దీవిస్తూ పాటలు పాడేవారు.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. పాటల వెనుక ఉండే మర్మం ఇదే..

ఈ పండుగ వర్షాకాలపు చివరిలో, శీతాకాలపు తొలి రోజులలో వస్తుంది. అప్పటికే వర్షాలతో చెరువులన్నీ మంచి నీటితో నిండి ఉంటాయి. రకరకాల పువ్వులు రంగు రంగులలో ఆరుబయలలో పూసి ఉంటాయి. వీటిలో గునుగు పూలు, తంగేడు పూలు బాగా ఎక్కువగా పూస్తాయి. బంతి, చేమంతి, నంది వర్ధనం లాంటి పూలకు కూడా ఇదే సమయం. సీతాఫలాలు (షిత్ఫాలా పండ్లు అంటారు) కూడా ఈ సమయంలో ఒక పెద్ద ఆకర్షణ. సీతాఫలాన్ని పేదవాని ఆపిల్ అంటారనేది తెలిసినదే. అలాగే జొన్న పంట కోతకు సిద్ధంగా తలలూపుతూ ఉంటుంది. వీటన్నింటి నేపథ్యంలో తెలంగాణ ఆడపడుచులు ప్రకృతి సౌందర్యాన్ని అద్భుతమయిన రంగురంగుల పువ్వులతో కీర్తిస్తూ బతుకమ్మ పండుగను జరుపుకుంటారు

తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాత్ర ఎంతో విశిష్టమైంది. ఉద్యమ సందర్భాల్లో బతుకమ్మతో ఊరేగింపులు చేసిన తెలంగాణ ప్రజలు తమ తమ అస్తిత్వాన్ని సగర్వంగా ప్రకటించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరుణంలో బతుకమ్మ పండుగకు ప్రాధాన్యత మరింతగా పెరిగిపోయింది.

ఆకాశంలో బతుకమ్మ

తెలంగాణ పర్యాటక శాఖ, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో 2018, అక్టోబర్ 19న ఆకాశంలో బతుకమ్మ కార్యక్రమం జరిగింది. బతుకమ్మను పట్టుకొని పారా మోటారులో ఎక్కిన పలువురు మహిళలు ఆకాశంలో 5 నిముషాలపాటు విహరించారు. సికింద్రాబాద్‌లోని బైసన్ పోలోగ్రౌండ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ సునీతా భగవత్, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, షి టీమ్స్ సభ్యులు పాల్గొన్నారు.ళి4రి

పండుగ సంబరాలు

బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆడుతున్న మహిళలు

తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు

9రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు. చివరిరోజు సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.

ఎంగిలి పూల బతుకమ్మ: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

అటుకుల బతుకమ్మ : ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

ముద్దపప్పు బతుకమ్మ : ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.

నానే బియ్యం బతుకమ్మ : నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.

అట్ల బతుకమ్మ : అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు..

అలిగిన బతుకమ్మ : ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.

వేపకాయల బతుకమ్మ : బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.

వెన్నముద్దల బతుకమ్మ : లనువ్వులు, వెన్న లేదా నెయ్యి బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.

సద్దుల బతుకమ్మ : ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు. పెరుగన్నం, చింతపండు పులిహోర, లెమన్ రైస్, కొబ్బరన్నం, నువ్వులన్నం.

బతుకమ్మ సంబరాలు

తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. . ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారుళి5రి.



లతా మంగేష్కర్ తండ్రి స్వర్గీయ దినానాథ్ మంగేష్కర్ గొప్ప పేరున్న శాస్త్రీయ గాయకుడు. సంగీత నాటకాల్లో అగ్రగణ్యుడు (ఆశా భోంస్లే 'శురా మీ వందిలే' వీలు చూసుకుని ఒక్క సారైనా వినండి). మహారాష్ట్రలో నాట్య సంగీత్ – భావ్‌గీత్ – లావణీ – పొవాడా లాంటి చాలా ప్రజాదరణ పొందాయి.

సంగీత నాటకాల్లోని గీతాలు బింబాధరా మధురా (శారదా), 'కఠిణ్ కఠిణ్ కఠిణ్ కతీ' (భావబంధన్), మృగనయనా రసిక మోహినీ (సంశరు కల్లోళ్) నరవర్ కృష్ణా సమాన్ (స్వయంవర్), ఉగవలా చంద్రపునవేచా ( పాణీగ్రహణ్) నేటికీ గున్‌గునాయించే మహా కవులు పూణే గల్లీ గల్లీలో కన్పిస్తారు.

రశిక శ్రోతలకు, పాఠకులకూ ముందే విన్నవించుకుంటున్నాను. భారతీయ శాస్త్రీయ సంగీతం మహా సముద్రం. ఏవో కొన్ని రాగాలు గీతాలు గున్‌గునాయించే మా బోటి మామూలు మనుషులం ఏం రాస్తాం? ఎంత రాసినా తక్కువే!

విశ్వజనీనం...

సంగీతం విశ్వజనీనమైంది కదా! అటుకేసికూడా తొంగి చూద్దాం. ప్రాచీన గ్రీసు వాళ్లు సంగీత ప్రియులు. చట్టాలు గిట్టాలు జాన్తానై... ఈ దేశానికి కావాల్సిన పాటలు నేనే తయారు చేస్తానంది బాబూ అనే మాట చిన్నా చితకలు అనలేదు. సాక్షాత్తూ ప్లాటో అన్నాడా మాట.

చైనా గీతాల్లో ఎ పిక్చర్ ఆఫ్ వైయోలెంట్ ఎగొనీ ఉందంటారు. జపాన్ గీతాల్లో చింగ్ చింగ్... టింగ్ టుంగ్ అంటూ అడపాదడపా తోవ తప్పిన గోల మనసుకు రేడియోలో గమ్మత్తు సంగీతం విన్పిస్తుంది. అవి రుతువుల సంగీతధారలు...!

సెకనుకు 240 కంపనాలున్నది షడ్జస్వరం. ఇంగ్లీష్ సంగీతం మన బుర్రకు అంతగా ఎక్కిచావదు. నేను విన్నది, నాకు కాస్తో కూస్తో పరిచయం ఉన్నవారి సంగతి చెప్తాను. లుడ్విగ్ వాన్ బిథోవిన్, హెక్టర్ బెర్లియోజ్, ఫ్రాంజ్, మొజార్ట్ (పూర్తిపేరు వుల్ఫ్ గాంగ్ అమాడియస్ మొజార్ట్), వాగర్, చైకోవస్కీ, గుస్తావ్.... ఇక బీటల్స్ సంగతి తెలియనిదెవరికని? ఈనాటి యువత కోసం మిగతా రాతలు వదిలేస్తాను! ఈ తరం ఇష్టం! ప్రపంచం సంగీతం ముచ్చట్లలో రవీంద్ర సంగీతాన్ని కూడా మరచిపోకూడదు.

ఎకలా చలోరే...' నుంచి పాదో ప్రాంత రాఖోసేబోకే, శాంతి సదన సాధన ధన దేబో దే బోహె లాంటి చర్చిలోని కోయిర్ గీతం దాకా రవీంద్ర సంగీతం రంజింప చేసింది. ప్రపంచ సంగీతంలో ఒక్క తంజావూరు ఆస్థానంలోనే 300 పైగా సంగీత విద్వాంసులు కొలువు తీరిన కర్ణాటక సంగీతం ప్రత్యేకత దానిదే! సంగీత త్రిమూర్తులు త్యాగరాయ స్వామి – ముత్తుస్వామి దీక్షితులు – శ్యామశాస్త్రి లాంటి వారు మహోన్నతులు. ఇటీవల అన్నమయ్య లక్షగొంతుల గీతాల వాణి ప్రపంచంలో మనకో ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టింది.

తెలుగు లలిత సంగీత వికాసం – తెలుగు, హిందీ సినీ సంగీతం గురించి ముచ్చటించక పోతే ఎలా? నేడు మన ఊపిరే అది కదా! శ్రీశ్రీ మరో ప్రపంచం – కృష్ణశాస్త్రి – రాయప్రోలు – ఎంకి పాటల నండూరి – శివశంకర శాస్త్రి – చింతా దీక్షితులు – అడవి బాపిరాజు – విశ్వనాథుల వారు... సముద్రాల దగ్గర్నించి సినారే, దాశరథి, వేటూరి, తేజా దాకా... సంగీతం లలితంగా వయ్యారంగా సాగింది.

అది మైలవరం వారి సావిత్రి నాటకంలో 'హా౦ బాల పొమ్మికన్' కావచ్చు. వరలక్ష్మి నుండి జానకి, సుశీల, చిత్ర దాకా.... ఘంటసాల నుండి బాలు దాకా... సైగల్, రఫీ, ముఖేష్, కిషోర్, మన్నాడే, తలత్‌ల నుండి సోనూ దాకా... లతా నుండి శ్రేయా దాకా గాత్ర సంగీతం మనలను అలరిస్తూనే ఉంది. దాదాపుగా సినీ సంగీతం అన్నింటినీ డామినేట్ చేసింది.

ఫక్షులలో సంగీతము –– మానవునికి పాట నాంది : పశుర్వేత్తి శిశుర్వేత్తి వేత్తి గాన రసం ఫణిః అన్నారు పెద్దలు. కానీ పశువులకన్నా, శిశువుల కన్నా పక్షులకు గానం గురించి బాగా తెలుసు అని ప్రకృతి నిరూపిస్తోంది. పాట అనగానే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది కోయిలమ్మ. ఆ తరువాత ఏనాడూ వినకపోయినా మైనా పాట..ఆ తరువాత బాగా పాడుతుందని తెలిసిన నైటింగేల్‌పాట..ఇంకొంచెం తక్కువగా రాబిన్‌పిట్ట. నా పాట నీ నోట పలకాల చిలక అని ఓ సినీ కవి అన్నా, సుస్వర స్వరాలలో కీరవాణికి గుర్తింపు ఉన్నా చిలకలు పాటలకు కాక పలుకులకు, కులుకులకు ప్రసిద్ధి మనను పొద్దున్నే నిద్దురలేపే కోడి కూడా సుప్రభాత గీతాలు పాడుతున్నా దాని కూత వైతాళిక గీతమైందే తప్ప అది గాయనిగా గుర్తింపుకు నోచుకోలేదు. మన చుట్టూ ఎన్నో మధుర స్వరాల పక్షులు ఉన్నా వాటివి కలకూజితాలుగానే గుర్తింపు పొందాయి. పక్షి ప్రేమికులు పర్యావరణాన్ని శోధించి 980 రకాల పక్షులు పాటలు పాడతాయని వాటి పాటలు ఎంతో కమనీయంగా ఉంటాయని గుర్తించారు. ఇవి ఇంత వరకు మన దాకా వచ్చిన పాటలు. ఈ విశాల ప్రపంచంలో ఇంకా ఇలాంటివి ఎన్ని ఉన్నాయో..ఎన్ని నైటింగేల్స్, మరెన్ని మైనాలు అడవిగాచిన వెన్నెలలా అడవులకే అంకితమై ఉన్నాయో! ఎడారిలో పాటలు పాడుతూ రసజ్ఞతకు నోచుకోక బ్రహ్మ మందభాగ్యానికి ప్రతీకలుగా మిగిలిపోతున్నాయో!!

మన కంటికి కనిపించే ప్రకృతి అశాశ్వతమని, దాని ఆకృతి ఎప్పటికప్పుడు మారిపోతుంటుందని వేదాంతులు చెబుతుంటారు. కానీ కళ్ళ ముందు ఉన్న దాన్ని కాదనుకుని కంటి ముందులేనిదాన్ని ఊహించుకుని స్వర్గనరకాలు సృష్టించుకుని బాధలు పడడమేమిటంటారు లౌకిక వాదులు. ఈ సృష్టి శాశ్వతమా అశాశ్వతమా అంటే శాశ్వత అశాశ్వతం అన్నది వారి వాదనల సారాంశం. అశాశ్వత ప్రపంచంలో శాశ్వతంగా సాధించగలిగిందేదైనా ఉందంటే అది కీర్తి. గొప్ప పనులు చేసిన వాళ్ళు సాధారణ కాయాన్ని విడిచివేసి కీర్తికాయులవుతారని పెద్దలు చెబుతారు. ఇలాంటివేవీ తెలియకపోయినా సంగీత ప్రపంచంలో ఓలలాడుతూ ఆనందాన్ని, విషాదాన్ని అందులోనే నింపుకుని కమ్మని పాటను అందించే జీవజాతులు సంగీతాన్ని తమ జాతి లక్షణంగా మార్చుకుని ఎనలేని కీర్తిని సొంతం

శాస్త్రీయ సంగీతం:

శాస్త్రీయ సంగీతం - నానా విధ పుష్ప ఫల జాతుల అందమైన చిక్కటడవి అనుకుంటే లలిత సంగీతం పరిమళాల పూల మొక్కలున్న చిరు ఉద్యానవనం.

శాస్త్రీయ సంగీతం ఇంతెత్తు అలల మహాసముద్రం. లలిత సంగీతం మనసైన గుండెల కోసం పలకరించే 'తామర కొలను'. శాస్త్రీయ సంగీతంలో 'రాగం' విస్తృతంగా, సంపూర్ణంగా దర్శనమిస్తుంది. లలిత సంగీతంలో రాగంలోని ఒక భాగం సొగసైన భంగిమతో శ్రావ్యమైన నాద లహరులను సృష్టిస్తుంది. అన్నింటిలోనూ ఉంది 'శృతి' - 'లయ'!!

మన దేశంలో దాదాపు ఉత్తరాదిలో వ్యాపించి ఉన్నది 'హిందూస్తానీ సంగీతం' దక్షిణాదిలో ఉన్న సంగీతం. అందాలన్నీ 'కర్ణాటక సంగీతం బాపతే.

భరతుని 'నాట్యశాస్త్రం'లో 28 నుండి 33 వరకున్న ఆరు అధ్యాయాల్లో కేవలం సంగీతం చర్చే! 28వ అధ్యాయంలో వాద్యాల ముచ్చట్లున్నాయి.

'నగ్మాతే ఆస్ఫీ' - 'రయీస్ మొహమ్మద్ రజా' రాసిన సంగీత పాఠ్యగ్రంథం. పండిట్ విష్ణుశర్మ, పండిట్ భాత్‌ఖండే, సంగీత మహాపండితుడు షోరంగదేవ్ రాసిన 'సంగీత రత్నాకర్, పండిట్ లోచన్ విరచితమైన రాగతరంగిణి, పండిట్ శ్రీనివాస్, విష్ణుదిగంబర్ పలుస్కర్ లాంటి మహనీయుల వల్ల మన సంగీత సీమ ఎంతో విస్తరించింది.

72 థాట్‌లోని ఉత్తరాది 'హిందుస్తానీ సంగీతం'తో దాదాపు 10 దక్షిణాది రాగాలు సామ్యం కలిగి ఉన్నాయి.

బిలావత్ (శ్రీ శంకరాభరణం), కల్యాణ్ (మేచ్ కల్యాణి), ఖమాజ్ (హరికాంభోజి), కాఫీ (ఖరహరప్రియ), ఆసావరీ (నటభైరవి), భైరవి (హనుమత్తోడి), భైరవ్ (మాయామాలవ్ గౌళ), పూర్వీ (కామవర్ధిని), మార్వా (గమనప్రియ), తోడి (శుభపంతువరాలి)... ఇవి కొన్ని సామ్యం ఉన్న రాగాలు! మనం మామూలు మనుషులం!

పక్క వాటాలోంచి మంచి సంగీతమో, పాటో విన్పిస్తే సిటీ బస్ మిస్సయినా తట్టుకుని విని పరవశం చెందే పిచ్చోళ్లం!

మనకు 'ఆరోహణ' - 'అవరోహణ' - 'అస్తాయీ' - 'అంతరా' - నోమ్‌తోమ్'తో 'క్యా లేనా దేనా'? మన పని చెవులకింపైన మధుర సంగీతాన్ని వినటం... గున్‌గునాయించడం...! ప్రతి రాగానికి ప్రత్యేక సమయం అంటూ ఉంది. రాగాలు ప్రత్యేకమైన మానసిక ప్రవృత్తులకు నిదర్శనాలు. భైరవి సభ ఆఖర్న పాడే రాగం. రౌద్ర రసరాగం, భూపాల్ శృంగార రసానికి, వసంత్ హాస్య రసానికి, మాళవరాగం భయానక రసానికి అని స్వరూప వర్ణనలున్నాయి. సినీ సంగీతం వల్ల రాగాలు ముక్కలై మరో మనోహర రూపం దాల్చాయి. సినీ సంగీతం దునియా పూర్తిగా విచిత్రమైంది. హిందీ సినీ సంగీతం దునియాలోని ఎవర్‌గ్రీన్ మెలోడీ మేకర్స్ శంకర్ - జై కిషన్‌లు భైరవీ రాగంలో అందించిన గీతాలు నాడూ - నేడూ ఎవర్ గ్రీన్ రొమాంటిక్స్. ఎన్ని సార్లు విన్నా తనివి తీరదు కదా? ఉదాహరణకు చోరీచోరీ, శ్రీ 420, అనాడీ, సన్యాసీ గీతాలు వినండి. ఎక్కడుందీ రౌద్రం? హిందుస్తానీ సంగీతంలో నాలుగు ప్రముఖ ఘరానాలున్నాయి.

1.గ్వాలియర్ ఘరానా : మూల పురుషుడు నథన్ పీర్ బక్ష, హస్సూఖాన్, హద్దూఖాన్‌లు ఆయన మనుషులు. మహారాష్ట్రలో ఖ్యాల్ గాయకీ ప్రత్యేకతను చాటి చెప్పిన కీ.శే. బాలకృష్ణరువా ఇచల్ కరంజీకర్, పలుస్కర్, ఎం.ఓంకార్‌నాథ్ ఠాకూర్, వినాయక రావ్ పటవర్ధన్, నారాయణరావ్ వ్యాస్, కుమార్ గంధర్వ్ అగ్రగణ్యులు. శుద్ధరాగం - సరళమైన గాన పద్ధతి వీరి ప్రత్యేకత.

2. కిరాణా ఘరానా : ఆద్యులెవరూ? అనే ప్రశ్నకన్న సాక్షాత్తు శ్రీకృష్ణుడి వేణువు మా కంఠంలో రూపుదిద్దుకునేలా 'న భూతో న భవిష్యత్'గా అద్భుత గాన కోవిదుడు ఖాం సాహెబ్ అబ్దుల్ కరీం ఖాన్ గారిని తలచుకోవడం ముఖ్యం. వారి శిష్యులే రామ్ భావుకుంద్ గోళ్‌కర్ (సవాయీ గంధర్వ్), సురేష్ బాబూ మానే, రోషనారాబేగం, హిరాబాయి బడోదేకర్, గంగూబాయి హంగల్, ప్రభా అత్రే! భారత్ రత్న పండిట్ భీమ్‌సేన్ జోషి గారి గురించి ప్రత్యేకంగా ఏం చెప్పాలి? టీవీ చేసే ప్రతి పాలుకారే బుగ్గల పసివాడు కూడా చెప్తాడు 'మిలే సుర్ మేరా తుమ్హారా' ముచ్చట! రసికులు ఆయన భక్తిగీతాలు విని ఇంకా ఆనందించవచ్చు.

3. జయపూర్ ఘరానా : మూల పురుషుడు 'మన్‌రంగ్' అని పేర్కొంటారు. ఆ ఘరానా మరోపేరు 'అత్రోలీ ఘరానా'! ఇందులోంచే పాటియాలా ఘరానా పుట్టుకొచ్చింది. ఈ తరంలో జైపూర్ ఘరానా రెపరెపలు కిషోరీ శిమోణ్‌కర్ గాత్రం ద్వారా నలుదిశలా వ్యాపించింది. సురశ్రీ కేసర్ బాయి కేర్కర్, మోగూబాయి కుర్డీకర్, పండిత్ మల్లికార్జున్ మన్సూర్ చాలా ప్రముఖమైన గాయకులుగా సుపరిచితులే.

4. ఆగ్రా ఘరానా : సంగీత్ సామ్రాట్ తాన్‌సేన్ అల్లుడైన 'హాజీ సుజాన్' తర్వాత వివరీతమైన పేరు ప్రఖ్యాతులు స్వంతం చేసుకున్నారు. బడోదాకు చెందిన విశ్వ విఖ్యాత గాయకుడు ఉస్తాద్ ఫైయ్యాజ్ ఖాన్ గారు. ఈ మధ్యకాలంలో దిన్‌కర్ కాయకిణి, లలితా రావ్, బబన్ రావ్ హాళదణ్ కర్ ఆగ్రా ఘరానా జండాను రెపరెప లాడిస్తున్నారు.

మనలో చాలా మందికి తెలియకపోవచ్చు. మన గానకోకిల లతా మంగేష్కర్ తండ్రి స్వర్గీయ దినానాథ్ మంగేష్కర్ గొప్ప పేరున్న శాస్త్రీయ గాయకుడు. సంగీత నాటకాల్లో అగ్రగణ్యుడు (ఆశా భోంస్లే 'శురా మీ వందిలే' వీలు చూసుకుని ఒక్క సారైనా వినండి). మహారాష్ట్రలో నాట్య సంగీత్ - భావ్‌గీత్ - లావణీ - పొవాడా లాంటి చాలా ప్రజాదరణ పొందాయి.

సంగీత నాటకాల్లోని గీతాలు బింబాధరా మధురా (శారదా), 'కఠిణ్ కఠిణ్ కఠిణ్ కతీ' (భావబంధన్), మృగనయనా రసిక మోహినీ (సంశరు కల్లోళ్) నరవర్ కృష్ణా సమాన్ (స్వయంవర్), ఉగవలా చంద్రపునవేచా ( పాణీగ్రహణ్) నేటికీ గున్‌గునాయించే



తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. . ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారుళి5రి.

అయితే చివరి రోజు బతుకమ్మ (సద్దుల బతుకమ్మ) పండుగ అత్యంత మనోహరంగా ఉంటుంది. ఆ రోజు మగవారంతా పచ్చిక బయళ్ళలోనికి పోయి తంగేడు, గునుగు మొదలగు పూలను భారీగా ఏరుకుని వస్తారు. ఆ తరువాత ఇంటిళ్ళపాదీ కూర్చుని ఆ పూలతో బతుకమ్మను తయారు చేస్తారు. ఇందులో గునుగు పూలు, తంగెడు పూలు ముఖ్య భూమికను పోషిస్తాయి.

ఈ పూలను జాగ్రత్తగా ఒక రాగి పళ్ళెం (తాంబలం) లో వలయాకారంగా, రంగులు మార్చుకుంటూ పేరుస్తారు. ముందుగా తంగెడు ఆకులు, పూలు పళ్లెంలో లేదా తాంబోలంలో పేర్చుతారు, ఆపై తంగేడు పూలతో కట్టలుగా కట్టిన కట్టలను పేర్చుతారు. మధ్య మధ్యలో ఇతర రకాల పూలను ఉపయోగిస్తారు. ఈ అమరిక ఎంత పెద్దదిగా ఉంటే అంత అందంగా ఉంటుంది. తెల్లని గునుక పూలను రంగులతో అద్ది పెడతారు. పేర్చడం అయ్యాక పైన పసుపుతో చేసిన గౌరి మాతను పెడతారు. ఇలా పేర్చిన బతుకమ్మను గృహంలోని దైవస్థానంలో అమర్చి కొవ్వొత్తులతో, అగరొత్తులతో అలంకరించి పూజిస్తారు. సాయంకాలం అందరూ తమ తమ బతకమ్మలతో ఒక చోట చేరి వాటిని మధ్యలో పెట్టి వాటి చుట్టూ తిరుగుతూ పాటలతో గౌరి దేవిని కీర్తిస్తూ ఆడవారు పాడుతారు. ఆడవారు వారికి ఉన్న అన్ని రకాల ఆభరణాలను దరించి కొత్త బట్టలు కట్టుకుంటారు. ఇలా చాలా సేపు ఆడాక మగవారు వాటిని చెరువులో నిమజ్జనం చేస్తారు. ఆపై ఆ పళ్లెంలో తెచ్చిన నీటితో ఆడవారు వాయినమమ్మా వాయినం అంటూ వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు.

ఆపై ఇంటి నుండి తీసుకువచ్చిన పెరుగన్నం, సత్తుపిండి ( మొక్కజొన్నలు, లేదా వేరుశనగ లేదా పెసర విత్తనాలను దోరగ వేయించి వాటిని పిండి చేసి వాటితో చక్కెర పిండి లేదా బెల్లం, నెయ్యి తగినంత కలిపి తయారు చేస్తారు) లను ఇచ్చి పుచ్చుకొని తింటారు7

మలీద - చక్కెర, రొట్టెతో చేసిన పిండివంటకం

చివరి రోజు సాయంత్రం, ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, అభరణాలు ధరించి బతుకమ్మను వాకిలిలో పెడతారు. చుట్టుపక్కల ఉన్న వారు కూడా వారి బతుకమ్మలను ఇదే విధంగా అమర్చి వాటి చుట్టూ పెద్ద వలయాకారంలో చేరుతారు. ఐక్యత, సోదరభావం, ప్రేమను కలపి రంగరిస్తూ మానవ హారం ఏర్పరిచి పాటలు పాడుతారు. ఒకరు ముందుగా పాట మొదలుపెడితే మిగిలినవారు వారితో గొంతు కలుపుతూ పాడుతారు. ఈ జానపద గీతాలు చుట్టు పక్కలా ప్రతిధ్వనిస్తూ ప్రత్యేకమైన తెలంగాణా సంస్కృతిని ఆవిష్కరిస్తాయి.

చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న దృశ్యం

చీకటి పడుతుంది అనగా, స్త్రీలందరూ ఈ బతుకమ్మలను తలపై పెట్టుకుని ఊరిలో ఉన్న పెద్ద చెరువు గానీ, తటాకంవైపు గానీ ఊరేగింపుగా బయలుదేరుతారు. ఈ ఊరేగింపు అందంగా అలంకిరించుకున్న స్త్రీలు, బతుకమ్మలతో అత్యంత సుందరంగా, వైభావయానంగా ఉంటుంది. ఈ ఊరేగింపు కొనసాగినంత సేపూ, జానపద గీతాలతో వీధులు మారుమోగుతాయి. జలాశయం చేరుకున్న తరువాత, మెల్లగా బతుకమ్మలను పాటలు పాడుతూ, ఆడుతూ నీటిలో జారవిడుస్తారు. ఆ తరువాత "మలీద" (చక్కెర, రొట్టెతో చేసినది) అనే పిండి వంటకాన్ని బంధు మిత్రులకు పంచిపెడతారు. ఆ తరువాత ఖాళీ తాంబలంతో పాడుతూ, బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరుతారు. ఈ తొమ్మిది రోజులూ, ఈ పాటలన్నీ అర్ధరాత్రి వరకూ వీధులలో మారు మ్రోగుతూనే ఉంటాయి.

హన్మకొండలో బతుకమ్మ, దసరా పండుగలు

హన్మకొండ పట్టణం అయినప్పటికీ బతుకమ్మ, దసరా పండుగలను మాత్రం పల్లెల్లో కంటే గొప్పగా జరుపుకుంటారు. పితృ అమావాస్య (పెత్రమవాస్య) తో బతుకమ్మ పండుగ మొదలుపెట్టి తొమ్మిది రోజుల పాటు రోజూ సాయంత్రం బతుకమ్మ ఆడుకుంటారు. అయితే ఆరవ రోజు మాత్రం బతుకమ్మ ఆడరు. పెత్రమావస్య ముందు రోజు సాయంత్రం నుండి చుట్టుప్రక్కల పల్లెల నుండి వచ్చిన అమ్మకదారులు తంగేడు, గునుగు, తామర, గుమ్మడి, బంతి, చేమంతి మొదలగు పువ్వులను అమ్ముతారు. వీటితో పాటు బతుకమ్మ పేర్చడానికి సిబ్బులు, గుమ్మడి ఆకులను కూడా అమ్ముతారు. తిరిగి వీటినన్నింటిని సద్దుల బతుకమ్మ ముందురోజు కూడా అమ్మతారు. బతుకమ్మ మొదటిరోజు నుండి ఎనిమిదోరోజు వరకు అందరు వారి ఇంటి దగ్గరి గుళ్ళల్లో, ఖాళీ ప్రదేశాల్లో బతుకమ్మ ఆడుతారు. కాని తోమ్మిదో రోజైన దుర్గాష్టమి నాడు సాయంత్రం మాత్రం పిల్లల నుండి పెద్దలవరకు, ఎన్నడూ ఇంట్లో నుండి బయటికి వెళ్ళని వారు కూడా ప్రతి ఒక్కరు కొత్తబట్టలు వేసుకొని, వివిధ నగలను ధరించి తాము తయారుచేసిన బతుకమ్మలను చేత బట్టుకుని పద్మాక్షమ్మ గుట్టకు పోతారు. బతకమ్మలను మధ్య వుంచి, బాలికలు, స్త్రీలు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ, "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!! " అని గొంతెత్తి ఒకరు పాడగా మిగతా వారు ఆ పాటను అనుసరిస్తూ పాడుతారు. సుమారు గంట నుండి రెండు గంటల వరకు అలా ఆడిన తర్వాత, బతుకమ్మను అక్కడే ఉన్న కోనేటిలోని నీళ్ళల్లో వదులుతారు. బతుకమ్మతోబాటు సద్దులు కూడా పట్టుకుపోతారు. సత్తిపిండి, నువ్వులపొడి, పల్లీలపొడి, కొబ్బరిపొడి మొదలగు వాటిని కలిపి సద్దులు అంటారు.

నుండి పెద్దలవరకు, ఎన్నడూ ఇంట్లో నుండి బయటికి వెళ్ళని వారు కూడా ప్రతి ఒక్కరు కొత్తబట్టలు వేసుకొని, వివిధ నగలను ధరించి తాము తయారుచేసిన బతుకమ్మలను చేత బట్టుకుని పద్మాక్షమ్మ గుట్టకు పోతారు. బతకమ్మలను మధ్య వుంచి, బాలికలు, స్త్రీలు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ, "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో! బంగారు బతుకమ్మ ఉయ్యాలో!! " అని గొంతెత్తి ఒకరు పాడగా మిగతా వారు ఆ పాటను అనుసరిస్తూ పాడుతారు. సుమారు గంట నుండి రెండు గంటల వరకు అలా ఆడిన తర్వాత, బతుకమ్మను అక్కడే ఉన్న కోనేటిలోని నీళ్ళల్లో వదులుతారు. బతుకమ్మతోటాటు సద్దులు కూడా పట్టుకుపోతారు. సత్తిపిండి, నువ్వులపొడి, పల్లీలపొడి, కొబ్బరిపొడి మొదలగు వాటిని కలిపి సద్దులు అంటారు. బతుకమ్మను నీళ్ళల్లో వదిలిన తర్వాత సద్దులను అందరు పంచుకుని తిని, పసుపుకుంకుమలను ఒకరికొకరు ఇచ్చుకుంటారు. తిరిగి ఆటోలల్లోగాని, కార్లల్లోగాని ఇంటికి చేరుకుంటారు. బతుకమ్మ పండుగ మరుసటి రోజు వచ్చే దసరా పండుగను కూడా హన్మకొండలో వైభవంగా జరుపుకుంటారు. దసరా రోజు ప్రతిఒక్కరు తమ తమ వాహనాలను కడుక్కొని, పూలదండవేసి కొబ్బరికాయ కొట్టి మొక్కుతారు. చేతిపనులవారు తమ పనిముట్లకు, పరిశ్రమలవారు మిషిన్లకు పూజలు చేస్తారు. పోలీస్, మిలిటరీ వాళ్ళుకూడా తమ ఆయుధాలకు పూజచేస్తారు. ఇండ్లకు ముగ్గుపోయడం, గృహప్రవేశాలు, దుకాణాల ప్రారంభం మొదలగు కొత్తపనులను చేస్తారు. బతుకమ్మరోజు కూరగాయల భోజనంచేస్తే, దసరా నాడు మాత్రం అందరు (శాకాహారులు మినహా) మాంసాహార భోజనం చేస్తారు. పూరీలు, గారెలు చేసుకుంటారు. చాలా మంది మద్యాన్ని కూడా సేవిస్తారు. సాయంత్రం నాలుగు గంటల నుండి పురుషులు, స్త్రీలు, పిల్లలందరూ కొత్తబట్టలు వేసుకొని జమ్మి కొరకు పద్మాక్షమ్మగుట్టకు పోతారు. గుట్ట దగ్గరికి పోవడానికి బలమైన కారణముంది. గుట్ట దగ్గరికి వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రతివొక్కరు వస్తారు. తమ చిన్ననాటి మిత్రులను, దోస్తులను కలుస్తారు. జమ్మి ఆకు తీసుకొని, పాలపిట్టను చూసి, దసరా ఉత్సవ కమిటీవారు ఏర్పాటు చేసిన రావణాసుర వధను చూసి ఇంటికి వస్తారు. గుట్ట దగ్గరి నుండి ఇంటికి వచ్చేవరకు, వచ్చిన తర్వాత పెద్దలకు, మిత్రులకు జమ్మి ఆకు చేతిలో పెట్టి, కాళ్ళకు మొక్కి, ఆలింగనం చేసుకుంటారు. కొంత జమ్మియాకును బీరువాలల్లో వేసుకుంటారు. ఈ విధంగా బతుకమ్మ, దసరా పండుగలను హన్మకొండలో బాగా ఘనంగా జరుపుకుంటారు.

పండుగ కథ

తెలంగాణ ప్రాంతాన్ని రాష్ట్రకూట రాజులు పరిపాలించేవారు. వారి వద్ద వేములవాడ చాళుక్యలు సామంతులుగా ఉండేవారు. చోళులకు, రాష్ట్రకూటులకు యుద్ధం జరిగినప్పుడు ఈ చాళుక్యలు రాష్ట్రకూటులకు మద్దతుగా నిలిచారు. క్రీస్తు శకం 973లో ఈ చాళుక్యరాజైన తైలపాడు రాష్ట్రకూటులకు చివరి రాజుగా వ్యవహరించిన కర్కుడిని హతంచేసి కల్యాణి చాళుక్య రాజ్యాన్ని నెలకొల్పాడు. ప్రస్తుత తెలంగాణ ప్రాంతాన్ని తైలపాడు రాజే పరిపాలించేవాడు. క్రీస్తు శకం 997లో తైలపాడు మరణించడంతో అతని కుమారుడైన సత్యాస్రాయుడు రాజపీఠాన్ని అధిష్టించాడు. అప్పటి వేములవాడ(ప్రస్తుత కరీంనగర్ జిల్లా)లో ప్రసిద్ధి చెందిన రాజరాజేశ్వర ఆలయం ఉండేది. ఆపదల్లో ఉండేవారికి రాజరాజేశ్వరి అండగా ఉంటుందని అప్పటి ప్రజలు నమ్మేవారు. ప్రజలే కాదు చోళరాజు పరాంతక సుందరచోళా కూడా రాష్ట్రకూటుల నుంచి ఆపద తలెత్తినప్పుడు రాజరాజేశ్వరికి భక్తుడిగా మారిపోయాడు. రాజరాజేశ్వరే తనను కాపాడిందని నమ్మిన పరాంతక సుందర చోళ తన కుమారుడికి రాజరాజ అని నామకరణం చేశాడు. ఆ రాజరాజ చోళానే క్రీస్తు శకం 985 నుంచి 1014 వరకు రాజ్యాన్ని పరిపాలించాడని చరిత్ర చెబుతోంది. అతని కుమారుడైన రాజేంద్రచోళ సత్యాస్రాయపై జరిపిన యుద్ధానికి సేనాధిపతిగా వ్యవహరించి విజయం సాధించాడు. ఆ విజయానికి గుర్తుగా రాజేశ్వరి ఆలయాన్ని కూల్చేసి అందులోని భారీ శివలింగాన్ని తన తండ్రికి బహుమతిగా ఇచ్చాడు. తన కొడుకు ఇచ్చిన శివలింగం కోసం క్రీస్తు శకం 1006లో ఏకంగా ఓ ఆలయ నిర్మాణాన్ని చేపట్టాడు రాజరాజ చోళ. క్రీస్తు శకం 1010లో నిర్మాణం పూర్తయ్యాక భారీ శివలింగాన్ని బ్రిహదేశ్వరాలయంలో ప్రతిష్టించాడు. తమ రాజ్యంపై దాడి చేసి దోచుకున్న సొమ్ముతోనే బ్రిహదేశ్వరాలయ నిర్మాణాన్ని చేపట్టినట్టు కూడా తమిళ శిలాశాసనాల్లో చోళ రాజులు చెప్పారు. ఇప్పటికీ వేములవాడలోని భీమేశ్వరాలయ శివలింగానికి , బ్రిహదేశ్వరాలయంలోని శివలింగానికి మధ్య సారూప్యతను చూడచ్చు. వేములవాడ నుంచి శివలింగాన్ని పార్వతి నుంచి వేరుచేసి తంజావూరుకు తరలించినందుకు తెలంగాణ ప్రజల మనసు కలచివేసింది. బృహదమ్మ(పార్వతి) నుంచి శివలింగాన్ని వేరుచేసినందుకు గాను, తమ దు:ఖాన్ని చోళులకు తెలియజేస్తూ మేరూ పర్వతంలా పూలను పేర్చి బతుకమ్మను నిర్వహించడం మొదలుపెట్టారు తెలంగాణవాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.

బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో,






సంగీతం'. అంతా భక్తి సంగీతం అన్నమాట. మొహమ్మద్ తుగ్లకను? మనం చరిత్ర చదివో చదవకో, 'పిచ్చి తుగ్లక' అని స్టాంప్ అంటించి దులుపుకున్నాం. కానీ, ఆయన దర్బార్ లోనూ సంగీతం పొంగి పొర్లింది. ఆ 'తుగ్లక'గారి దర్బారులో అలనాటి గొప్ప గాయకుడు 'అమీర్ షమ్స్ ఉద్దీన్ తబ్రీజీ ' ఉండేవాడు. అలానాటి 'దేవ్‌గఢ్' (నేటి 'ఔరంగాబాద్' సమీపానున్న 'దౌలతాబాద్' కోట) దగ్గర 'తరబాబాద్'అనే 'చౌపట్ బజార్' ఉండేది. పగలు మూడు గంటల్నుంచి తెల్లారే దాకా అక్కడ 'అరబీ - ఇరానీ - హిందూస్థానీ' సంగీతం ప్రముఖంగా ఉత్తర భారత దేశాలలో జోరందుకుంది. అలనాటి మధుర, అయోధ్య, బనారస్, లక్నో ప్రముఖమైన 'సంగీత క్షేత్రాలు'. షాజహాన్ కాలంలో సంగీతం మీద 'షమ్స్ - ఉల్ - అస్వాత్' అనే మొదటి గంథం రాశారట. రెండో అక్బర్ కాలంలో 'మీర్జాఖాన్', సంస్కృత పండితుల సాయంతో 'తుహఫా - తుల్ - హింద్' అనే గొప్ప గ్రంథం రచించాడు. అందులో జ్యోతిష్యం, సాముద్రికం, కోకశా?స్త్రం, నాయికా భేదం, ఇంద్రజాలం వంటి విషయాలతో పాటు అలనాటి సంగీతం ముచ్చట్లున్నాయి.

భారతీయ సంగీతం:

భారతీయ సంగీత శాస్త్రం గురించి ఫారసీలో నవాబ్ 'ఆసఫ్ - ఉద్దౌలా' శాసనకాలంలో రాసిన 'ఉసూల్ - ఉల్ - నగమాత్ - ఉల్ - ఆసిఫియా' గొప్ప గ్రంథం. ఇప్పుడు ఒకటో - రెండో ప్రతులు, అవీ ఏ మ్యూజియంలోనో ఉండొచ్చు. 'వాజిద్ అలీషా??' జమానా వచ్చే సరికి లఖ్నోలో కదర్‌పియా రచించిన 'ఠుమ్రీ'లు గల్లీ గల్లీలోని 'ఆమ్ ఆద్మీ' కోసం పసందుగా నిలిచిపోయాయి. ధృపద్ - హోరీల కన్నా ఖమాజ్ - ఝింఝోటీ - భైరవీ - సునిద్రా - తిలక - కామోద్ - పీలూ లాంటి రాగాల స్వరాలు పాపులర్ అయిపోయాయి. సర్వసామాన్యులు కూడా 'ఠుమ్రీ'లు గున్‌గానాయించేవారు.

ఆ కాలంలో హిందూస్థానీ రాగ రాగినీలు, ముఖ్యంగా భైరవీ రాగం అక్షరాలా లఖ్నో 'తెల్ల ఖర్బూజా'లంత జనరంజకాలు. ఎంతో ప్రజాదరణ పొందాయి. పెళ్ళిళ్ల సీజన్ వచ్చిందంటే చాలు 'జులూస్' (ఊరేగింపు) లో 'ఢోల్ -తాషా', 'రోషన్ చౌకీ', - 'నౌబత్' - 'తురహీ - కర్నా (శంఖం) ' - 'ఢంకా-బిగుల్' - 'అంగ్రేజ్ ఆర్గన్' ఉండాల్సినవే. అలా, అలనాడు సంగీతం మామూలు మనిషి ఇంట్లో, ఒంట్లో సుతారంగా ఒదిగిపోయింది. అక్బర్ పాదుషా కాలంలో సంగీతం మూడు పువ్వులు- ఆరు కాయల్లా వెలిగిపోయింది. కొన్ని వెలుగులు 'రాగ్ - దీప్' తాలూకు మహనీయుడైన 'సంగీత్ సామ్రాట్ తాన్‌సేన్'వి. మనం కూడా మరిచిపోలేదు (చాలామంది రసికులకు 'బైజుబావరా' జ్ఞాపకం వుండొచ్చు ఇంకా). ఎటొచ్చీ - ఔరంగజేబు చూపుల్లో, మనసుల్లో సంగీతం లాంటి రమ్యతలు అంతగా పొసగలేదు. ఆయనకు నచ్చిందల్లా ఒక్కటే. గెలిచిన చోటల్లా 'నౌబత్'లను జోరుగా వాయించడం. మన హైదరాబాద్ 'నౌబత్ పహాడ్'మీది సంగీతం అలనాటి 'నగరాల మోతే'!

ఆధునిక సంగీతం:

చూస్తూ చూస్తూ ఆధునిక కాలం వచ్చేసింది. వాద్యసంగీతం, లలిత సంగీతం కూడా మామూలు మనుషుల గుండెలకు చేరువైపోయాయి.

భరతుడి 'నాట్యశాస్త్రం', జయదేవుడి 'గీతాగోవిందం'ల చోటే ఠుమ్రీ, గజల్, అభంగ్, భజన గీతాలు పాపులర్ అయిపోయాయి.

ఆత్మ పల్లవించే పదవలా, వెచ్చని పాటలతో, వెండి అలలపై నిద్రిస్తున్న రాజహంసలా అలనాటి సినిమా సంగీతం - ఆ తర్వాత నేటి రణగొణ ధ్వనులతో నిండిన, గల్లీ గల్లీలో సునామీలా దద్దరిల్లే లొల్లి సంగీతం వచ్చింది.

షహ్నాయి, సంతూర్, వేణువు, వయొలిన్, సితార్ ల అద్భుత లయలతో పాటు సింఫొనీ, సొనటా, కన్సర్ట్, క్వార్టెట్, ర్యాంప్, బీటల్స్ కూడా వచ్చాయి.

మన యువతీ యువకులు జానా బెత్తెడు గుడ్డలేసుకుని పిచ్చెక్కినట్టు చిందులేశారు. ఎంతసేపని ఎగురుతారు? చిందులేస్తారు? అలసీసొలసీ, సంగీతం గురించైనా ఆలోచిస్తున్నారా? సంగీతం ఒక మహత్తర ప్రవాహం. అది ఒక మహా తరంగం. ప్రతి మదిని దోచే మనోహర తరంగం.

శాస్త్రీయ సంగీతం గురించి ఏమాత్రం అవగాహన లేకున్నా సంగీతం అంటే అంతో ఇంతో తెలుసుకోవాలనే కుతూహలం ఉన్న పాఠకులకు ఇక్కడ సవినయంగా చిన్న మనవి.

సంగీతాన్ని ఆస్వాదించడానికి 'స-రి-గ-మ'ల ప్రవేశం, సంగీత జ్ఞానం ఏమాత్రం అవసరం లేదు. 'తామెచ్చింది రంభ' అన్నట్లు 'మనసుకు నచ్చిందే సంగీతం'. దట్స్ ఆల్!!

శాస్త్రీయ సంగీతం:

శాస్త్రీయ సంగీతం - నానా విధ పుష్ప ఫల జాతుల అందమైన చిక్కటడవి అనుకుంటే లలిత సంగీతం పరిమళాల పూల మొక్కలున్న చిరు ఉద్యానవనం.

శాస్త్రీయ సంగీతం ఇంతెత్తు అలల మహాసముద్రం. లలిత సంగీతం మనసైన గుండెల కోసం పలకరించే 'తామర కొలను'.

శాస్త్రీయ సంగీతంలో 'రాగం' విస్తృతంగా, సంపూర్ణంగా దర్శనమిస్తుంది. లలిత సంగీతంలో రాగంలోని ఒక భాగం సొగసైన భంగిమతో శ్రావ్యమైన నాద లహరులను సృష్టిస్తుంది. అన్నింటిలోనూ ఉంది 'శృతి' - 'లయ'!!

మన దేశంలో దాదాపు ఉత్తరాదిలో వ్యాపించి ఉన్నది

# ప్రపంచ సంగీత దినోత్సవం




ప్రపంచ సంగీత దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21 జరుపుకుంటారు. ఇది మొదటిసారిగా ఫ్రాన్స్లో 1982లో ప్రారంభించబడింది. ప్రతి సంవత్సరం జూన్ 21 జరుపుకుంటారు. ఇది మొదటిసారిగా ఫ్రాన్స్ లో 1982లో ప్రారంభించబడింది.

సంగీతం

సంగీతం – ఒక అద్భుతం! సృష్టిలో దాని స్థానం అద్వితీయం. మనుషులేం ఖర్మ? దేవతలు సైతం సంగీతాన్ని వదలలేకపోతుంటారు. ఒక్కోసారి వేణువు, ఒక్కోసారి డమరుకం సాయంతో సంగీత సాధన జరిగిపోతూ ఉండేది. అందువల్లే కాబోలు, చదువుల తల్లి 'సరస్వతీ దేవి'కి కూడా ఓ చేతిలో పుస్తకం వుంటే – మరో చేతిలో వీణ అలంకరించింది. సంగీతంలో కావాల్సిన వారికి శక్తి, రక్తి, భక్తి దొరుకుతుంది. విశ్వజనీనంగా మాట్లాడే శక్తి కేవలం 'సంగీతానికే వుందన్నది నిర్వివాదాంశం! సంగీతం మానవుల సర్వసామాన్య భాష! ప్రపంచంలో ఎలాంటి ఎల్లలూ లేకుండా స్వైర విహారం చేసేది సంగీతమే!

రాతియుగం నుంచి కంప్యూటర్ యుగం దాకా సంగీతం స్వేచ్ఛగా రాజ్యమేలుతున్నది – అనే సత్యాన్ని గుర్తించాలి .

రాతి యుగం:

అసలు గుడ్డలూ, స్టైల్లూ, ఫ్యాషన్లూ లేని పాషాణయుగం. మనిషి డ్యూటీ 'వేట'. కడుపు నింపడం. రాయితో రాయి ఢకొ?న్నప్పటి 'ఠక... ఠక', రాయి నీటిలో పడ్డప్పటి 'బుడుంగ్', జంగల్లో మంగల్ చేసే సెలయేటి గలగలలు, చెట్ల ఆకుల గరగరలు, నీలాకాశంలో రివ్వున ఎగిరిపోయే పక్షుల కిలకిలా రావాలు, పాపాయి నోటి 'ఉంగ్వాcc ఉంగ్వాcc' ల తొలి రాగాల్లో సంగీతాన్ని గమనించారు. పాషాణ యుగంలోని మన పూర్వజులు.

క్రీ.పూ 5000–6000 వైదిక కాలంగా భావిస్తే – మన నాలుగు వేదాలను సకల కళల 'గంగోత్రి'గా భావించక తప్పదు.

వేదాలు అపౌరుషేయాలు. ముఖోద్గతం చేసి ఇంకొక తరానికి అందించబడ్డాయి.

వేదాల్లో 'రుచ'లు. సంగ్రహం సామవేదం. అన్నీ గేయ స్వరూపాలే!

మధ్యయుగం:

మధ్య యుగంలో (క్రీ.శ. 800 – 1800) రాగ సంగీతం మొగ్గలేసింది. ఆ తర్వాత సంగీతంలో 'ఖయాల్ గానం'... 'వాద్యగానం' ప్రజాదరణ పొందసాగాయి. ఖైబరు కనుమల నుండి జోరుగా మొగలాయీ దండయాత్రలు సాగాయి. వారి వెంట కత్తులూ, కఠార్లతో పాటు 'యుద్ధ పిపాస' ఏమాత్రం లేని అరబ్బీ, ఫారసీ, ఇరానీ సంగీతం కూడా వచ్చింది మనదేశంలోకి. తన చుట్టూ ఎల్లల వలయాలు సృష్టించుకోలేని, సంగీతం మెల్లమెల్లగా ఇక్కడి సంగీతంతో మమేకమైంది.

కవ్వాలి' అలా అక్కణ్ణించే వచ్చి నేడు సినిమా తెరమీదా, మన సమాజంలోనూ విడదీయలేని భాగమైపోయింది. నేటికీ 'ఉర్స్' ఉన్నచోట 'కవ్వాలి' ఉండాల్సిందే! సారంగీ, సరోద్ – చంగ్ షంనాయీ – బర్బత్ – రబాబ్ లూ అక్కడివే! హాయిగా ఇక్కడివైపోయి సన్నాయి నొక్కలు సాగిస్తూ నవ్వుకున్నాయి.

ముస్లిమ్ సంగీతం:

ముస్లిమ్ సంగీతంలో ఆద్యుడు 'ఇబ్నే – ముసం?? –హాజ్'. ఇరాకలో?ని 'అబ్బాసీ దర్బాల్'లోని అరబ్బీ, ఫారసీల సంగీతాన్ని కలుపుకుని 'ఇరానీ సంగీతం' రూపంలో ప్రపంచం నిండా వ్యాపించింది. ఇరానీ 'కవ్వాల్' సంగీతంలోని 'జంగులా' – 'జీఫ్' – 'షాహనా' – దర్బారీ' – 'జిలా' (ఖవజ్) మెల్లమెల్లగా మన సంగీతంలో కలిసిపోయాయి. 'అమీర్ ఖుస్రో' రెండు సంగీతాల మేళవాన్ని 'అందమైన సంగీత మిశ్రమం'లా తయారు చేశాడు. 'సితార్' నిర్మాణం ఆయనదే అని చెప్పుకుంటారు. ముస్లిమ్లది 'సూఫీ సాంప్రదాయ సంగీతం'. అంతా భక్తి సంగీతం అన్నమాట. మొహమ్మద్ తుగ్లకను? మనం చరిత్ర చదివో చదవకో, 'పిచ్చి తుగ్లక' అని స్టాంప్ అంటించి దులుపుకున్నాం. కానీ, ఆయన దర్బార్ లోనూ సంగీతం పొంగి పొర్లింది. ఆ 'తుగ్లక'గారి దర్బారులో అలనాటి గొప్ప గాయకుడు 'అమీర్ షమ్స్ ఉద్దీన్ తబ్రేజీ ' ఉండేవాడు. అలానాటి 'దేవ్గఢ్' (నేటి 'ఔరంగాబాద్' సమీపానున్న 'దౌలతాబాద్' కోట) దగ్గర 'తరబాబాద్'అనే 'చౌపట్ బజార్' ఉండేది. పగలు మూడు గంటల్నుంచి తెల్లారే దాకా అక్కడ 'అరబీ – ఇరానీ – హిందూస్థానీ' సంగీతం



తెలంగాణవాసులు. అలా ప్రతి ఏడాది బతుకమ్మను జరపడం ఆనవాయితీగా మార్చుకున్నారు. దాదాపు 1000 సంవత్సరాల నుంచి బతుకమ్మను తెలంగాణవాసులు జరుపుకుంటున్నారు. బతుకమ్మ పేరు కూడా బృహదమ్మ నుంచి వచ్చినదే. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు తెలంగాణ వాసులు.

బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్ద పండుగ. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు "బొడ్డెమ్మ" (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు.

బతుకమ్మ పండుగః

జానపదులు తమసంతు దక్కాలని అమ్మదేవతలకు మొక్కుకునే ఆనవాయితీ పురాతనమైనది. పుట్టిన పిల్లలను చల్లగా చూడమని అమ్మదేవతల ముందు కట్టిన ముడుపులు, మొక్కులు చెల్లించుకుంటారు. కొంతమంది పుట్టినపిల్లలు పుట్టినట్లు చనిపోతుంటే, పిల్లలు పుట్టిన వెంటనే పెంట మీద వేసి తెచ్చుకుని 'పెంటమ్మ లేదా పెంటయ్య' అని పేరు పెట్టుకుంటారు. మరి కొందరు పుట్టినపిల్లల్ని ఎవరికైనా ఇచ్చి 'బిచ్చంగా' తిరిగియ్యమని కోరుకుంటారు. అట్లా తీసుకున్న పిల్లలకు 'భిక్షపతి,భిక్షమ్మ'లని పేరు పెట్టుకుంటారు. వాళ్ళే బుచ్చపతి, బుచ్చమ్మలుగా పిలువబడు తుంటారు. ఇట్లాంటి సందర్భాల్లోనే బతుకనిపిల్ల బారెడనే సామెతలు పుట్టాయి. పిల్లల్ని బతికించమనే వేడుకునే దేవతల్లో మన బతుకమ్మ ఒక దేవత. ఆ దేవత వరాన బతికితే బతుకమ్మ, బతుకయ్యలని పేర్లు పెట్టుకుంటారు. సమ్మక్క మేడారంలో బతుకయ్య పేరున్న వాళ్ళు ఇపుడు కూడా వున్నారు.

ఈ పూలపండుగ బతుకమ్మ ఎంగిలిపూలతో మొదలుపెట్టి సద్దులబతుకమ్మతో ముగిసిపోతుంది. బొడ్డెమ్మపండుగ నాడు 'బొడ్డెమ్మ బొడ్డెమ్మా వలలో , బిడ్డాలెందారే.. వలలో' అని పాడే పాట సంతానం గురించే కదా. నాటి రోజుల్లో నీళ్ళాడే(ప్రసవ)సమయాల్లో శిశుమరణాలు జాస్తిగా వుండేవి. నీటిరేవులే ఆనాటి తల్లులకు ప్రసూతిస్థలాలు. నీళ్ళల్లో ప్రసవించే సమయంలో తల్లులు తమసంతు బతికినందుకు ప్రతీకగా నీటివారనపెరిగే తంగేడు, గునుగు పూలముద్దలను నిమజ్జనం చేసివుంటారు. ఆ తల్లుల ఆచారమే బతుకమ్మపండుగగా మారివుంటుంది. ఇది తెలంగాణా ప్రాంతానికే చెందడం మనగొప్పసంస్కృతికి సాక్ష్యం. ఎవ్వరికన్న ఐదారుగురు కన్నా ఎక్కువమంది పిల్లలుంటే ఆ తల్లిని గౌరవించేవాళ్ళు. మానవజాతి పిల్లలవల్లనే కదా ఇన్ని వేలయేండ్లుగా మనగలిగింది. అందుకే తల్లికంత గౌరవం. అమ్మతనంమీద భక్తి. ఆ భక్తే అమ్మదేవతలను కల్పించింది. పూజించింది. అమ్మదేవతలపూజల్లో ఒక ఆరాధనారూపమే మన బతుకమ్మ.

బౌద్ధంలో ముందు చెడ్డదేవతగా, పిల్లల్ని ఎత్తుకపోయే రాక్షసిగా పిలువబడ్డ హారీతి బుద్ధునివల్ల మంచిదానిగా, పిల్లల్ని రక్షించే దేవతగా మారిపోయింది. ఆమెనే పిల్లలదేవతగా కొలుస్తారు. పుట్టిన తమ పిల్లలు బతుకాలని, రోగాలు, రొష్టులు లేకుండ వుండాలని హారీతిని ఆరాధించేవారు. ఈ దేవతను గురించి బౌద్ధజాతకకథల్లో చదువగలం. వివిధ చారిత్రకదశల్లో ఈ దేవత విగ్రహాలు వేర్వేరు రూపాల్లో అగుపిస్తున్నాయి. చాళుక్యులు తమను తాము హారీతిపుత్రులుగా శాసనాల్లో చెప్పుకున్నారు. 2వ శతాబ్దంలో ఇక్ష్వాకుల కాలంనుండి హారీతి శిల్పాలు కనిపిస్తున్నాయి. 12వ శతాబ్దందాకా శాసనాల్లో హారీతిపేరు ప్రస్తావించబడ్డది. పిల్లల్ని బతికించే దేవత హారీతినే బతుకమ్మగా భావించినారేమో.

కూష్మాండిని దేవతకు ప్రతీకగా గుమ్మడిపువ్వును పూజించే ఆచారమే బతుకమ్మ పండుగగా మారిందని కొందరి అభిప్రాయం. మనపూర్వీకులు ఇనుము–ఉక్కు తయారీకి తంగేడుచెక్కను వాడేవారని నేను విన్నాను. తోలుతయారీకి తంగేడు ఎంత అవసరమో అందరికి తెలుసు. గునుగుకు నీళ్ళను శుభ్రపరిచే గుణముంది. తమకు నిత్యజీవితాసరాలైన తంగేడు, గునుగుపూలతో మనపూర్వీకులు తమ అమ్మదేవత(కూష్మాండిని?)ని పూజించే రూపమే పరిణామంలో జాతరగా మారివుంటుంది. గునుగు, తంగేడుపువ్వులతో కొప్పురం రూపంలో పూలబతుకమ్మను పేర్చి, శిఖరం లేదా సిగమీద గుమ్మడి పువ్వుంచి, పసుపు, కుంకుమలతో అలంకరిస్తారు. పూజపువ్వులను తొక్కుట్లవెయ్యని ఆచారమే బతుకమ్మలను నీళ్ళలో వదిలే సంప్రదాయమైంది.

దసరా పండుగ సందర్భంగా కొలిచే హిందూదేవత నవదుర్గారూపాల్లో కూష్మాండిని ఒకటి. ఎనిమిదవ రోజున కూష్మాండినిని అర్చిస్తారు. అదేరోజు బతుకమ్మలాడుతారు. కొన్ని ప్రాచీన ఆచారాలను మతాలు స్వంతం చేసుకున్న క్రమం చరిత్రలో కనిపిస్తుంది మనకు. ఈ పండుగకు కూడా కులాల మసిపూయడం అనాచారం. ఇది ఎక్కువ (పెద్దకులాల) వాళ్ళ పండుగ కాదు తక్కువ(చిన్నకులాల,జాతుల) వాళ్ళదే. గిరిజనులదే. తొలి మొలకలను, తొలిపూతను కొలిచే ఆచారం గిరిజనులదే. పువ్వంటే రేపటి ఫలమని వాళ్ళకు తెలుసు. ఆడపిల్లలను, పువ్వుల్ని కొలిచే పండుగే మన బతుకమ్మ. ఈ

దసరా పండుగ సందర్భంగా కొలిచే హిందూదేవత నవదుర్గారూపాల్లో కూష్మాండిని ఒకటి. ఎనిమిదవ రోజున కూష్మాండినిని అర్చిస్తారు. అదేరోజు బతుకమ్మలాడుతారు. కొన్ని ప్రాచీన ఆచారాలను మతాలు స్వంతం చేసుకున్న క్రమం చరిత్రలో కనిపిస్తుంది మనకు. ఈ పండుగకు కూడా కులాల మసిపూయడం అనాచారం. ఇది ఎక్కువ (పెద్దకులాల) వాళ్ళ పండుగ కాదు తక్కువ(చిన్నకులాల,జాతుల) వాళ్ళదే. గిరిజనులదే. తొలి మొలకలను, తొలిపూతను కొలిచే ఆచారం గిరిజనులదే. పువ్వంటే రేపటి ఫలమని వాళ్ళకు తెలుసు. ఆడపిల్లలను, పువ్వుల్ని కొలిచే పండుగే మన బతుకమ్మ. ఈ పండుగకు మతం లేదు. మతాచారాలు రుద్దబడ్డాయి. మనప్రాంతంలో కూష్మాండిని ఆరాధన జైనులవల్ల వచ్చింది. జైనమతానుయాయులైన కాకతీయులవల్ల ప్రోత్సహించబడ్డది. జైనంలో 22వ తీర్థంకరుని శాసనదేవత, యక్షిణి అంబిక(అంబ=అమ్మ) లేదా కూష్మాండిని (గుమ్మడితీగె, గుమ్మడిపువ్వు). ఈమె ప్రతిమాలక్షణంలో చేతుల్లో ఫలాలతో, ఇద్దరు పిల్లలతో,మామిడిచెట్టుకింద కూర్చొనివున్నట్టు వుంది. అంబిక కూడా ఒక అమ్మదేవతే. ఈ దేవతలకు ప్రతిమారూపాలు క్రీ.శ.5వ శతాబ్దం నుంచే కల్పించబడ్డాయి. అంతకు ముందున్నట్టు చారిత్రకాధారాలు లేవు.

బతుకమ్మల తయారీలో కూడా చాలా భేదాలు కనిపిస్తాయి. బతుకమ్మలు స్తూపాల ఆకారంలో వుంటాయి. లింగాల



తయారీలో కూడా ఇటువంటి సంప్రదాయముందని చాలాచోట్ల చెప్పబడింది. పూర్వం బౌద్ధులు తమ ఆరాధనలో భాగంగా చేసుకున్న స్తూపాలను పూలు, మట్టి, ఇసుక, పేడ, రాయి, ఇటుకలతో తయారుచేసుకునేవారు. బౌద్ధభిక్షుకులు నిరంతరం ప్రయాణిస్తుండడం వల్ల స్తూపారాధనకు తమకు దొరికిన వాటినే స్తూపాలుగా చేసుకుని బుద్ధునికి ప్రతీకగా నమస్కరించేవారు. పూలు, ఇసుక, మట్టి, పేడ స్తూపాలను నీటిలో కలిపేసేవారు మర్యాదగా. వాళ్ళు తిరుగాడిన ప్రదేశాల్లోని ఎన్నో వాగులు, ప్రవాహాలు భిక్కేరులుగా పిలువబడుతున్నది ఒక్క తెలంగాణలోనే. అందువల్లనే తొలుత బౌద్ధులైన గిరిజనులు, వనజనులు ఈ ఆచారాన్ని కొనసాగించివుంటారు. దానికి వారి కోరికలు మన్నించిన అమ్మదేవతకు ప్రతీకగా తర్వాత చేసుకుని వుంటారు. పిదప కాలాల్లో వచ్చిన మతపరిణామాలవల్ల ఈ దేవతలను తమ,తమ మతదేవతలుగా చేసుకున్నారు. ఆ దేవతలే బౌద్ధంలో హారీతిగా, జైనంలో ఆమ్రకూష్మాండినిగా, హిందూమతంలో అంబికగా పూజింపబడ్డారు. తెలంగాణాలో అతిప్రాచీనమైన అమ్మదేవతల ఆరాధనమే తల్లులరూపంలో ఏ దేవతవచ్చినా తమదేవతల్లో కలుపుకున్న సంప్రదాయమే బతుకమ్మజాతరగా నిలిచిపోయింది. దసరాపండుగతో బతుకమ్మను కలుపడం, అమ్మదేవతలను కాకుండా పితృదేవతలను పూజించే ఆచారంగా మారడం 'పెత్రామాస'(పితృ అమావాస్య)ను ఈ పండుగలో చేర్చడం తర్వాతి కాలాల్లో వచ్చిన పరిణామమే.

జనపదుల ఆచారాలు చాలా ప్రాచీనమైనవి. అవి వేలయేండ్ల పూర్వపువి. ఒక్కో జాతికి, ప్రాంతానికి పరిమితమైనవి. బతుకమ్మ మనకు, మన తెలంగాణాకే పరిమితమైంది. ప్రపంచంలో మరెక్కడా లేని పూలపూజ మన సంస్కృతి. బతుకమ్మ జానపదుల పండుగ. బతుకమ్మ ఆటలో గుస్సాడి నృత్యం, చప్పట్లలో జానపదుల పాట, ఆటల కలయిక మనమూలాలను ఎరుకపరిచే మంచిసంప్రదాయం. బతుకమ్మ అచ్చతెలుగు మాట. దాన్ని సంస్కృతీకరించి పౌరాణికం చెయ్యొద్దు.

ఆంధ్ర దేశంలో ఎక్కడా లేక పోయినా..ఇప్పటికి గుంటూరుజిల్లా మాచవరం లో జరుగుతుంది...

ఆంధ్ర దేశంలో ఎక్కడా ప్రచారంలో లేక పోయినా ఒక్క తెలంగాణాలో మాత్రమే విశేష ప్రచారాన్ని పొందిన బతుకమ్మ పండుగ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి మహార్నవమి వరకు తొమ్మిది రోజులు ఈ పండుగ జరుగుతుంది. దీనిలో భాగంగా మొదటి ఎనిమిది రోజులూ, పెళ్ళికాని ఆడపిల్లలు ఆడుకుంటారు. దీనిని బొడ్డెమ్మ అంటారు. తొమ్మిదవ రోజున మాత్రం చద్దుల బతకమ్మ అంటారు. బకతమ్మ పండుగ ఆశ్వయుజ మాసంలో రావడం వల్ల వర్ష ఋతువుతో విండిన చెరువులు, తొణికస లాడుతూ వుంటాయి. పండి ఒరిగిన జొన్న చేలూ, పచ్చగా పెరిగే పైరు సంపద, విరబూసిన చెట్లతో ప్రకృతి సౌందర్యమయంగా వుంటుంది. ఈ పండుగ రోజుల్లో పుట్ట మన్నుతో ఒక బొమ్మను చేసి, బహుళ పంచమి నాడు దానిని ప్రతిష్ఠించి దాని పైన, ఒక కలశాన్ని వుంచి, కలశంపైన పశుపు ముద్దతొ గౌరమ్మను నిలిపి పూలతోనూ, పసుపుతోనూ అలంగ రిస్తారు. ఈ విధంగా ప్రతి ఇంటిలోనూ చేయక పోయినా, గ్రామానికి ఒక గృహంలో చేసినా సరి పోతుందని వారి అభిప్రాయం.

బొడ్డెమ్మను నిలిపిన తరువాత ఆ వాడలో వున్న ఆడపిల్లలందరూ అక్కడ గుమికూడుతారు. ఈ వినోదాన్ని చూడడానికి పెద్ద లందరూ వస్తారు. ఇలా ఎనిమిది రోజులూ కన్నె పడచులు ఆడుకుంటారు. తరువాత నవమి రోజున కోడి కూసే సమయాన స్త్రీలు లేచి, పరిసరాలన్నీ తిరిగి రకరకాల పూలు సేకరించి గోరు వెచ్చని జీడిగింజల నూనెతో తలంటి పోసుకుని నూతన వస్త్రాలు





1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు.ళి3రి ఆ రోజును స్వాతంత్ర్య దినో?త్సవంగా వ్యవహరించారు. ఐతే దేశ స్వాతంత్ర్య దినం బ్రిటీషర్లు స్వయంగా నిర్ణయించడంతో నెహ్రూ తదితర జాతీయోద్యమనేతలు జనవరి 26ను దేశ గణతంత్ర దినోత్సవంగా చేశారు.

వేడుకలు:

గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ప్రభుత్వం, ప్రజలు ఘనంగా నిర్వహిస్తూంటారు. జనవరి 26 తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవు దినంగా ప్రకటిస్తారు. దేశరాజధాని న్యూఢిల్లీలో జెండా ఎగరేసి ప్రసంగిస్తారు. విశాలమైన గ్రౌండ్ లో దేశంలోని ఎన్నెన్నో రాష్ట్రాలను, ప్రభుత్వ శాఖలను ప్రతిబించేందుకు వీలుగా వివిధ రాష్ట్రాల చిహ్నాలతో పెరేడ్ చేయిస్తారు. 2015 గణతంత్ర దినోత్సవంలో ముఖ్య అతిథిగా అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా పాల్గొన్నారు.

ఈ సంవత్సరం కోవిద్ కారణంగా చాలా మార్పులు చేశారు....

2021 జనవరి 26వ తేదీన జరిగే రిపబ్లిక్ పరేడ్ లో జరిగే విన్యాసాలు.... ..

1.భారత వైమానిక దళంలో (ఐఎఫ్) చేర్చుకున్న రాఫెల్ ఫైటర్ జెట్‌లు తొలిసారి కవాతులో పాల్గొంటాయి. వైమానిక దళం ఇప్పటివరకు ఫ్రాన్స్ నుండి ఆదేశించిన 36 రాఫెల్ జెట్లలో 11 ని ప్రవేశపెట్టింది.

2. కవాతులో మొదటిసారి మహిళా ఫైటర్ పైలట్ పాల్గొనడం జరుగుతుంది. భారతదేశపు మొట్టమొదటి మహిళా ఫైటర్ పైలట్లలో ఒకరైన ఫ్లైట్ లెఫ్టినెంట్ భావానా కాంత్, యొక్క పట్టికలో ఒక భాగం, ఇది లైట్ కంబాట్ ఎయిర్క్రాఫ్ట్ , లైట్ కంబాట్ హెలికాప్టర్ మరియు సుఖోయ్ -30 ఫైటర్స్ యొక్క మాక్-అప్లను ప్రదర్శిస్తుంది. 3. 122 మంది సైనికులతో కూడిన బంగ్లాదేశ్ సాయుధ దళాల బృందం కవాతులో పాల్గొంటుంది. ఆర్-డే కవాతులో పాల్గొన్న మొదటి రెండు విదేశీ దేశాలు ఫ్రాన్స్ (2016) మరియు యుఎఇ (2017).

4. ఉత్తర ప్రదేశ్ యొక్క పట్టికలో ప్రస్తుతం ఆలయ పట్టణం అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామ్ ఆలయం యొక్క ప్రతిరూపం ఉంటుంది. ఈ ఆలయ నిర్మాణానికి మార్గం సుగమం చేస్తూ సుప్రీంకోర్టు 2019 నవంబర్‌లో దశాబ్దాలుగా ఉన్న భూ వివాద కేసును ముగించింది.

ఈ సంవత్సరం 2021జనవరి 26వ తేదీన జరిగే పరేడ్ లో మార్పులు :

బ్రిటిష్ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ భారతదేశానికి రాకపోవడంతో ఐదు దశాబ్దాలకు పైగా ముఖ్య అతిథి లేకుండా మొదటి ఆర్-డే పరేడ్ అవుతుంది. మొదట భారతదేశ ఆహ్వానాన్ని అంగీకరించిన జాన్సన్, యునైటెడ్ కింగ్‌డమ్‌లో కోవిడ్ -19 కేసులు వేగంగా పెరగడం వల్ల తన పర్యటనను రద్దు చేసుకోవలసి వచ్చింది. దీనికి ముందు 1952, 1953 మరియు 1966 లో కవాతుకు భారతదేశానికి ముఖ్య అతిథి లేరు.

. గత సంవత్సరం అనుమతించిన 150,000 నుండి ప్రేక్షకుల సంఖ్య 25,000 కు తగ్గించబడింది. మీడియా వ్యక్తుల సంఖ్యను కూడా 300 నుండి 200 కు తగ్గించారు.

3. కవాతు, మునుపటి సంవత్సరాలకు భిన్నంగా, సి-షడ్భుజి ఆఫ్ ఇండియా గేట్ వద్ద ఉన్న నేషనల్ స్టేడియం వరకు మాత్రమే వెళ్తుంది. పట్టిక మాత్రమే ఎర్ర కోటకు వెళ్తుంది.

4. పూర్తిగా రద్దు చేయబడిన సంఘటనలలో మాజీ సైనికులు మరియు మహిళలు అనుభవజ్ఞుల కవాతు, అలాగే సైన్యం మరియు సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ (సిఎపిఎఫ్) సిబ్బంది మోటారుసైకిల్ విన్యాసాలు ఉన్నాయి.

5. ఇండియా గేట్ పచ్చికలో 15 ఏళ్లలోపు పిల్లలను అనుమతించరు. అలాగే, ఈ సంవత్సరం పాఠశాల పిల్లలకు ఎటువంటి ఆవరణ ఉండదు.

# భారత రాజ్యాంగం అమలైన రోజు (జనవరి 26)

72వ రిపబ్లిక్ దినోత్సవం జనవరి 26వ తేదీన 2021న ఘనంగా జరుపుకొంటున్నాము. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశపరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారు.భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని ఆ రోజే ప్రకటించుకుంది. అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారు.డాఎ బి . ఆర్. అంబెద్కర్ అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఈ రాజ్యాంగాన్ని రచించి రూపొందించింది.

స్వతంత్ర భారత రాజ్యాంగ నిర్మాణానికి రాజ్యాంగ సభకు పట్టిన కాలం: 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు.

భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. పౌరులకు, భారత రాజకీయ వ్యవస్థకు సంబంధించి కింది వాటిని సూత్రీకరించింది:

ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ

బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ

ప్రాథమిక విధులు

భారత రాజ్యాంగం – ప్రాథమిక హక్కులు

ఆదేశ సూత్రాలు

ద్విసభా విధానం

భాషలు

వెనుకబడిన సామాజిక వర్గాలు

అవసరమైనపుడు రాజ్యాంగాన్ని సవరించుకోడానికి వెసులుబాటు కలిగిస్తూ, సవరణ విధానాన్ని కూడా నిర్దేశించింది.

భారత రాజ్యాంగం లోని షెడ్యూళ్ళు :

భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9 వ షెడ్యూల్ ను చేర్చగా, 1985లో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి కాలంలో 10 వ షెడ్యూల్ ను రాజ్యాంగంలో చేర్చారు. ఆ తర్వాత 1992లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11, 12 వ షెడ్యూళ్ళను చేర్చబడింది.

1 వ షెడ్యూల్ ......భారత సమాఖ్యలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు

2 వ షెడ్యూల్ ......జీత భత్యాలు

3 వ షెడ్యూల్ ......ప్రమాణ స్వీకారాలు

4 వ షెడ్యూల్ ......రాజ్యసభలో రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల సీట్ల విభజన

5 వ షెడ్యూల్ ...... షెడ్యూల్ ప్రాంతాల పరిపాలన

6 వ షెడ్యూల్ ......ఈశాన్య రాష్ట్రాలలోని గిరిజన ప్రాంతాల పరిపాలన

7 వ షెడ్యూల్ ......కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన

8 వ షెడ్యూల్ ......రాజ్యాంగం గుర్తించిన 22 భాషలు

9 వ షెడ్యూల్ ......కోర్టుల పరిధిలోకి రాని కేంద్ర, రాష్ట్రాలు జారీ చేసిన చట్టాలు

10 వ షెడ్యూల్ ......పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

11 వ షెడ్యూల్ ......గ్రామ పంచాయతీల అధికారాలు

12 వ షెడ్యూల్ ......నగర పంచాయతి, మునిసిపాలిటీల అధికారాలు

చరిత్ర :

1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుంచి గెలుపొందిన రాజనీతివేత్తలు, రాజకీయ నేతలు, వివిధ రంగాల నుంచి నామినేట్ చేసిన నిపుణులు కలిసి భారత రాజ్యాంగాన్ని చర్చలు, నిర్ణయాల ద్వారా రాశారు. 1946 నుంచి 1949 వరకూ ఈ బృందం భారత పార్లమెంటు హాలులో సమావేశమై చర్చలు చేశారు. జనవరి 26ను గణతంత్ర దినోత్సవంగా జరుపుకొన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు.శేషం ఆ



నాడు దానిని ప్రతిష్ఠించి దాని పైన, ఒక కలశాన్ని వుంచి, కలశంపైన పసుపు ముద్దతో గౌరమ్మను నిలిపి పూలతోనూ, పసుపుతోనూ అలంగ రిస్తారు. ఈ విధంగా ప్రతి ఇంటిలోనూ చేయక పోయినా, గ్రామానికి ఒక గృహంలో చేసినా సరి పోతుందని వారి అభిప్రాయం.

బొడ్డెమ్మను నిలిపిన తరువాత ఆ వాడలో వున్న ఆడపిల్లలందరూ అక్కడ గుమికూడుతారు. ఈ వినోదాన్ని చూడడానికి పెద్ద లందరూ వస్తారు. ఇలా ఎనిమిది రోజులూ కన్నె పడచులు ఆడుకుంటారు. తరువాత నవమి రోజున కోడి కూసే సమయాన స్త్రీలు లేచి, పరిసరాలన్నీ తిరిగి రకరకాల పూలు సేకరించి గోరు వెచ్చని జీడిగింజల నూనెతో తలంటి పోసుకుని నూతన వస్త్రాలు ధరించి అలికి ముగ్గులు వేసిన ఇంట్లో చాపు వేసి బతకమ్మలను పేర్చి గుమ్మడి పూవు అండాశయాన్ని తుంచి పసిడి గౌరమ్మగా పెడతారు. పసుపుతో ముద్ద గౌరమ్మను చేసి పెట్టి అగరవత్తులు వెలిగించి పసుపు కుంకాలతో అలంకరించి పగలంతా అలాగే వుంచుతారు.

సాయంత్రం పిన్నలు, పెద్దలు, నూతన వస్త్రాలు ధరించి స్త్రీలు, వివిధ అలంకారాలను అలంకరించుకుని బతకమ్మలను చేత బట్టుకుని చెరువు కట్టకో, కాలువ గట్టుకో దేవాలయానికో వెళ్ళి బతకమ్మలను మధ్య వుంచి, బాలికలు, కన్నె పడుచులు, స్త్రీలు వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు చరుస్తూ, గొంతెత్తి ఒకరు పాడగా వలయాకారంగా తిరుగుతున్న వారు ఆ పాటను అనుసరిస్తూ పాడుతారు.

ఆ దృశ్యాన్ని గ్రామస్తులందరూ ఆనందిస్తూ వుంటారు. మగపిల్లలు కొయ్య గొట్టాలలో, కాగితపు అంచులను కన్నెపిల్లల పైనా స్త్రీల పైనా ప్రయోగిస్తారు. బతకమ్మ పాటలు, ఒకో ప్రాంతంలో ఆయా మాండలిక పదాలతో ప్రతి చరణాంతం లోనూ, ఉయ్యాలో అని, కోల్ కోల్ అనీ, చందమామా అనీ, గౌరమ్మ అనీ పదాలు పాడతారు. పాటల్లో లక్ష్మీ సరస్వతుల స్తోత్రాలేగాక, అనేక పౌరాణిక గాథలైన, శశి రేఖ, సతీ అనసూయ, కృష్ణలీల, సీతా దేవి వనవాసము మొదలైనవే గాక, సారంగధర, బాలనాగమ్మకు సంబంధించిన పాటలు కూడా పాడుతూ వుంటారు.

బతుకమ్మ పండగ వస్తూందంటే తెలంగాణా పల్లెల్లో నూతన వుత్సాహం వెల్లి విరుస్తుంది. అది ఒక పెద్ద సంబరంగా భావిస్తారు. ఇళ్ళు శుభ్రపరుస్తారు. చక్కగా అలంకరించు కుంటారు. ఆడ పిల్లల్ని పుట్టింటికి తీసుకు వస్తారు. కొత్తగా పెళ్ళైన ఆడపిల్లలకు అత్తగారి ఇంటి నుంచి కాగితపు పూలతో చేసిన బతకమ్మను వాయినంగా పంపుతారు. అత్తగారింట్లో వుండే ప్రతి ఆడపిల్లా ఎప్పుడు కన్న వారింటికి వెళ్ళాలా? కన్నవారి పిలుపు ఎప్పుడు వస్తూందా? తనను తీసుకు వెళ్ళడానికి అన్న ఇంకా రాలేదే అన్న బాధను వ్యక్త పరుస్తారు.

ఉదాహరణకు పండుగ వస్తుందంటే, ప్రియుని రాకకై ఎదురు చూసే ప్రియు రాండ్లు పాడుకునే పాట.........

బతకమ్మ బతకమ్మ ఉయ్యాలో
బంగారు బతుకమ్మ ఉయ్యాలో
నానోము పండింది ఉయ్యాలో
నీనోము పండిందా ఉయ్యాలో
మావారు వచ్చిరి ఉయ్యాలో
మీవారు వచ్చిరా ఉయ్యాలో

బతకమ్మలను పిల్చుకుంటూ పాడే పాట

ఒక్కొక్క పువ్వేసి శిశిచంద మామ॥
ఒక జాము అయే శిశిచంద మామ॥
రెండేసి పువ్వు తీసి ॥చంద మామ॥
రెండు జాము లాయె ॥చంద మామ॥

ఈ విధంగా ఎన్నో పాటలు పాడుతారు. తొమ్మిదవ నాడు బొడ్డెమ్మ చర్చించి కలశంలో, ఆవాడ పిల్లలు ప్రతిదినం తెచ్చి పోసే బియ్యం పరమాన్నం వండి పంచి పెట్టి ఒక బావి దరి చేరి

బొడ్డెమ్మ బొడ్డెమ్మ.... బిడ్డలెందారే
బవిల పద్ద వారికి ......వారిద్దరమ్మా
చెర్ల బద్దవికి ...... .. చేరిద్దరమ్మా
కుంట్ల బద్ద వారుకి.. కోరుద్దరమ్మ
నిద్రపో బొడ్డేమ .... .. నిద్రబోవమ్మ
నిద్రకు నూరేండ్లు...... నీకి వెయ్యేండ్లు
నిను గన్న తల్లికి....... నిండ నూరేళ్ళు

అంటూ బొడ్డెమ్మను నీటిలో వదులుతారు. బొడ్డెమ్మ పండుగలో పాడబడే పాటలు ఇంకా కొన్ని వందలున్నట్లు బి. రామరాజుగారు తమ జానపద గేయ సాహిత్యంలో తెలియచేసారు.

కోసలాధీశుండు ఉయ్యాలో ? దశరథ నామండు ఉయ్యాలో
–కొండ కోనలు దాటి ఉయ్యాలో ? వేటకే బోయెను ఉయ్యాలో
–అడవిలో దిరిగెను ఉయ్యాలో ? అటు ఇటు జూచెను ఉయ్యాలో
–
చెట్టు గుబురుల చాటు ఉయ్యాలో ? చెరువొకటి కనిపించె ఉయ్యాలో –
శబ్దమేదో వినెను ఉయ్యాలో ? శరమును సంధించె ఉయ్యాలో –
జంతువేదో జచ్చె ఉయ్యాలో ? అనుకొని సాగెను ఉయ్యాలో –
చెంతకు చేరగా ఉయ్యాలో ? చిత్రమే కుంగెను ఉయ్యాలో –
కుండలో నీళ్ళను ఉయ్యాలో ? కొనిపో వచ్చిన ఉయ్యాలో –
బాలుని గుండెలో ఉయ్యాలో ? బాణమే గ్రుచ్చెను ఉయ్యాలో –
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో ? ఏడ్పుతో దశరథుడు ఉయ్యాలో –
శ్రవణుడు నేననె ఉయ్యాలో ? చచ్చేటి బాలుడు ఉయ్యాలో –
తప్పు జరిగెనంచు ఉయ్యాలో ? తపియించెను రాజు ఉయ్యాలో
–
చావు బతుకుల బాలుదుయ్యాలో ? సాయమే కోరెను ఉయ్యాలో
–
నా తల్లిదండ్రులు ఉయ్యాలో ? దాహంతో ఉండిరి ఉయ్యాలో –
ఈ నీళ్ళు గొంపోయి ఉయ్యాలో ? ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో –
ఆ నీళ్ళతో రాజు ఉయ్యాలో ? అడవంతా వెదికె ఉయ్యాలో –
ఒకచోట జూచెను ఉయ్యాలో ? ఒణికేటి దంపతుల ఉయ్యాలో –

కుండలో నీళ్ళను ఉయ్యాలో ? కొనిపో వచ్చిన ఉయ్యాలో –
బాలుని గుండెలో ఉయ్యాలో ? బాణమే గ్రుచ్చెను ఉయ్యాలో –
ఎవ్వరు నువ్వనె ఉయ్యాలో ? ఏడ్పుతో దశరథుడు ఉయ్యాలో –
శ్రవణుడు నేనని ఉయ్యాలో ? చచ్చేటి బాలుడు ఉయ్యాలో –
తప్పు జరిగెనంచు ఉయ్యాలో ? తపియించెను రాజు ఉయ్యాలో –
చావు బతుకుల బాలుడుయ్యాలో ? సాయమే కోరెను ఉయ్యాలో –
నా తల్లిదండ్రులు ఉయ్యాలో ? దాహంతో ఉండిరి ఉయ్యాలో –
ఈ నీళ్ళు గొంపోయి ఉయ్యాలో ? ఇచ్చి రమ్మనెను ఉయ్యాలో –
ఆ నీళ్ళతో రాజు ఉయ్యాలో ? అడవంతా వెదికె ఉయ్యాలో –
ఒకచోట జూచెను ఉయ్యాలో ? ఒణికేటి దంపతుల ఉయ్యాలో –
కళ్ళైన లేవాయె ఉయ్యాలో ? కాళ్ళైన కదలవు ఉయ్యాలో –
వృద్ధ దంపతుల జేరి ఉయ్యాలో ? వేదన చెందుతూ ఉయ్యాలో –
సాష్టాంగ పడె రాజు ఉయ్యాలో ? సంగతి జెప్పెను ఉయ్యాలో –
పలుకు విన్నంతనే ఉయ్యాలో ? పాపమా వృద్ధులు ఉయ్యాలో –
శాపాలు బెట్టిరి ఉయ్యాలో ? చాలించిరి తనువులుయ్యాలో –
శాపమే ఫలియించి ఉయ్యాలో ? జరిగె రామాయణం ఊయ్యాలో –
లోక కల్యాణమాయె ఉయ్యాలో ? లోకమే మెచ్చెను ఉయ్యాలో

# రామాయణం

రామాయణము భారతీయ వాఙ్మయములో ఆదికావ్యముగాను, దానిని సంస్కృతము లో రచించిన వాల్మీకి మహాముని ఆదికవిగాను సుప్రసిద్ధము. సాహిత్య చరిత్ర (ఊతిబబినీతీఎ నీట ఇజూతిఇ ఒతిబివతీజీబిబీతీవ) ప్రకారం రామాయణ కావ్యము వేద కాలం తర్వాత, అనగా సుమారు 1500 ఃఅ లో దేవనాగరి భాష అనబడిన సంస్కృతం భాషలో రచించబడినది ళి1రిళి2రి. రామాయణం కావ్యంలోని కథ త్రేతాయుగం కాలంలో జరిగినట్లు వాల్మీకి పేర్కొన్నారు. భారతదేశం లోని అన్ని భాషల యందు, అన్ని ప్రాంతములందు ఈ కావ్యము ఎంతో ఆదరణీయము, పూజనీయము. ఇండొనీషియా, థాయిలాండ్, కంబోడియా, మలేషియా, వియత్నాం, లావోస్ దేశాలలో కూడా రామాయణ గాథ ప్రచారంలో ఉంది. ఇండోనీషియా లోని బాలి దీవిలో రామాయణము నృత్య నాటకము బాగా ప్రసిద్ధము.రామాయణము ప్రాముఖ్యం

24,000 శ్లోకము లతో కూడిన రామాయణము భారతదేశము, హిందూ ధర్మము ల చరిత్ర, సంస్కృతి, నడవడిక, నమ్మకములు, ఆచారములపై అనితరమైన ప్రభావము కలిగియున్నది. రామాయణములో శ్రీ సీతారాముల పవిత్ర చరిత్ర వర్ణింపబడింది. తండ్రీకొడుకులు, భార్యాభర్తలు, అన్నదమ్ములు, యజమాని–సేవకులు, మిత్రులు, రాజు–ప్రజలు, భగవంతుడు–భక్తుడు – వీరందరి మధ్య గల సంబంధబాంధవ్యములు, ప్రవర్తనా విధానములు రామాయణములో చెప్పబడినవి. చాలా మంది అభిప్రాయములో రామాయణములోని పాత్రలు ఆదర్శ జీవనమునకు ప్రమాణముగా స్వీకరింపవచ్చును.

వాల్మీకి రామాయణమే గాక, వేదవ్యాసుని ఆధ్యాత్మ రామాయణము, భవభూతి ఉత్తర రామచరితము పేరెన్నిక గన్నవి. ఇంక రామాయణములోని పాత్రలు, సంఘటనలు, భావములు, తత్త్వములు అంతర్గతముగా నున్న పురాణములు, కథలు, కావ్యములు, పాటలు అన్ని భారతీయ భాషలలోను లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. కాని వాల్మీకి రామాయణమే ప్రధాన ప్రమాణముగా సర్వత్రా అంగీకరింప బడుతున్నది. ఆదికవి వాల్మీకి ప్రార్థన సంప్రదాయముగా చాలామంది కవులు స్మరిస్తారు.

కూజంతమ్ రామరామేతి మధురమ్ మధురాక్షరమ్
ఆరుహ్య కవితా శాఖాం వందే వాల్మీకి కోకిలమ్
కావ్యం రామాయణం సీతాయాశ్చరితమ్ మహత్
పౌలస్త్య వధమిత్యేవ, చకార చరిత వ్రత:

రామాయణము ప్రధానముగా సీతా రాముల పుణ్యచరితము. ఆంజనేయ భక్తి భరితము. వీరిని గూర్చిన ప్రార్థనలు ఎన్నో ప్రచారములో నున్నవి. మచ్చుకు కొన్ని.

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం.
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం.
దక్షిణే లక్ష్మణో యస్య వామేచ జనకాత్మజా
పురతో మారుతిర్యస్య తం వందే రఘు నందనమ్
గోష్పదీకృత వారాసిం మశకీకృత రాక్షసమ్
రామాయణ మహా మాలా రత్నం వందే అనిలాత్మజమ్

రామ నామము సకల పాప హరమనీ, మోక్షప్రదమనీ పలువురి నమ్మిక. రమంతే సర్వేజనాః గుణైతి ఇతి రామః (తన సద్గుణముల చేత అందరినీ సంతోషింపజేసేవాడు రాముడు)అని రామ శబ్దానికి వ్యుత్పత్తి చెప్పబడింది."రామ" నామములో పంచాక్షరీ మంత్రము "ఓం నమశ్శివాయ" నుండి 'మ' బీజాక్షరము, అష్టాక్షరీ మంత్రము "ఓం నమో నారాయణాయ" నుండి 'ర' బీజాక్షరము పొందుపరచబడియున్నవని ఆధ్యాత్మిక వేత్తల వివరణ. మూడు మార్లు "రామ" నామమును స్మరించినంతనే శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రము చేసిన ఫలము లభించునని శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రము–ఉత్తర పీఠికలో చెప్పబడింది.

శ్రీ రామ రామ రామేతి రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యమ్ రామనామ వరాననే

వాల్మీకి – రామాయణ కావ్యావతరణము గురించిన కథ
క్రౌంచ పక్షులను నిషాదుడు చంపగా వాల్మీకి నోటి నుండి అప్రయత్నంగా వచ్చిన రామాయణ శ్లోకం
మహర్షి వాల్మీకి ఆదికవియే గాక వేదాంతి. దార్శనికుడు. తపస్వి.





సుప్రీంకోర్టు తాత్కాలికంగా నివేదిక అమలును నిలిపివేస్తూ స్టే ఇచ్చింది. 1992లో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగ నియామకాల్లో ఈ సిఫార్సులు అమలుచేయడంతో వీటి అమలు ప్రారంభమైంది.మండల్ కమిషన్ నివేదిక, దాని అమలు జరగడానికన్నా ముందే ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఓబీసీ (అదర్ బాక్ వర్డ్ క్లాసెస్) పేరిట అత్యధిక స్థాయిలో రిజర్వేషన్లు అమలుచేయడం అన్నది జరిగింది. ఉదాహరణకు 1980లో కర్ణాటక రాష్ట్రంలో ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులకు (ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు కలిపి) 48 శాతం రిజర్వేషన్లు అమలయ్యాయి, దీనికి తోడు మరో 18 శాతం ఇతర బలహీన వర్గాలకు రిజర్వ్ చేశారు.

నీఎఇ రిజర్వేషన్లు రిజర్వేషన్లకు సోషలిస్టులు మద్దతు పలికారు. 1960 నుండి సోషలిస్టు కుల ఆధారిత రిజర్వేషన్లకు మద్దతిచ్చారు. మండల్ కమిషన్ సిఫారసులు అమలు కొరకై వి.పి.సింగ్ పై ఒత్తిడి పెంచారు. 2014 లో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు కొంత ఊరట కలిగింది ఎందుకంటే ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారు బీసీ కావడంతో, జాతీయ బీసీ కమిషన్కు రాజ్యాంగ హోదా కల్పించారు. అయినా భారతదేశంలోని ఉత్తర ప్రాంత ఉన్నత కులాల పైన జాట్లు, పటేలు, మరాఠా లు ఆంధ్ర ప్రదేశ్ లోని కాపులు ఇతర కులాల వారిని బిసి జాబితాలో చేర్చాలని రాజకీయ ఉద్యమాలు చేయడం వల్ల 2019లో 103 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత వర్గాల్లోని పేదల కోసం 10% రిజర్వేషన్ ను ప్రవేశపెట్టారు.

తెగలు, ఓబీసీల రిజర్వేషన్లు మొత్తం 49 శాతానికి చేరతాయి.

1980 డిసెంబరు 31 నాటికి మండల్ కమిషన్ తమ నివేదిక సమర్పించారు. అప్పటికే నివేదికకు ఆదేశించిన మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం కూలిపోయింది, ఎన్నికల్లో ఇందిరా గాంధీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇందిరా గాంధీ, ఆ తర్వాత ప్రధాని అయిన రాజీవ్ గాంధీ ప్రభుత్వాలు ఈ నివేదికను ఆమోదించకుండా పక్కనపెట్టారు. 1990 ఆగస్టులో వి.పి.సింగ్ ప్రభుత్వం నివేదికను అమలుచేయడానికి నిర్ణయించుకున్నట్టు ప్రకటించాకా విస్తృతంగా విద్యార్థుల ఆందోళన ప్రారంభమైంది. భారత జనాభాలో 55 శాతం మంది ప్రజలు ఆర్థికంగానూ, సామాజిక నేపథ్యం పరంగానూ వెనుకబడి ఉన్నారని చెప్పిన ఈ నివేదిక మొత్తం పబ్లిక్ సెక్టార్లో ఉన్న 5 శాతం ఉద్యోగాలకు మాత్రమే ఈ రిజర్వేషన్ వర్తింపజేస్తోందన్న విషయం భారతీయులకు పెద్ద ఎత్తున తెలిసిరాలేదు.ళి కాంగ్రెస్, బీజేపీ సహా వివిధ ప్రతిపక్ష పార్టీల యువజన విభాగాలు కూడా వ్యతిరేకించి ఆందోళనలు చేసిన పక్షాల్లో ఉన్నాయి. పలువురు విద్యార్థులు ఆందోళనలో భాగంగా ఆత్మహత్యలు చేసుకున్నారు.

వి. పి. సింగ్ వాదన : ఇప్పుడు సమస్య ఆర్థిక అంశాలకు సంబంధించినది కాదు ఇది అధికార వ్యవస్థ కు సంబంధించినది సామాజిక నిర్మాణంలో అంతర్గతంగా భాగమైపోయిన వ్యవస్థకు సంబంధించిన సమస్య ఇది. ఈ మొత్తం అధికార వ్యవస్థలో బ్యూరోక్రసీ అనేది చాలా కీలకమైన విభాగం గా ఉంది మేం చాలా స్పష్టమైన అవగాహనతోనే ఈ దేశ పరిపాలనా యంత్రాంగంలో ఓబీసీలకు భాగస్వామ్యం ఇవ్వగలము ఆ క్రమంలో అధికార వ్యవస్థలో భాగస్వామ్యం చేయదలిచాము "

ఎదుగుదలకు క్రిమీలేయర్ అడ్డుకట్ట :

బీసీల ఎదుగుదలను ఓర్వలేకే ఉన్నత వర్గాలు రాజకీయంగా ఒత్తిడి తీసుకువచ్చి అనే అంశాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతవరకు బీసీలకు రాజకీయంగా గాని లేదా విద్యా పరంగా గానీ ఇలాంటి జనాభా ప్రాతిపదికన అవకాశాలు పొందలేరు. జనాభాలో 52 శాతం ఉన్న బిసిలు ఎస్సీలు మాదిరిగానే క్రిమిలేయర్ ఉపసంహరించుకుని విద్యా ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరుతున్నాము. క్రిమి లేయర్ వల్ల ఉన్నత విద్యా సంస్థల్లో సీట్లు ఖాళీగా ఉండి వాటిని కూడా ఓపెన్ కేటగిరిలో ఉన్న అభ్యర్థులకు ఇవ్వడం జరుగుతుంది. ఎస్సీ ఎస్టీల మాదిరిగానే సామాజిక రక్షణ కొరకు అట్రాసిటీ చట్టాన్ని బీసీల కూడా అమలు పరచ వలసినదిగా కోరుచున్నాము.జస్టిస్ రోహిణి కమిషన్ 2017 లో ఏర్పాటు చేసిన ఇంతవరకూ ఆ కమిషన్ నివేదిక ఇవ్వకపోవడం, ఉన్నత వర్గాల ఒత్తిడే కారణమని అనుమానం ఏర్పడుతుంది. బీసీ యొక్క జనాభా లెక్కించి వారికి రావాల్సిన రిజర్వేషన్లు శాస్త్రీయంగా లెక్కించాలి.

# వెనుకబడిన వర్గాల రెండవ కమిషన్ (బి.పి.మండల్ కమిషన్.)....




భారత ప్రధానమంత్రిగా వి.పి.సింగ్ గారు ఉన్నప్పుడు 1990 ఆగస్టు 7వ తేదీన ఇతర వెనుకబడిన తరగతులకు(రా.ః.అ) వారికి జాతీయ స్థాయి ఉద్యోగాల్లో 27% రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు ప్రకటించడం హర్షణీయం. రిజర్వేషన్లు అమలు పార్లమెంటులో కాంగ్రెస్ బీజేపీలు వ్యతిరేకించాయి ఆర్థికంగా వెనుకబాటు తనం ప్రాతిపదికన మాత్రమే రిజర్వేషన్లు కల్పించాలని వాదించాయి ఈ మండల కమిషన్ నివేదికను పూర్తిగా అమలు చేయాలని కాన్సీరామ్ డిమాండ్ చేశారు. అనగారిన వర్గాల ను చైతన్యపరిచి బహుజన ఉద్యమాలకు బహుజన సమాజ్ పార్టీ ఊపిరిపోసింది.

మండల్ కమిషన్ భారతదేశంలో 1979లో అప్పటి ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్ నేతృత్వంలోని జనతా పార్టీ ప్రభుత్వం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన తరగతులను గుర్తించమన్న ఆదేశంతో ఏర్పాటుచేసింది.దానికి భారత పార్లమెంటేరియన్ బి.పి.మండల్ కుల వివక్షను తగ్గించేందుకు గాను సీట్ రిజర్వేషన్లు, కోటాలు ఏర్పరిచడమనే లక్ష్యాన్ని, సాంఘిక, ఆర్థిక, విద్యాపరమైన 11 సూచికలు ఆధారంగా వెనుకబాటు తనాన్ని మదించే పనిచేసిన ఈ కమిటీకి నేతృత్వం వహించారు. మండల్ కమిషన్ కులం, ఆర్థిక, సామాజిక పారామితులను ఆధారం చేసుకుని 1980 నాటికి భారతదేశ జనాభాలో 52 శాతం ప్రజలను ఓబీసీ ("ఇతర వెనుకబడ్డ కులాలు")లుగా గుర్తించింది. ఓబీసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లోనూ, పబ్లిక్ సెక్టార్ సంస్థల్లోనూ 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ సిఫారసు చేసింది. ఈ సిఫారసు ప్రకారం ఈ 27 శాతం కలుపుకుని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీల రిజర్వేషన్లు మొత్తం 49 శాతానికి చేరతాయి.

1980 డిసెంబరు 31 నాటికి మండల్ కమిషన్ తమ నివేదిక సమర్పించారు. అప్పటికే నివేదికకు ఆదేశించిన మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం కూలిపోయింది, ఎన్నికల్లో ఇందిరా గాంధీ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఇందిరా గాంధీ, ఆ తర్వాత ప్రధాని అయిన రాజీవ్ గాంధీ ప్రభుత్వాలు ఈ నివేదికను ఆమోదించకుండా పక్కనపెట్టారు. 1990 ఆగస్టులో వి.పి.సింగ్ ప్రభుత్వం నివేదికను అమలుచేయడానికి నిర్ణయించుకున్నట్టు ప్రకటించాకా విస్తృతంగా విద్యార్థుల ఆందోళన ప్రారంభమైంది.



